: fb.com/vaartha
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ
14-3-2023
మంగళవారం
సంపుటి : 29
సంచిక : 42,
పేజీలు : 12 వెల : 6.50

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

తెలుగు పాట ఖ్యాతి ఖండాంతరాలను దాటింది. కళలకు ఎల్లలు లేవని నిరూపించింది. ఆర్‌ఆర్‌ఆర్‌లోని 'నాటు నాటు' పాటకు ఆస్కార్ పురస్కారం భారతీయ చలన చిత్ర చరిత్రలో సరికొత్త అధ్యాయం. 95వ ఆస్కార్ పురస్కారానికి మొత్తం ఐదు పాటలు నామినేట్ కాగా, వాటిలో నాటు నాటు పాట మాత్రమే ఎంపిక కావడం ఒక విశేషమైతే, ఈ అత్యున్నత అవార్డు మరో భారతీయ డాక్యుమెంటరీ చిత్రానికి కూడా లభించడం మరో విశేషం.





ఈ విజయం ఆర్‌ఆర్‌ఆర్ చిత్రానికే కాదు.. మొత్తం దేశానికి లభించిన అరుదైన గౌరవం.
-రాజమౌళి







తెలుగు పాట ఇప్పుడు ప్రపంచవ్యాప్తమైంది.
-రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రతిష్టాత్మక గౌరవం అందుకున్న ఆర్‌ఆర్‌ఆర్ టీమ్‌కు అభినందనలు.
-ప్రధాని నరేంద్ర మోడీ

తెలుగుపాటకు అంతర్జాతీయ గుర్తింపుతో మనసు ఉప్పొంగిపోతోంది
-ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

# తెలుగు పాటకు పట్టాభిషేకం

## ఆస్కార్ అందుకున్న 'నాటు.. నాటు'

**ప్రపంచ గౌరవం సాధించిన 'ఆర్‌ఆర్‌ఆర్'**

లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ వేదికపై ఆనందడోలికల్లో రాజమౌళి, కీరవాణి, చంద్రబోస్ ఎన్టీఆర్, రామ్‌చరణ్

కోట్లాది అభిమానుల జేజేలు అందుకున్న త్రిబుల్‌ఆర్ టీమ్

'ది ఎలిఫెంట్ విష్పరర్స్' డ్యాక్యుమెంటరీ చిత్రానికీ ఆస్కార్

అభినందనలు తెలిపిన ప్రధాని, సిఎంలు కెసిఆర్, జగన్ ఇతర ప్రముఖులు

మరికొన్ని వార్తలు 2,5 పేజీల్లో

**లాస్‌ఏంజెల్స్, మార్చి 13:** ప్రపంచం మొత్తం యావత్తుఎదురుచూసిన ఆస్కార్ అవార్డుల వేడుక అట్టహాసంగా కొనసాగింది. లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్స్‌లో సోమవారం ఉదయం ఐదున్నర గంటలకు ప్రారంభం అయిన ఈ వేడుకల్లో ఆర్‌ఆర్ ఆర్ చిత్రం పాట నాటునాటు ఇపుడు విశ్వవ్యాప్తం అయింది. అందరి ఆశలు అంచనాలకు తగినట్లుగానే ఆర్‌ఆర్‌ఆర్ ఆస్కార్ విజేతగా నిలిచింది. ఒరిజినల్ సాంగ్‌కేటగిరీలో నాటునాటు పాటకు ఈ అవార్డు రావడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అయింది. ఎనిమిది దశాబ్దాలు దాటిన తెలుగు సినీ చరిత్రలో ఇప్పటివరకూ ఏ తెలుగు సినిమాకు రాని ప్రపంచస్థాయి గుర్తింపు ఇది. దీనిపై యావత్ తెలుగుప్రజలు సంతోషం వ్యక్తంచేసారు. ఆర్‌ఆర్‌ఆర్ టీమ్‌కి అభిమానులతోపాటు సినీ సెలబ్రిటీలు రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు. ఆస్కార్ అవార్డు ఫస్ట్ ఇండియన్ ఫీచర్‌ఫిలిమ్‌కూడా ఆర్‌ఆర్‌ఆర్ కావడమే విశేషం. ఒరిజినల్‌సాంగ్‌కేటగిరీలో ఆర్‌ఆర్‌ఆర్ పాటకు అవార్డు దక్కింది. పాటకు సంగీతం అందించిన కీరవాణి, పాటను రాసిన రచయిత చంద్రబోస్ స్టేజ్ ఎక్కి అవార్డును అందుకున్నారు. స్టేజిపై కీరవాణి యావత్‌భారత అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. 95వ అకాడమీ అవార్డుల్లో ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో 81 పాటలు పోటీపడ్డాయి. అందులో 15 పాటలను క్రోడీకరించారు. వాటినుంచి ఐదు పాటలను నామినేట్‌చేసారు. ఫిక్షనల్ పీరియాడిక్ మూవీగా ≫2


# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ చర్యలు


ముస్లిం మత పెద్దలతో సిఎం జగన్

ముస్లిం ఖాజీల పదవీకాలం పదేళ్లు పొడిగింపు

విజయవాడలో హౌజ్‌హౌస్ నిర్మాణం: సిఎం జగన్

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** వక్ఫ్‌బోర్డు ఆస్తులను రక్షించే దిశగా పటిష్టమైన కార్యచరణను చేపడుతున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. విజయవాడలో హజ్‌హౌస్‌ను నిర్మించాలన్న ముస్లిము మత పెద్దల విజ్ఞప్తి మేరకు అందుకు అనుగుణంగా చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన స్థల సేకరణకు అధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. ముస్లిం ఖాజీల పదవి కాలాన్ని మూడేళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయాల భవనాలను వేగవంతంగా పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. సయ్యద్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదించామన్నారు. సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి హాజరైన ముస్లిం సంఘాల ప్రతినిధులతో సిఎం జగన్ సమావేశమయ్యారు., ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులు అన్యాక్రాంతమవుతున్న విషయాన్ని సిఎం దృష్టిలో వారుపెట్టారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మదరసాలలో విద్యావాలంటీర్ల జీతాల చెల్లింపు, ముస్లింల అభ్యున్నతికి సలహాదారుల నియామకం వంటి అంశాలను వారు సీఎం జగన్‌కు తెలిపారు. కడపలో అసంపూర్తిగా ఉన్న హౌజ్ నిర్మాణం చేపట్టాలని సిఎం జగన్ ముస్లిమ్ మత పెద్దల విజ్ఞప్తి మేరకు ఆదేశించారు. అన్ని మతాల భూముల ఆస్తులు పరిరక్షణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీని ≫2



# నేటినుండి అసెంబ్లీ

సమావేశాలకు ముందు మంత్రి మండలి భేటీ

తొలిరోజే గవర్నర్ ప్రసంగం

**విజయవాడ,మార్చి13, ,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు నేటినుంచి జరుగునున్నాయి. సభ ప్రారంభం రోజునే ఉదయం 10గంటల ప్రాంతంలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అహ్మద్ నజీర్ ప్రసంగిస్తారు. ఆమరుసటి రోజు నుంచి వివిధ బిల్లులపై చర్చలు జరుగుతాయి, మార్చి17వ తేదిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దాదాపు రూ. 2.60 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ఉండే అవకాశముందని సమాచారం. ఇప్పటికే బడ్జెట్‌పై అన్ని శాఖ కసరత్తు దాదాపు పూర్తియింది. ఈ పర్యాయం బడ్జెట్‌లో విద్య, వైద్యరంగాలకు ఈ బడ్జెట్లో అధిక ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. వ్యవసాయం, పాడి పరిశ్రమపై దృష్టి పెడుతున్నట్లు అధికార వర్గాల సమాచారం. ఈ సమావేశాల్లో బడ్జెట్‌పైనే కాకుండా కొన్ని అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. కొన్ని ముఖ్య ≫2

# ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎంఎల్‌సీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఒక్కటి, రెండు చోట్ల తప్పించి పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు పోలీసులు చెప్పుకుని వస్తే, అధికార పార్టీ ఈ ఎన్నికల్లో భారీగా అక్రమాలకు పాల్పడిందని విపక్షాలు ఆరోపించాయి. టిడిపి నేత చంద్రబాబు ఏకంగా ఎన్నికల జరిగిన తీరు అక్రమాలపై ఎన్నికల కమీషనర్‌కు లేఖ రాసారు. అయితే అనేక ప్రాంతాల్లో టిడిపి, వామపక్షాలు ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టించినట్లు అధికార పార్టీ నేతలు ఆరోపించారు. ఎపిలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మూడు గ్రాడ్యుయేట్, రెండు ఉపాధ్యాయ, నాలుగు స్థానిక సంస్థల నియోజక వర్గాల నుంచి జరిగింది. సోమవారం రాష్ట్రంలో మొత్తం తొమ్మిది ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి 1,538 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరిగింది. మొత్తం 10,59,420 మంది ఓటర్లుగా ఉన్నారు. లభించిన సమాచారాన్ని అనుసరించి పట్టభద్రుల నియోజకవర్గాల్లో పోలింగ్ మందకొండిగా సాగింది. మొత్తం తొమ్మిది నియోజకవర్గాల్లో కడపటి సమాచారాన్ని అనుసరించి 70శాతానికిపైగా పోలింగ్ జరిగింది.

శ్రీకాకుళం - విజయనగరం - విశాఖపట్టణం, ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు, కడప- అనంతపురం- కర్నూల్ మూడు పట్టభద్రుల నియోజకవర్గ స్థానాలకు, ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు, కడప- అనంతపురం - కర్నూలు రెండు ఉపాధ్యాయ నియోజకవర్గ స్థానాలకు, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, కర్నూలు స్థానిక సంస్థల నియోజకవర్గ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అనంతపురం, కడప, నెల్లూరు. తూర్పుగోదావరి, చిత్తూరు స్థానిక సంస్థల నియోజకవర్గ స్థానాలకు అధికార వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎదురుగా ఎవ్వరు పోటీ చేయకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మొత్తం రేపు ఎన్నికలు జరిగే మొత్తం 9 స్థానాల్లో మూడు పట్టభద్రుల స్థానాలకు 1,172 పోలింగ్ స్టేషన్లు, 2 ఉపాధ్యాయ ≫2



# గవర్నర్‌తో పవన్ భేటీ

**తమ పార్టీ విధానాలను గవర్నర్‌కు వివరించిన జనసేన అధినేత**

**విజయవాడ, మార్చి 13, ప్రభాతవార్త:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జనసేన పార్టీ కార్యాలయం నుంచి బయలు దేరిన పవన్ కల్యాణ్ రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. ముందుగా గవర్నర్‌ను కలుసుకునేందుకు అనుమతి తీసుకున్న పవన్‌కు రాజ్‌భవన్‌లో సిబ్బంది సాదర స్వాగతం పలికారు. పవన్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో కొద్ది సేపు భేటీ అయ్యారు. రాష్ట్ర గవర్నర్‌గా ఆయన దేశ అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా పనిచేసిన అనంతరం రావడం ఆనందదాయకమని పవన్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను అభినందించారు. తమ పార్టీ నేపథ్యం, ఆలోచనా విధానాలు తదితరంశాలను పవన్ ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు వివరించారు. వర్తమాన రాజకీయాలు, రాష్ట్ర పరిస్థితులు, తాజా పరిణామాలపై పవన్ గవర్నర్‌తో చర్చించారు. పవన్‌తో కలిసి జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి గవర్నర్‌ను కలుసుకున్నారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం పవన్ తిరిగి తన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన అక్కడ పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలతో పలు అంశాలపై మాట్లాడారు.

**నేడు మచిలీపట్టణంలో జనసేన పార్టీ 10వ ఆవిర్భావసభ**

జనసేన పార్టీ ఆవిర్భావ సభ ఈ నెల 14న మచిలీపట్టణంలో జరుగుతుంది. ఈ సభకు విజయవాడ నుంచి పవన్‌కల్యాణ్ తన రాజకీయ ప్రచార యాత్ర కోసం సిద్ధం చేసుకున్న వారాహి వాహనంపై తొలిసారిగా బందరు చేరుకుంటారు. ఇందుకోసం జెఎస్పీ రూపొందించిన రూట్‌మ్యాప్‌కు పోలీసులు కొద్దిపాటి మార్పులతో అనుమతినిచ్చారు. ఇక మచిలీపట్టణంలో జనసేన ఆవిర్భావసభకు అనుమతి ఉందని, సభకు ర్యాలీలుగా, ఇతరత్రా హంగామాలు చేసేందుకుఅనుమతి లేదని ≫2

# అవినాష్ అరెస్టుపై సర్వత్రా ఉత్కంఠ

సునీతారెడ్డి వేసిన ఇంప్లీడ్ పిటీషన్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు

నేడు తీర్పు వెలువడే అవకాశం

**కడప క్రైం, మార్చి 13, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్. వివేకా హత్య కేసులో మొదటి నుంచి కుట్ర, సూత్రదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపి అవినాష్‌రెడ్డి అరెస్టు విషయంలో జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. ఆయన్ను సిబిఐ అధికారులు అరెస్టు చేస్తారా లేక సాక్షిగా పరిగణిస్తారా అన్న అంశంపై పలు రకాల ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిలను మొదటి నుంచి సిబిఐ కుట్రదారులుగా ఆరోపిస్తూ తమ విచారణను కొనసాగించింది. ఇప్పటికే సునీల్‌యాదవ్‌తో పాటు గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఎర్రగంగిరెడ్డి, దస్తగిరిలను నిందితులుగా పరిగణించిన సిబిఐ తాజాగా కేసు తుది దశకు తీసుకొచ్చే తరుణంలో అవినాష్‌రెడ్డిని, ఆయన తండ్రిని విచా ≫2





| అందవలసిన మొత్తం ప్రీమియం | ఆలస్య రుసుములో రాయితీ శాతం | గరిష్ఠరాయితీ పరిమితి |
|---|---|---|
| ₹1,00,000 వరకు | 25% | ₹2,500 |
| ₹1,00,001 నుంచి ₹3,00,000 వరకు | 25% | ₹3,000 |
| ₹3,00,001 మరియు అంతకు మించి | 30% | ₹3,500 |

*ప్లాన్ షరతుల ప్రకారం, పాలిసీలను మొదటి చెల్లించని ప్రీమియం తేదీనుండి, 5 ఏళ్ళలోగా పునరుద్ధరించుకోవచ్చు

ప్రత్యేకమైన ఆఫర్: ఈ క్యాంపెయిన్‌లో పునరుద్ధరించబడిన అన్ని అర్హతగల NACH మరియు బిల్ పే రిజిస్టర్డ్ పాలిసీలపైన ₹5.00 (GST మినహాయించుకుని)ల ఫ్లాట్ రేటుగా లేటు ఫీజు విధించబడుతుంది.

కనెక్ట్ అయి ఉండండి. ఎల్ఐసితో మీ మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడి మరియు ప్యాన్ వివరాలను అప్ డేట్ చేసుకోండి.

డౌన్ లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ 'ఎల్ఐసి డిజిటల్'
కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827
సందర్శించండి: licindia.in
8976862090
వివరాలకై, మీ ఏజెంటుని / దగ్గరలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా మీ నగరం పేరుని 56767474కి SMS చెయ్యండి.
LIC India Forever
IRDAI Regn No.: 512
నకిలీ ఫోన్ కాల్స్ మరియు కల్పితమైన/మోసంతోకూడిన ఆఫర్ల గురించి జాగ్రత్తగా ఉండండి.
ఐఆర్‌డిఏఐ, ఇన్స్యూరెన్స్ పాలసీల అమ్మకం, బోనస్ ప్రకటనలు లేదా ప్రీమియంల పెట్టుబడి వంటి కార్యకలాపాలలో ప్రమేయం కల్పించుకోదు. అటువంటి కాల్స్ పొందున్న ప్రజలు పోలీసులకి ఫిర్యాదు చెయ్యాలని అభ్యర్థిస్తున్నాము. రిస్క్ ఫ్యాక్టర్లు, షరతులు మరియు నిబంధనల గురించిన మరిన్ని వివరాలకై, ఒక అమ్మకాన్ని ముగించే ముందు దయచేసి సేల్స్ బ్రోచర్ని జాగ్రత్తగా చదవండి.
Azadi Ka Amrit Mahotsav
LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా
LIC/M1/2022-23/28/Tel

# మా సంతోషానికి అవధుల్లేవు..


ఈ అవార్డు మొత్తం భారత దేశానికే గుర్తింపు!

జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్



లాస్‌ఏంజెల్స్‌లో రాజమౌళి, ఎన్టీఆర్, రామ్‌చరణ్ తదితరులు

**లాస్‌ఏంజెల్స్,మార్చి 13:** ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ట్రిపుల్ ఆర్ చిత్రంలోని నాటునాటు పాటకు ఆస్కార్ రావడంతో ఇపుడు ఆపాట ప్రపంచదేశాల్లో మారుమోగుతోంది. అవార్డుల ప్రధానోత్సవానికి హాజరయిన ఆ చిత్రంలోని హీరో జూనియర్ ఎన్టీరామారావు మాట్లాడుతూ సంతోషంతో తనకు మాటలు రావడంలేదన్నాడు. కేవలం విజయం మాత్రమేకాదని, ఆర్ఆర్ఆర్ చిత్రానికే కాదని, మొత్తం భారత దేశానికి లభించిన అరుదైన గౌరవమని పేర్కొన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులోభారతీయ సినిమా మరింత దూరం వెళ్లగలదని ఆయన ఆకాంక్షించారు. కీరవాణి, చంద్రబోస్‌లకు ఈసందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. అలాగే డాక్యుమెంటరీ ఫిలిం యూనిట్ కిర్తీ గోన్సాల్వేజ్ ఇతర బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ఆర్ఆర్ఆర్‌నటుడు రామ్‌చరణ్ కూడా తాను పాల్గొన్న పాటకు అవార్డు రావడంపై హర్షం ప్రకటించారు. ఇందుకు ఆర్ఆర్ఆర్ టీమ్‌ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మా టీమ్ విజయం సాధించిందని, భారతీయ సినిమాగా ఆస్కార్ గెలిచామని భారత దేశం మొత్తానికి ఈ ఆస్కార్ వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. మాజీవితాల్లోట్రిపుల్ ఆర్ సినిమా అత్యంత ప్రత్యేకమైనదని, అలాగే భారతీయ చలనచిత్రరంగంలోకూడా ప్రత్యేకతను సంతరించుకున్నదన్నారు. చలనచిత్రరంగంలో కోహినూర్ వజ్రం లాంటివారు ఎస్ఎస్ రాజమౌళి, ఎంఎంకీరవాణిలని వారి కృషివల్లనే ఆస్కార్‌కు తెలుగు చలనచిత్రం చేరువ అయిందన్నారు.



సోమవారం లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఆస్కార్ వేదికపై నాటునాటు పాట ఆలపిస్తున్న దృశ్యం

# తెలుగు పాటకు పట్టాభిషేకం

రాజమౌళి దర్శకత్వంలోరూపొందిన ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటునాటు పాటలో ఎన్టీఆర్, రామ్‌చరణ్‌కలిసి డాన్స్‌చేయడం విశేషం. ఈ పాటను రాజమౌళి 17 రోజులపాటు చిత్రీకరించారు. వారంరోజులపాటు పాటను నృత్యదర్శకుడు ప్రేమ్‌రక్షిత్ రిహార్సల్స్ చేయించిన తర్వాత షూట్‌చేసారు. 150 మంది నర్తకులు, 200 మంది యూనిట్ సభ్యులతో ఈ పాట చిత్రీకరణ అంతా సందడిగా సాగింది. కీరవాణి సంగీత సార్థ్యం వహించిన ఈపాటను చంద్రబోస్ రాయగా రాహుల్‌సిప్లిగంజ్, కాలభైరవలు పాడిన సంగతి తెలిసిందే.

**ఆస్కార్ అవార్డు పొందిన భారత డాక్యుమెంటరీ**

ఆస్కార్ 95వ అవార్డుల ప్రధానోత్సవంలో భారతీయ చిత్రం తొలి అవార్డును సొంతంచేసుకుంది. బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్‌ఫిలిమ్‌విభాగంలో భారత్‌నుంచి నామినేట్ అయిన ది ఎలిఫెంట్ విస్పరర్స్ ఆస్కార్‌ను దక్కించుకుంది. ఈ మేరకు దర్శకురాలు కార్తికి గోన్సాల్వెజ్, నిర్మాత గునీత్ మోగ్నలు అవార్డులు అందుకున్నారు. తమ శ్రమను గుర్తించి ప్రతిష్ఠాత్మక అవార్డును అందించిన అకాడమీబృందానికి ధన్యవాదాలుచెప్పారు. ఈడార్యుమెంటరి ఒటిటి నెట్‌ప్లిక్స్‌లో ప్రసారం అవుతోంది. రఘు, అమ్ము అనే రెండు అనాథ ఏనుగు పిల్లలు వాటిని ఆదరించిన దంపతుల కథను చిత్రంగామలిచారు. 42 నిమిషాల నిడిఉన్న ఈచిత్రం కనిపించేది ఇద్దరు వ్యక్తులు, రెండు ఏనుగు పిల్లలే. కానీ దీనికోసం 450 గంటల ఫుటేజిని చిత్రీకరించి ప్రపంచం దృష్టిని ఆకర్షించి నేడు ఆస్కార్ వేదికపై అవార్డును సొంతంచేసుకున్నారు. దర్శకురాలు కార్తికి గోన్సాల్వెస్ దర్శకురాలిగా తొలిప్రయత్నంలోనే ప్రతిష్టాత్మక అకాడమీ పురస్కారాన్ని సొంతంచేసుకున్న కార్తికి తన సినిమాపై వివరాలను అందించారు.



'ది ఎలిఫెంట్ విష్పరర్స్' డ్యాక్యుమెంటరీకి ఆస్కార్ అందుకుంటున్న దృశ్యం

## వారం - వర్జ్యం

**14-3-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
సప్తమి సా.04-59; జ్యేష్ఠ తె.04-32
వర్జ్యం ఉ.10-52 ల 12-24
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** సామాన్య ధన లాభం. ప్రత్యర్థుల వ్యూహాల వల్ల కార్య హాని.

**వృషభం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి, ఓర్పుతో వుండండి.

**మిథునం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కర్కాటకం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృద్ధులను దర్శిస్తారు.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. విద్యార్థులకు శుభయోగం.

**కన్య:** వృత్తి వ్యాపారులకు లాభం. ఇతరులకు ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** మిత్రులను కలుసుకుంటారు. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది.

**ధనుస్సు:** వాహన యోగం. ఉద్యోగులు సంయమనంతో వుండడం మంచిది.

**మకరం:** కోర్టు వ్యవహారాలు అను కూలం. సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** కొత్త రుణాలు చేసి పాత రుణాలు తీరుస్తారు.

**మీనం:** జాయింటు వ్యవహారాలు పరిష్కారమవుతాయి. శుభ యోగం.

- **పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# విశాఖలో ఎన్నికల నిబంధనల ఉల్లంఘన

## రాష్ట్ర ఎన్నికల అధికారికి చంద్రబాబు ఫిర్యాదు

**విజయవాడ, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖలో ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలను వైకాపా నేత వైవి సుబ్బారెడ్డి ఉల్లంఘిస్తున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు ఫిర్యాదు చేశారు.. ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సానికేతరుడైన వైవి సుబ్బారెడ్డి విశాఖలోపర్యటిస్తున్నారని ఎపి చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారికి చంద్రబాబు ఫిర్యాదు చేశారు.. స్థానికేతరుడైన వైవి సుబ్బారెడ్డి పట్టణంలోని బూత్‌లలో పర్యటించి ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని చంద్రబాబు ఫిర్యాదులో పేర్కొన్నారు. విశాఖజిల్లాలో స్థానికేతరుడైనప్పటికీ వైఎస్సార్సీ నేత వైవి విశాఖ నగరంలోనే ఉన్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ బూత్‌ల వద్ద తిరుగుతున్న సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:13/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 687114
2nd Prize Rs.7000/- 12356
3rd Prize Rs.3500/-
06150 07119 24929 28819 39478
44447 46088 54839 55676 94487
4th Prize Rs.200/-
2585 2614 3028 3717 4192 6028 7235
7614 8620 8902
5th Prize Rs.100/-
0900 2173 2279 3488 3954 5373 6099
6413 7365 7833
6th Prize Rs.50/-
0116 2189 2951 4353 5724 7248 8987
0228 2224 2999 4387 5741 7526 9042
0388 2280 3018 4499 5805 7576 9064
0513 2296 3411 4546 5824 7733 9182
0539 2318 3430 4570 5941 7772 9238
0575 2417 3471 4696 5949 7875 9247
0729 2442 3478 4956 5968 8003 9411
0856 2454 3680 5262 6017 8073 9456
0891 2460 3789 5282 6061 8278 9651
1005 2566 3851 5303 6301 8332 9801
1008 2647 3898 5343 6384 8469
1035 2717 3999 5379 6581 8625
1267 2848 4043 5524 6644 8736
1957 2857 4213 5540 6744 8905
2005 2876 4214 5550 6884 8933

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 271543
2nd Prize Rs.7000/- 71594
3rd Prize Rs.3500/-
20017 21093 26185 33252 42713
49959 52989 67722 87775 90845
4th Prize Rs.200/-
1386 2662 3083 3139 3184 3529 4792
6104 7799 8353
5th Prize Rs.100/-
0121 0434 0774 2899 6409 6687 7312
8042 8286 8563
6th Prize Rs.50/-
0548 2582 4453 5862 6886 8213 9224
0848 2657 4563 5887 6903 8407 9227
1114 2664 4600 6008 7270 8445 9250
1414 2867 4722 6070 7542 8461 9251
1452 3175 4723 6136 7724 8474 9500
1508 3213 4808 6174 7729 8605 9540
1660 3387 4885 6394 7801 8607 9679
1676 3395 5090 6473 7906 8664 9814
1689 3755 5113 6525 7920 8686 9827
1836 3851 5346 6596 7945 8735 9907
1893 4041 5461 6614 7995 8808
1918 4180 5528 6631 8036 8936
2292 4251 5621 6809 8081 8949
2466 4302 5673 6823 8189 9112
2492 4325 5721 6837 8192 9211

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:13/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 384867
2nd Prize Rs.7000/- 98267
3rd Prize Rs.3500/-
03023 06778 26930 28152 40185
40562 56198 56797 76789 92923
4th Prize Rs.200/-
1916 3908 4255 4603 5829 6074 6773
6954 8533 9645
5th Prize Rs.100/-
0189 0853 1418 1552 2430 4332 4641
7564 8385 9549
6th Prize Rs.50/-
0108 1690 3478 4990 6509 7324 9101
0115 1804 3532 4997 6538 7428 9138
0222 1874 3544 5024 6628 7462 9189
0260 1936 3726 5025 6629 7533 9194
0342 2041 3743 5042 6699 7602 9246
0362 2179 3991 5263 6943 7791 9326
0439 2320 4094 5274 6945 7794 9400
0613 2443 4204 5283 7009 8007 9430
0714 2668 4621 5394 7018 8125 9441
1133 2691 4816 5447 7058 8130 9451
1245 2701 4833 5600 7174 8192
1324 2806 4884 6155 7186 8207
1369 2893 4887 6216 7187 8291
1518 3215 4936 6295 7211 8349
1557 3435 4969 6484 7315 8651

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 744935
2nd Prize Rs.7000/- 70045
3rd Prize Rs.3500/-
11411 28327 33487 38953 51429
68007 81465 83814 91168 98536
4th Prize Rs.200/-
1363 2051 2535 3691 4310 6074 6493
7273 7828 8040
5th Prize Rs.100/-
0407 0795 1183 1824 2380 5111 5958
8053 8075 9649
6th Prize Rs.50/-
0330 1790 3496 5080 6840 7643 8799
0359 1819 3517 5222 6864 7763 8846
0380 2015 3634 5465 6876 7764 9013
0758 2027 3811 5488 6899 7805 9072
0780 2035 4069 5716 6952 7857 9221
0785 2102 4073 5736 6994 8197 9366
0819 2321 4150 5779 7067 8246 9435
1007 2323 4349 5849 7117 8262 9723
1153 2339 4399 6081 7169 8302 9908
1284 2501 4432 6113 7279 8322 9998
1329 2558 4851 6146 7288 8384
1355 2563 4864 6157 7292 8457
1468 2576 4908 6233 7354 8643
1476 2668 4986 6342 7414 8698
1641 2707 4991 6482 7437 8710

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:13/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 528629
2nd Prize Rs.7000/- 40198
3rd Prize Rs.3500/-
05714 14960 22103 29538 35921
47591 51778 71984 76763 81428
4th Prize Rs.200/-
0100 1124 1736 2142 2155 6173 6456
6699 7933 8930
5th Prize Rs.100/-
0780 1800 2106 2273 2328 4942 5282
5539 7716 7997
6th Prize Rs.50/-
0054 1714 3100 4170 6383 7926 9083
0187 1834 3289 4351 6397 7951 9181
0395 1944 3332 4509 6560 7999 9184
0425 2075 3560 4623 6584 8247 9285
0761 2094 3576 4707 6836 8317 9412
0775 2162 3631 4969 6996 8387 9452
0993 2248 3653 5070 7047 8395 9525
1044 2329 3682 5167 7076 8423 9633
1045 2334 3716 5253 7104 8531 9755
1282 2343 3958 5273 7187 8539 9774
1294 2373 3991 5453 7274 8758
1364 2604 4042 5683 7801 8780
1467 2768 4068 6061 7843 8865
1518 2821 4070 6255 7884 9023
1587 2969 4088 6336 7910 9042

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 469873
2nd Prize Rs.7000/- 12777
3rd Prize Rs.3500/-
05383 19575 19978 20221 23742
41084 61297 63631 77743 91304
4th Prize Rs.200/-
2659 3008 3164 3202 4114 5841 6412
6415 6630 9865
5th Prize Rs.100/-
0430 1291 2733 4052 4306 4492 8597
8956 9268 9853
6th Prize Rs.50/-
0033 1348 2903 4538 6172 7426 8779
0175 1551 2963 4771 6316 7696 8867
0247 1621 3025 4789 6325 7774 9038
0312 1670 3311 5034 6368 7784 9051
0341 1775 3434 5290 6423 7840 9078
0450 1855 3598 5324 6446 7885 9448
0476 1891 3604 5408 6474 8005 9532
0516 1949 3704 5435 6573 8019 9701
0590 2257 3736 5457 6636 8065 9800
0659 2440 3771 5526 6697 8104 9937
0701 2575 3851 5778 7084 8184
0716 2580 3865 5882 7104 8322
1087 2610 3942 5997 7182 8340
1180 2657 4204 6052 7326 8497
1313 2728 4464 6062 7363 8592

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:13/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 386845
2nd Prize Rs.7000/- 26370
3rd Prize Rs.3500/-
11169 11318 17346 22992 28211
34816 39561 50779 51545 85397
4th Prize Rs.200/-
0782 1356 1484 2164 4152 4598 5095
5806 6858 7047
5th Prize Rs.100/-
0107 0153 3559 4120 4447 5307 7336
7513 8319 8455
6th Prize Rs.50/-
0168 1409 2925 4410 5797 7816 9085
0201 1428 3118 4517 5882 7969 9226
0221 1561 3163 4708 5973 8009 9289
0250 1817 3184 4731 6159 8254 9534
0394 1889 3338 4732 6338 8313 9577
0412 2095 3359 4792 6385 8328 9581
0515 2179 3701 4927 6517 8384 9643
0587 2280 3715 4954 6696 8433 9676
0651 2377 3877 4972 7032 8562 9852
0907 2557 3951 5198 7384 8572 9869
0926 2583 4043 5427 7403 8650
1089 2644 4065 5476 7619 8756
1201 2707 4096 5494 7624 8911
1266 2775 4113 5498 7741 8975
1301 2914 4374 5579 7807 8981

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 194187
2nd Prize Rs.7000/- 39071
3rd Prize Rs.3500/-
06424 10151 19134 44374 46079
47512 47832 51245 54880 80363
4th Prize Rs.200/-
0479 1548 1560 2153 2935 3314 4418
6199 6266 6394
5th Prize Rs.100/-
1059 1623 2612 2900 3036 4678 4765
4835 5162 7747
6th Prize Rs.50/-
0021 0852 2530 3994 5585 7215 8957
0046 0894 2571 4042 5632 7246 9078
0093 0939 2644 4491 5713 7372 9234
0159 1182 2688 4760 5766 7697 9471
0218 1183 2762 4807 6059 7746 9673
0240 1344 2771 4853 6076 7924 9702
0255 1355 2799 4973 6087 8052 9704
0303 1400 2851 5001 6499 8109 9706
0471 1473 2984 5010 6782 8330 9836
0598 1526 3015 5157 6794 8568 9903
0635 1937 3271 5204 6870 8626
0713 1956 3337 5422 6917 8763
0797 1964 3401 5495 6982 8773
0821 2161 3572 5496 6993 8854
0840 2494 3943 5504 7047 8937

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:13/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 768723
2nd Prize Rs.7000/- 82823
3rd Prize Rs.3500/-
13422 14332 20111 50486 61135
61755 63296 65883 66287 90848
4th Prize Rs.200/-
2963 3339 3375 4011 5181 6179 7275
8721 9381 9387
5th Prize Rs.100/-
2153 4981 5932 6803 6968 8028 8108
8281 9296 9319
6th Prize Rs.50/-
0345 1827 3667 4549 6137 8167 9469
0375 2007 3692 4719 6243 8256 9477
0413 2431 3813 4800 6317 8295 9521
0593 2557 3899 5084 6524 8345 9651
0736 2645 3950 5144 6615 8357 9654
0809 2906 3998 5187 6729 8624 9716
0879 2965 4045 5250 6825 8857 9771
0888 3063 4062 5290 6839 8868 9778
1137 3092 4089 5337 7058 9024 9781
1211 3209 4144 5469 7342 9161 9837
1244 3224 4155 5611 7367 9180
1273 3230 4163 5792 7423 9363
1294 3256 4319 5808 7789 9393
1672 3380 4414 5881 7819 9417
1757 3424 4440 5983 7998 9432

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 237856
2nd Prize Rs.7000/- 57678
3rd Prize Rs.3500/-
03734 07685 16496 17592 32265
47388 64540 80004 93301 99851
4th Prize Rs.200/-
0135 0401 1318 2888 2985 3155 3176
3268 4478 9191
5th Prize Rs.100/-
0189 3154 3385 3623 5066 5679 6718
6871 6957 7438
6th Prize Rs.50/-
0011 1597 2994 4778 6203 7364 8977
0087 1917 3004 4826 6289 7552 9172
0119 2079 3085 4947 6477 7622 9210
0152 2097 3223 4948 6516 7723 9215
0303 2278 3369 5027 6566 7849 9318
0498 2380 3379 5088 6601 7982 9622
0559 2462 3596 5177 6710 8151 9653
0619 2492 3867 5242 6810 8158 9749
0766 2510 3881 5442 6813 8216 9856
0794 2546 3904 5546 6852 8424 9923
0865 2598 4024 5689 6947 8464
0904 2651 4036 6096 7045 8699
1213 2737 4391 6127 7070 8733
1336 2860 4394 6162 7280 8903
1356 2863 4518 6168 7354 8907

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:13/03/23

DAY - SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 449841
2nd Prize Rs.7000/- 16827
3rd Prize Rs.3500/-
13970 25496 35762 44789 49823
57069 71946 75215 84212 93632
4th Prize Rs.200/-
1667 2274 3165 4908 4960 5419 6414
6674 9155 9872
5th Prize Rs.100/-
0078 0615 2429 3862 3980 4322 4848
8971 9053 9395
6th Prize Rs.50/-
0043 1248 3219 4647 6180 7440 9118
0073 1583 3371 4702 6195 7559 9196
0109 1608 3562 4759 6250 7564 9346
0157 1632 3568 4817 6267 7621 9642
0245 1642 3801 4936 6311 7629 9709
0425 1687 3955 5168 6382 7685 9716
0523 1854 3998 5226 6404 7743 9793
0662 2094 4072 5305 6639 7917 9805
0754 2130 4153 5430 6748 7933 9852
0784 2268 4161 5550 6751 8070 9896
0832 2275 4205 5633 6845 8246
0918 2744 4282 5671 6919 8462
0952 2818 4463 5714 6975 8476
1189 2867 4509 6153 7274 8730
1237 3091 4616 6165 7348 8990

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 672958
2nd Prize Rs.7000/- 39574
3rd Prize Rs.3500/-
18464 18578 23480 24584 38267
55784 58334 63687 93642 97354
4th Prize Rs.200/-
0332 2655 4268 4384 5654 6535 7454
7496 8226 8927
5th Prize Rs.100/-
0987 1930 2950 4427 4550 5100 5972
6134 7871 9926
6th Prize Rs.50/-
0030 1805 3132 4515 6503 8301 9328
0032 1839 3256 4529 6537 8414 9362
0528 1892 3280 4951 7208 8476 9373
0606 1946 3415 5371 7266 8486 9519
0651 1996 3477 5398 7370 8525 9529
0842 2216 3498 5464 7468 8559 9634
0927 2243 3541 5509 7633 8830 9770
1023 2265 3563 5568 7729 8858 9822
1147 2418 3741 5693 7771 8860 9828
1160 2464 3813 5702 7905 8889 9920
1224 2631 3911 5781 8049 8947
1262 2665 4006 5913 8127 9068
1275 2668 4060 6056 8209 9224
1573 2763 4063 6301 8210 9241
1611 2831 4492 6368 8295 9290

# నేటినుండి అసెంబ్లీ

మైన బిల్లులు ప్రవేశపెట్టే అవకాశముంది. వీటిలో ముఖ్యంగా మూడు రాజధానుల బిల్లులను గత అసెంబ్లీలో ప్రస్తావించే అవకాశం ఉంది. ఈ బిల్లులను సమగ్రంగా రూపొందించి అసెంబ్లీలో ప్రవేశపెడాతామని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. ఈ బిల్లులను ప్రభుత్వం ఈ సమావేశంలో పెట్టే అవకాశాలపైన ఆసక్తి కలుగుతుంది. ఈ బిల్లు మాట ఏలా ఉన్నా సిఎం జగన్ తన మజిలీ కార్యాలయాన్ని విశాఖకు మార్చే అవకాశం ఉంది, దీనిపైన సభలో చర్చించి నిర్ణయం తీసుకుంటారు. వారు/సచివాలయం ఉద్యోగులకు చట్టబద్ధత కల్పించే అంశంపై నిర్ణయం తీసుకుంటారు. దీని వలన 1.34లక్షల మంది శాశ్వత ఉద్యోగులుగా మారే అవకాశాలున్నాయి. వీటితో పాటు ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన వివిధ బిల్లుల చెల్లింపు ఓటీఎస్‌తో ఇతర అంశాలు సమావేశంలో చర్చకు రానున్నాయంటున్నారు. అసెంబ్లీల్లో ప్రవేశపెట్టే కీలక బిల్లులపై ఈ నెల 14వ తేదిన ఉదయం జరిగే మంత్రిమండలి సమావేశంలో చర్చించి ఆమోదించే అవకాశం ఉంది. ఈ సమావేశానికి హాజరయ్యే దిశలోనే టిడిపి పక్షం ఆలోచన చేస్తోంది. ఆ పార్టీ శాసనసభా పక్షనేత చంద్రబాబు మినహా ఇతర నేతలు ఈ సమావేశాలకు హాజరవుతారు. సభలో గతంలో టీడీపీ వ్యవహరించిన తీరును దృష్టి ఉంచుకుని ముందస్తుగానే వారిని గట్టిగా ఎదుర్కొనే వ్యూహంలో అధికార పక్షం ఉంది. సభలు ఈ నెల26వ తేది వరకు జరుగుతాయని భావిస్తున్నా, బీఏసీలో తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఎన్ని రోజులు జరిగేది స్పష్టమవుతుంది.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ చర్యలు

నియమించాలని సీఎం జగన్ ఆదేశించారు. జిల్లా స్థాయిలో ఈ కమిటీల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జేసీ, ఏఎస్పీలతో ఒక కమిటీ వేసి, జిల్లా స్థాయిలో ఒక సమన్వయకమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఖాజీల పదవీ కాలం మూడేళ్లుగా నిర్ణయించిందన్నారు. ఖాజీల రెన్యువల్ కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని ముస్లిం మతపెద్దలు సీఎం జగన్‌కు వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయంలో ఖాజీల పదవీ కాలం మూడేళ్లుగా నిర్ణయించిందని సిఎం దృష్టికి ముస్లిం మత పెద్దలు తీసుకుని వచ్చారు. ఖాజీల పదవీ కాలాన్ని పెంచడంతో పాటు రెన్యూవల్ విధానాన్ని సులభతరం చేయాలని సీఎం జగన్ కోరారు. వారి వినతిపై సీఎం జగన్ స్పందించి వెంటనే ఆదేశాలు ఇచ్చారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో సులభతరమైన రెన్యువల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారు. మదరసాలల్లో పనిచేస్తున్న విద్యా వాలంటీర్ల జీతాల సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

తన వద్దకు వచ్చిన ముస్లిం పెద్దలందరికి ఆయన పేరు, పేరునా కృతజ్ఞతలు తెలిపారు. భగవంతుడి దయ వలన, మీ అందరి ఆశీర్వాదం వలన, ప్రజల చల్లని దీవెనలు, సహాయ, సహకారాలతో తమ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఇది మనందరి ప్రభుత్వం అన్న విషయం మనసులో పెట్టుకోవాలన్నారు. ఇవాళ మిమ్మల్ని పిలిచామన్నారు. మీరు చెప్పిన అన్ని అంశాలను యుద్ధ ప్రతిపాదికన పరిష్కరిస్తామన్నారు. మీరు చెప్పిన అన్ని సమస్యలను పరిష్కరించడంతో పాటుగా అవసరమైన నిధులను కేటాయిస్తామన్నారు. అన్ని సమస్యలకు సానుకూలమైన పరిష్కారం ఇదన్నారు. ముస్లిం మైనార్టీలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. వారికి తమ ప్రభుత్వం ఇచ్చినన్ని పదవులు ఏ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. డిప్యూటీ సీఎం, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు కార్పోరేషన్ ఛైర్మన్ పదవులు అందించామన్నారు. ఈ దపా మన లక్ష్యం 175 స్థానాలకు 175 స్థానాలు గెలవడం, కచ్చితంగా దాన్ని సాధిస్తామన్నారు. ప్రతి ఇంటికి, ప్రతి గడపకు మంచి చేసామన్నారు. దేవుడి దయతో ఇదంతా చేయగలిగానన్నారు. ఇక్కడికి వచ్చిన మీ అందరికి ధన్యవాదాలన్నారు.

# పవన్ భేటీ

కృష్ణాజిల్లా ఎస్పీ జోసెప్ ప్రకటించారు. దీనిపై జెఎస్పీ కార్యకర్తలు అభ్యంతరాలు వ్యక్తం చేసారు. పార్టీ నాయకులు ఎస్పీతో మాట్లాడి కొన్ని ఆంక్షల నుంచి కొన్ని సడలింపులు పొందినట్లు సమాచారం! ఆవిర్భావ సభ కోసం నాలుగు రోజులుగా విజయవాడలోనే పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్రీకరించి పవన్ పలు సన్నాహక కార్యక్రమాలు చేపట్టారు. బీసీలు, కాపుల సదస్సులు నిర్వహించారు. మచిలీ పట్టణంలో నిర్వహించే ఆవిర్భావ సభలో పవన్ పార్టీ స్టాండ్, ఎన్నికల సందర్భంగా అనుసరించనున్న వ్యూహన్ని ప్రకటించనున్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్

స్థానాల ఎన్నికకు 351 పోలింగ్ స్టేషన్లు, మూడు స్థానిక సంస్థల స్థానాల ఎన్నికలకు 15 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసారు. మొత్తం ఎంఎల్‌సీ ఎన్నికలు జరిగే స్థానాల్లోని 1,538 పోలింగ్ స్టేషనుల్లో 584 పోలింగ్ కేంద్రాలను సమస్మాత్మకమైనవిగా గుర్తించిన గ్రామాల్లో ఎన్నికల సందర్భంగా భారీ పోలీసు బందోబస్తుతో పాటు పోలింగ్ కేంద్రాలకు వెలుపల కుడా వీడియో గ్రఫీని చేసేందుకు ఏర్పాట్లు చేసారు. ఎన్నికలు సందర్భంగా తిరుపతి, నంద్యాల, ఒంగోలు తదితర ప్రాంతాల్లో వైకాంగ్రెస్. టీడీపీ శ్రేణులు నడమ తోపులాటలు జరిగాయి. పోలీసులు ఇరు వర్గాలను అదుపు చేసారు.

# అవినాష్ అరెస్టుపై సర్వత్రా ఉత్కంఠ

రించే క్రమం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 28న అవినాష్‌రెడ్డిని సిబిఐ హైదరాబాదు కోఠిలోని సిబిఐ కార్యాలయంలో మొదటి సారి విచారించింది. ఫిబ్రవరి 24న 2వ సారి విచారించి గూగుల్ టేకౌట్ ఆధారంగా ఆయనపై పలు రకాల ప్రశ్నల వర్షం కురిపించింది. తాజాగా మార్చి 10న ఆయన్ను 3వ సారి సిబిఐ విచారించింది. అప్పట్లో సిబిఐ అధికారులు 160 సీఆర్‌పీసీ మేరకు ఆయన్ను ముద్దాయిగా పరిగణించి అరెస్టు చేస్తారన్న ఆరోపణలు బలంగా వినిపించాయి. అయితే అవినాష్‌రెడ్డి తనను, తన కుటుంబాన్ని సీబీఐ వేధిస్తోందని ఏకపక్షంగా విచారణ కొనసాగిస్తూ తాను చెప్పే వాంగ్మూలాన్ని వీడియో, ఆడియోల ద్వారా రికార్డు చేసే విషయం తనకు తెలపలేదని అంతేకాకుండా విచారణాధికారి మధ్య మధ్యలో టైపిస్ట్ వద్ద నుంచి మౌస్ తీసుకొని కొన్ని మార్పులు, చేర్పులు రికార్డు సమయంలో చేశారని ఆయన తెలంగాణ హైకోర్టులో 10న పిటీషన్ దాఖలు చేశారు. ఆయన పిటీషన్‌ను పరిశీలించిన న్యాయ స్థానం అవినాష్‌రెడ్డికి సంబంధించిన విచారణలో భాగంగా నమోదు చేసిన ఆడియో, వీడియోల షీల్డ్ కవర్లను తమకు అందజేయాలని కోర్టు ఆదేశించడంతో ఎట్టకేలకు కోర్టు ఆదేశాల మేరకు సోమవారం సిబిఐ షీల్డ్ కవర్‌లో ఆ వివరాలను కోర్టుకు అందజేసింది. అయితే వివేకా కుమార్తె సునీతారెడ్డి అదే రోజు 10వ తేదీ ఈ కేసులో తాను కూడా ఇంప్లీడ్ అవుతున్నట్లు హైకోర్టులో తన న్యాయవాది ద్వారా మరో పిటీషన్ దాఖలు చేసింది.

అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిలు ఉద్దేశపూర్వకంగా తన తండ్రిపై కుట్రపన్ని సునీల్‌యాదవ్, దస్తగిరి మరికొందరి ద్వారా తన తండ్రిని హత్య చేయించారని అంతే కాకుండా ఈ హత్యకు సంబంధించిన రూ.40కోట్లను కూడా అవినాష్‌రెడ్డి ద్వారా నిందితులకు అందినట్లు ఆమె తన పిటీషన్‌లో పేర్కొంది.

ఈ కేసులో సాక్షిగా ఉన్న సింహాద్రిపురానికి చెందిన మృతుడు గంగాధర్‌రెడ్డిని ఈ హత్య తానే చేసినట్లు నేరం అంగీకరిస్తే రూ.10కోట్లు గంగాధర్‌రెడ్డికి అవినాష్ ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నాడని గూగుల్‌టేకౌట్ వివరాల్లో కూడా హత్య జరగడానికి ముందు, తరువాత నిందితులందరూ సునీల్ యాదవ్‌తో పాటు మరికొందరు అవినాష్‌రెడ్డి ఇంటి వద్దనే ఉన్నట్లు సిబిఐ వెల్లడించిందని అయితే కేవలం ఉద్దేశపూర్వకంగా ఆధారాలు లేని ఆరోపణలు తనపై తన భర్తపై అవినాష్‌రెడ్డి తామే చేయించినట్లు కోర్టు చుట్టూ తిరుగుతున్నాడని అవినాష్‌రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించకుండా ఉండేలా ఉత్తర్వులు జారీ చేయాలని సునీతారెడ్డి పిటీషన్‌లో పేర్కొంది.

ఈ మేరకు ఆమె తరుపు న్యాయవాది 13న తన వాదనలు వినిపించారు. సునీతారెడ్డి న్యాయవాది వాదనలు ముగిసిన తరువాత ఈ పిటీషన్‌లో ఉత్తర్వులను మంగళవారం మధ్యాహ్నంకు రిజర్వు చేసింది. మంగళవారం మధ్యాహ్నం తరువాత తీర్పు వెలువడనుంది. అయితే ఈ తరుణంలో 14న సిబిఐ మరో సారి అవినాష్‌రెడ్డిని విచారించే అవకాశాలు ఉండడంతో ఆయన్ను విచారణ పేరుతో పిలిపించి అరెస్టు చేస్తారా.. లేక కోర్టు ఉత్తర్వులు వెలువడాక మరో పర్యాయం పిలిపించి అరెస్టు చేస్తారా అనే విషయాలు తెలియాల్సి ఉంది. సిబిఐ అవినాష్‌రెడ్డితో పాటు ఆయన తండ్రిని కూడా అరెస్టు చేసేందుకు ఫిబ్రవరి 24న తాము నిర్ణయించిన గతంలో ఈనెల 10వ తేదీ హైకోర్టుకు విన్నవించిన నేపథ్యంలో సిబిఐ చెప్పిన వివరాల మేరకు అవినాష్‌రెడ్డి అరెస్టు తప్పనిసరి అని తెలియడంతో ఆయన అరెస్టుపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది.

# శ్రీకాళహస్తి ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉద్రిక్తం

## టిడిపి నాయకుని కారు ధ్వంసం

### కనీస సదుపాయాల కల్పనలో అధికారులు విఫలం



శ్రీకాళహస్తిలో తెలుగుయువత నాయకుని కారుధ్వంసం చేసిన దృశ్యం

**శ్రీకాళహస్తి,మార్చి 13 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎంఎల్‌సి ఎన్నికలు ఉద్రిక్తత కల్గించాయి. పలు చోట్ల దొంగ ఒట్ల పొలింగ్‌ను అడ్డుకోవటానికి ప్రయత్నించిన దేశం నాయకులకు భంగపాటు తప్పలేదు. నియోజక వర్గంలోని ఏర్పేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సిఐ,మండల అధికార పార్టీ ఇన్‌చార్జి పర్యవేక్షణలో బోగస్ ఓటర్లతో ఓట్లు వేయిస్తున్నారనే సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లిన దేశం నియోజకవర్గం ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి,మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడులతో వివాదాలు చోటు చేసుకున్నాయి. కాగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలవద్ద ఉద్రిక్తత చోటు చేసుకోగా ఇక్కడ మండలానికి చెందిన పెద్దలు కలుగజేసుకొని ఇరువర్గాలను, పోలీసులను సర్దుబాటు చేసారు.

**శ్రీకాళహస్తిలో పరస్పర ఘర్షణలు: కారుఅద్దాలు ధ్వంసం:** శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశలలో సోమవారం మధ్యాహ్నాం పోలింగ్ కేంద్రంలో దొంగఓట్లు వేస్తున్నారనే సమాచారం అందుకోవటంతో దేశం మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడు మాజీ సింగిల్ విండో చైర్మెన్ తాటిపర్తి రవీంద్రరెడ్డి వారి అనుచరులు లోపలకు వెళ్లారు.దాంతో ఇరువర్గాల మధ్య మాటా మాటా పెరిగింది. ఘర్షణకు దారి తీసింది. పరస్పర ఘర్షణలకు పాల్పడ్డారు. దాంతో డివైయస్‌పి విశ్వనాథం,సిఐ అంజూయాదవ్,ఎస్‌ఐ తిమ్మయ్య వారి సిబ్బంది రచ్చ పెరగకుండా ఇరు వర్గాలను సర్దుబాటు చేసారు.అయితే పాఠశాల బయట నియోజకవర్గంకు చెందిన తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షుడు ఇన్‌చార్జి డాక్టర్ కృష్ణయాదవ్ కారు అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు పగుల గొట్టారు.

**పోలీసుల సమయస్పూర్తి:**

శ్రీకాళహస్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల వద్ద సాయంత్రం చోటు చేసుకున్న సంఘటనలో ఇరు వర్గాలు బయటకు వచ్చి రోడ్డుపై బైఠాయించుటకు ప్రయత్నించారు. అయితే పోలీసులు ఎవ్వరిని కూర్చోనివ్వకుండా ఇరు వర్గాలను చెదరగొట్టడానికి తమ లాఠీలకు పని చెప్పారు. దాంతో ఎవరికి వారు పలాయనం చిత్తగించారు.లేకుంటే పెద్ద సీను చోటు చేసుకునేది.

**పట్టభద్రులు 77 శాతం: ఉపాధ్యాయులు 97 శాతం పోలింగ్**

శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లోని 8 మండలాల పరిధిలో పట్టభద్రులు 15,043 మందికి ఓట్లు న్నాయి. ఉపాధ్యాయులు 811 మంది ఉన్నారు. వీరిలో పట్టభద్రులు 11,683 మంది ఓటు హక్కును వినియోగించుకొని 77.66 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఉపాధ్యాయులు 97.4 శాతం అంటే 811 మందికి గాను 768 మంది ఉపాధ్యాయులు తమఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియను శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు, తహశీల్దార్ జరీనాలు పర్యవేక్షించారు. ఎన్నికల నిర్వహణకు డివిజన్ పరిధిలో మొత్తం 25 పోలింగ్ స్టేషన్లను శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు,రేణిగుంట, నాగలాపురం, నారాయణవనం, కెవిబిపురం, పిచ్చాటూరు మండలాల్లో ఏర్పాటు చేసారు.

శ్రీకాళహస్తిలో ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణను అధికారులు మొక్కుబడిగా నిర్వహించారని చెప్పవచ్చు. ఏ పోలింగ్ బూత్ వద్ద కూడా ఓటర్లు మండుటెండల్లోనే నిలబడి ఓట్లు వేయాల్సి వచ్చింది. ఇక మహిళలు పురుషులకు ఒకే క్యూలైన్‌ను ఏర్పాటు చేయటంతో మహిళలు పురుషులతో కలసి వెళ్లటానికి ఇబ్బంది పడ్డారు.



## చెన్నై పద్మావతి అమ్మవారి ఆలయంలో

# 17న మహాకుంభాభిషేకం

**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తమిళనాడు చెన్నై జిఎన్ చెట్టివీధిలో నిర్మితమైన పద్మావతి అమ్మవారిఆలయంలో విగ్రహప్రతిష్ట, మహా కుంబాభిషేకం మహోత్సవ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరగనున్నాయి. ఈరెండు వేదోక్త కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నాం 12గంటల వరకు వాస్తు హోమం, పర్యాగ్నికరణం, అగ్నిమథనం, చతుష్టార్చన, అగ్నిప్రతిష్ట, మూర్తిహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఆలయ అర్చకులు పాంచరాత్ర ఆగమం ప్రకారం నిర్వహించారు.

చెన్నైవాసులకు పద్మావతి అమ్మవారి ఆలయం నూతనంగా నిర్మించిన విషయం విదితమే. తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో జరిగే రీతిలోనే చెన్నై ఆలయంలోనూ నిత్య కైంకర్యాలు, సేవలు నిర్వహిస్తారు. భక్తుల సంఖ్య అనూహ్యాంగా పెరుగు తుండటంతో భక్తులకు మరింతగా పద్మావతి అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేప ట్టారు. ఈ ఆలయం నిర్మాణం పూర్తవ్వడంతో ప్రస్తుతం అమ్మవారి విగ్రహప్రతిష్టలో భాగంగా మహా కుంబాభిషేకం, ప్రాణప్రతిష్టచేస్తున్నారు. సోమ వారం సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు చతుష్టానార్చన మూర్తి హోమం, ప్రాయశ్చిత్తం, పూర్ణాహుతి, విమానాధి వాసం కార్యక్రమాలు జరిపించారు. ఈ కార్యక్ర మాల్లో చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, టిటిడి సిఇ నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఎస్ఇ వేంకటేశ్వర్లు, ఇఇ మనోహరం, విజిఒ మనోహర్, ఆలయ డిప్యూటీ ఇఒలు గుణభూషణ్‌రెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.



## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### అహోబిల మఠం పీఠాధిపతి రంగనాథయతీంద్ర

**తిరుమల, మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, స్వామివారి కరుణాకటాక్షాలు కలగాలని ప్రార్థించినట్లు అహోబిలం మఠం 46వ పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ తెలిపారు. సోమవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమల ఆలయం వద్దకు వచ్చిన రంగనాథయతీంద్రస్వామికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికి వెంకన్న దర్శనం ఏర్పాట్లు చేశారు.

## ట్రిపుల్ ఆర్ చిత్ర బృందానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందనలు

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు చలన చిత్రం ట్రిపుల్ ఆర్‌కు ఒరిజనల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ అవార్డు లభించడం పట్ల గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆనందాన్ని వ్యక్తం చేసారు.ఈ చిత్ర బృందాన్ని ఆయన అభినందించారు. నాటు,నాటు పాటకు ఆస్కార్ దక్కడం నిజంగా చారిత్రత్మక అంశంగా అభివర్ణించారు. రాజ్‌భవన్‌నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ట్రిపుల్ ఆర్‌కి లభించిన అవార్డుతో తెలుగు సినిమాకు అత్యంత గౌరవం లభించిందన్నారు.చిత్ర దర్శకుడు రాజ్‌మౌళి, అవార్డు అందుకున్న సంగీత దర్శకుడు కీరవాణి,గీత రచయిత చంద్రబోస్‌ను ఆయన అభినందించారు.ఈ పాటను ఎంతో ఉద్వేగంగాను,రాగయుక్తంగా పాటిన రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవను ఆయన అభినందించారు.ఈ గీతానికి అద్భుతంగా నర్తించిన నటులు రామ్‌చరణ్,ఎన్టీఆర్‌లను అభినందించారు.

**సిఎం జగన్ అభినందనలు**

ట్రిపుల్ ఆర్ సినిమాలోని "నాటు,నాటు" పాటకుగాను సంగీత ధర్శకుడు ఎంఎం కీరవాణి, గీత రచయిత చంద్రబోస్‌కు అవార్డులు రావడం పట్ల సిఎం జగన్ అభినందనలు తెలిపారు.తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా గుర్తింపును తీసుకుని వచ్చే రీతిలో ట్రిపుల్ ఆర్ సినిమాను రూపొందించిన రాజమౌళికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు జాతి చరిత్రలో ఇదొక చిరస్మరణీయం అంశంగా నిలిచిపోతుందన్నారు.తెలుగు పాటకు అంతర్జాతీయంగా గుర్తింపు రావడం పట్ల గర్వంతోఉప్పొంగిపోతున్నట్లు జగన్ చెప్పారు. దర్శకుడు రాజమౌళి, నటులు రామ్‌చరణ్, ఎన్టీఆర్, సంగీత దర్శకుడు కీరవాణి,గీత రచయిత చంద్రబోస్ గాయకులు కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ సహా చిత్ర బృందాన్ని ఆయన అభినందించారు.తనతో సహా కోట్లాది తెలుగు ప్రజలు భారతీయులు గర్వపడేలాచేసారని జగన్ కొనియాడారు.కోరియో గ్రాపర్‌ను అభినందించారు,

**చంద్రబాబు అభినందన**

ఆస్కార్ పోటీలో తెలుగువారు ప్రపంచానికి టార్చ్‌బేరర్‌లా నిలవటం గర్వకారణమని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు.96 యేళ్ల ఆస్కార్ చరిత్రలో 'నాటు,నాటు' పాట చరిత్ర సృష్టించిందన్నారు.తెలుగునేలను పులకరింతకు గురిచేసిందన్నారు.ట్రిపుల్ ఆర్ సినిమా దర్శకుడు రాజమౌళి,సంగీత దర్శకులు కీరవాణి,గీత రచయిత చంద్రబోస్ తదితరులకు అభినందనలు తెలిపారు.ట్రిపుల్ ఆర్ టీమ్ లీడర్ రాజమౌళి,రామచరణ్ ఎన్టీఆర్, ప్రేమ్ రక్షిత్,కాలభైరవ అంతా కలిసి మంచి చరిత్రను సృష్టించారన్నారు.అంతర్జాతీయంగా ఈ చిత్రం మరిన్ని అవార్డులు సాధించాలన్నారు.

## టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థిగా పంచుమర్తి అనురాధ



**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి ఎంఎల్‌సీ అభ్యర్థిగా ఆ పార్టీ నేత పంచుమర్తి అనురాధ నామినేషన్ వేసారు. అనురాధ టిడిపి ఎమ్ఎల్‌లు గోరంట్ల బుచ్చయ్యచౌదరి. మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాన తదితరులు వెంటరాగా అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకుని నామినేషన్ వేసారు. శాసన సభనుంచి శాసనమండలి సభ్యులను ఎన్నుకునేందుకు జరుగుతున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.టిడిపికి సాంకేతికంగా 23 మంది అభ్యర్థులున్నా,వారిలో నలుగురు పార్టీకి దూరంగా ప్రత్యేకంగా ఉంటున్నారు.అనురాధ నామినేషన్ సందర్భంగా తమ అభ్యర్థి విజయానికి అవకాశాలున్నాయని ఎంఎల్‌ఏ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.తమకు 23 మంది ఎంఎల్‌ఏలు ఉన్నారని, వారందరికి పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలని విప్ జారీ చేస్తామని తెలిపారు.

# వ్యర్థాల పొగతో విద్యార్థులకు అస్వస్థత

## ఏరియా ఆస్పత్రిలో చికిత్స

### పరామర్శించిన జిల్లా కలెక్టర్



చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శిస్తున్న కలెక్టర్ హిమాన్ష్ శుక్లా

**అమలాపురం రూరల్,మార్చి 13, ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం బండారులంక విజ్‌డమ్ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు సోమవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ పాఠశాల ప్రక్కన అంటించిన ప్లాస్టిక్ వ్యర్థాలనుండి వచ్చిన దట్టమైన పొగ కారణంగా 40 మంది విద్యార్థులు ఊపిరాడక ఇబ్బందులు పడ్డారు.దాంతో అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం,స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంనకు విద్యార్థులను తరలించారు.అక్కడ కొంతమంది విద్యార్థులు కోలుకోగా,మిగిలిన విద్యార్థులను మెరుగైన చికిత్స కోసం 108 వాహనాల ద్వారా అమలాపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు.జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా ఆదేశాలతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం, వైద్య సిబ్బంది విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలందించారు.దీంతో విద్యార్థులు కోలుకున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.బండారులంక విజ్‌డమ్ ప్రైవేటు పాఠశాలలో ఎల్‌కేజీ నుండి పదవ తరగతి వరకు సుమారు 392 మంది విద్యార్థులు చదువుతున్నారు.ఈ పాఠశాలకు ఆనుకుని బిళ్ళ వేంకటేశ్వరరావు (బిళ్ళబ్బాయి) కిరాణా,కూల్‌డ్రింక్స్,హోటల్‌కు సంబందించిన ప్లాస్టిక్ వ్యర్థాలను పాఠశాల ప్రక్కనే వేసి అంటించారు.ఈ వ్యర్థాల నుండి వచ్చిన దట్టమైన పొగ గాలి ద్వారా పాఠశాలలోకి వెళ్లిందని స్థానికులు తెలిపారు.దాంతో పాఠశాలలోని విద్యార్థులు పొగ పీల్చడంతో ఊపిరాడక ఇబ్బందులు పడ్డారన్నారు.

ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న 40 మంది విద్యార్థులు ఈ పొగను పీల్చడంతో తీవ్ర అస్వస్థకు గురయ్యారని తెలిపారు. అమలాపురం ఏరియా ఆస్పత్రిలో విద్యార్థులు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా హుటాహుటిన ఏరియా ఆస్పత్రికి చేరుకున్నారు.దాంతో ఆస్పత్రి యంత్రాంగం అప్రమత్తమై మెరుగైన వైద్యంను అందించింది.రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ విద్యార్థుల పరిస్థితిని ఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు.నిర్లక్ష్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను అంటించిన బిళ్ళబ్బాయిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

**ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు**

సరెళ్ళ జాస్మిని,మామిడిశెట్టి గుణేశ్వరి దుర్గ,బళ్ల సాయిరామ్, ఉందుర్తి సమీర్,నాగాబత్తుల లాస్య,గొల్ల మాధురి,గుత్తుల ప్రణవి,కుడుపూడి సాయి నిఖిత,గుత్తుల భవ్య నాగశ్రీ,బళ్ళ చంద్రశేఖర్,సంసాని నిఖిత,దంగేటి గౌతం గణేష్,అంకం ప్రవల్లిక,అరిగెల లక్ష్మీదుర్గ అనురాధలు

# డ్రైఫ్లవర్ టెక్నాలజీకి ముగ్ధులైన బంగ్లాదేశ్ మహిళలు

### దేవుని చిత్రాలు, కీచైన్లకు ఆకర్షణ



**తిరుమల,మార్చి 13ప్రభాతవార్త ప్రతినిధి:** సహజంగానే కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిమలతో చిత్రపటాలను మాత్రమే ఇదివరకు భక్తులకు తెలుసు. గత రెండేళ్లుగా తిరుమల తిరుపతి దేవస్థానం వినూత్నంగా డ్రైఫ్లవర్స్‌తో పలు రకాల దేవుని ప్రతిమల చిత్రపటాలు, కీచైన్లు, పేపర్‌వెయిట్స్ తయారుచేస్తోంది. ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానం, డాక్టర్ వైఎస్‌ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంతో ఒప్పందం కుదుర్చుకుని మహిళలకు శిక్షణ ఇచ్చి వీటిని రూపొందిస్తున్నారు. తిరుపతిలోని చంద్రగిరి మార్గంలో ఉన్న ఉద్యాన విశ్వవిద్యాలయం చీనీనిమ్మపరిశోధన స్థానంలో డ్రైఫ్లవర్ టెక్నాలజీ కేంద్రాన్ని సోమవారం ఉదయం బంగ్లాదేశ్ మహిళలు సందర్శించారు. ఇక్కడ చేపడుతున్న డ్రైఫ్లవర్ టెక్నాలజీని పరిశీలించారు. డాక్టర్ వైఎస్‌ఆర్ విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం అధికారి డాక్టర్ కరుణశ్రీ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ ముకుందలక్ష్మి, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ రాజశేఖర్ బంగ్లాదేశ్ మహిళలకు డ్రైఫ్లవర్ టెక్నాలజీ విషయంపై వివరించారు. ఇక్కడ నుంచి కొన్ని దేవుని ప్రతిమలు, కీచైన్లు కొనుగోలుచేసి తీసుకెళ్ళారు. ఇవన్నీ బంగ్లాదేశ్ మహిళలను ఆకట్టుకున్నాయి.

## ముస్లిం సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడివుంది

### జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 13, ప్రభాతవార్త :** ఏపి ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అన్ని విధాలుగా కట్టుబడివుందని, వక్ఫ్‌బోర్డు ద్వారా, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు విశేషంగా కొనసాగుతాయని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శిగా నియమితులైన జగ్గయ్యపేటకు చెందిన జుబేర్ నియామకం కాగా ఈమేరకు సోమవారం ఉత్తర్వును ఆయన జుబేర్‌కు అందజేశారు. ఈసందర్భంగా ప్రసంగిస్తూ పదవిని పొందటంతోపాటే వక్ఫ్‌బోర్డు అభివృద్ధికికూడా కృషిచెయ్యాలని సూచించారు. తనపై నమ్మకంతో ఉన్నత పదవిని కల్పించిన సిఎం వైఎస్ జగన్, విప్ ఉదయభానులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించి ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేందుకు శ్రమిస్తానని జుబేర్ అన్నారు.



## మే 1న సిపిఎస్‌పై ఉద్యోగుల ఉప్పెన

**తిరుమల, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రజాసంకల్పయాత్ర చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో మే 1న సిపిఎస్ ఉద్యోగుల ఉప్పెన కార్యక్రమం చేపడుతున్నట్లు రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చీర్ల కిరణ్ తెలిపారు. మే 1న భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు ఉప్పెన కార్యక్రమానికి హాజరై సిపిఎస్ రద్దుపై నినదించడం జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేస్తామని చెప్పిన జగన్ ఇప్పుడు జిపిఎస్,బిపిఎస్ అని ఉద్యోగులను మోసం చేశారని విమర్శించారు. సిపిఎస్ ఉద్యోగులను మోసం చేసి ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలన్నారు. ఉద్యోగుల పక్షాన నిలబడి, సిపిఎస్‌ను రద్దుచేసి పాత ఫెన్షన్‌ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నట్లు కిరణ్ తెలిపారు.

## ఇటు నిత్య కళ్యాణం, అటు మృత్యుంజయ అభిషేకాలు

### భక్తులతో కళకళలాడిన శ్రీకాళహస్తీశ్వరాలయం



మృత్యుంజయస్వామికి అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, మార్చి 13 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓవైపు స్వామి అమ్మ వార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయ స్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో కాని ఆలయంలోని కంచు గడపదాటితే ఇక బయటి ప్రపంచంగుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.


**మృత్యుంజయునికి షోడషాభిషేకాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదోఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈనేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి.

ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజుకాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది,పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనం తరం పలురకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతు లిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## యానాదులకు పవన్‌కల్యాణ్ క్షమాపణ చెప్పాలి

### వైఎస్సార్సీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతు నాయక్



**సచివాలయం, మార్చి13, ప్రభాతవార్త:** యానాదులను కించపరిచేలా పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు చేశారని వైఎస్సార్సీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతు నాయక్ విమర్శించారు. సోమవారం వెలగపూడిలోని సచివాలయం వద్ద హనుమంత్ నాయక్ మాట్లాడారు. ఈ సందర్భంగా మేరాజోత్ హనుమంతు నాయక్ మాట్లాడుతూ యానాదులు బిసిల్లోకి వస్తారా.. ఎస్సీల్లోకి వస్తారాఅని ఇంకితజ్ఞానం లేకుండా పవన్ కళ్యాణ్ మాట్లాడారు. 15 ఏళ్ల పాటు రాజకీయాల్లో ఉండి ఎవరు ఏ కులంలోకి వస్తారో తెలుసుకోకపోవడ సిగ్గుచేటు అన్నారు. పవన్‌కల్యాణ్ ఓ రాజకీయ అజ్ఞాని అని మండిపడ్డారు. గతంలో చంద్రబాబు కూడా ఇలానే ఎస్టీలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని.. పవన్ కల్యాణ్ కూడా అదే తరహాలో మాట్లాడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు గిరిజన సలహామండలి కూడా ఏర్పాటు చేయలేదని.. మంత్రి వర్గంలో నాలుగేళ్ల పాటు ఎస్టీలకు అవకాశం కల్పించలేదని అన్నారు. అందుకే చంద్రబాబుకు గిరిజనులు బుద్ధి చెప్పా రన్నారు. 2014 ఎన్నికల్లో 7 ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు ఉంటే 6 ఎమ్మెల్యే సీట్లు, ఓ ఎంపీ సీటు వైఎస్సార్సీకే దక్కాయన్నారు.

2019 ఎన్నికల్లో ఏకంగా 7 ఎమ్మెల్యే ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు, ఓ ఎంపీ సీటు వైఎస్సార్సీకే వచ్చాయన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో గిరిజన ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వడం, ఎస్టీ కమిషన్ కమిషన్ ఏర్పాటు చేయడం ఇవన్నీ గిరిజనులపై సీఎం జగన్‌కు ఉన్న అభిమానానికి నిదర్శంనం అన్నారు. అందువల్లే గిరిజనులు ఎప్పుడూ సీఎం జగన్‌వైపే ఉంటారని వెల్లడించారు. 2024 ఎన్నికల్లో కూడా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కు గిరిజనులు బుద్ధి చెప్తారని తెలిపారు.

వార్త


సముద్ర తీరాన్ని దాటిపోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కాని, తమ అభీష్టాన్ని మాత్రం మార్చుకోరు.

-హోరేస్

# తెలుగు పాటకు విశ్వఖ్యాతి

కళలకు ఎల్లలు లేవు. తెలుగు చలన చిత్రంలోని పాట ఆస్కార్ పురస్కారం అందుకోవడంతో ఈ విషయం మరోసారి నిరూపితమైంది. రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన 'ఆర్ ఆర్ ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటకు 'బెస్ట్ ఒరిజినల్ సాంగ్' కేటగిరిలో పురస్కారం లభించడం నిజంగానే చరిత్రాత్మకం. అదేవిధంగా 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' డాక్యుమెంటరీ చిత్రానికి కూడా ఆస్కార్ లభించడం విశేషం. అంటే ఈసారి ఆస్కార్ పురస్కారాలు రెండు భారతీయ చిత్రాలకు లభించాయన్నమాట. ఆర్ఆర్ఆర్ చిత్రంలోని పాట ఇప్పటికే ఎంతో జనాదరణ పొందడమేగాక అంతర్జాతీయ ప్రశంసలు, అవార్డులు కూడా అందుకొంది. గత సంవత్సరం విడుదలైన ఈ చిత్రం రాజమౌళి దర్శకత్వం వహించిన మిగిలిన చిత్రాలకంటె ఎక్కువ వసూళ్లు చేసినట్లుగా చెబుతారు. అలా ఆర్థికంగానే గాక, అత్యున్నతమైన ఆస్కార్ పురస్కారం కూడా అందుకొని ఈ చిత్రం అంతర్జాతీయంగా కూడా పేరు ప్రతిష్టలు సాధించిందని చెప్పవచ్చు. 'నాటు నాటు' పాటకు చిత్రంలో అభినయించిన జూనియర్ ఎన్టీ ఆర్, రామ్‌చరణ్‌లకు కూడా విశేష ప్రశంసలు లభించాయి. ముఖ్యంగా సంగీతాన్ని అందించిన కీరవాణి, గీతరచన చేసిన చంద్రబోస్‌లకు దేశవిదేశాల్లోని అభిమానులు ఎందరు బ్రహ్మరథం పట్టారు. పాటను ఆలపించిన యువ నేపథ్య గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవలకు కూడా విశేషమైన ప్రశంసలు లభించాయి. ఈ పాట ఆస్కార్‌కు నామినేట్ అయినప్పటి నుంచే పురస్కారం లభించవచ్చనే ఊహాగానాలు కూడా పెరిగాయి. ఆస్కార్ అవార్డు గెలుపొందడానికి అవసరమైన అన్ని అర్హతలు గల పాటగా కూడా ప్రచారం జరిగింది. ఒక తెలుగు పాట ఆస్కార్‌కు నామినేట్ అయిందన్నప్పుడే 'ఆర్ ఆర్ ఆర్' చిత్రం చరిత్ర సృష్టించినట్లు భావించారు. గతంలో శంకరాభరణం వంటి సంగీత ప్రధాన చిత్రాలకు ఈ గౌరవం కోసం ప్రయత్నాలు జరిగినా అవి ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాయి. ఓ తెలుగు చిత్రం ఆస్కార్‌కు నామినేట్ కావడం కూడా ఇదే మొదటిసారి. నామినేట్ అయినా చాలా చిత్రాలు అవార్డును చేరుకోలేక పోతాయి. కానీ నాటు నాటు పాట మాత్రం నామినేషన్ నుంచి పురస్కారం పొందడం దాకా వెళ్లి భారతీయ చలన చిత్ర చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించింది. పాశ్చాత్య దేశాలకు చెందిన 105 మంది జ్యూరీ సభ్యులు పోటీపడిన అయిదు పాటల్లో 'నాటు నాటు'ను ఎంపిక చేయడంలోనే ఆ పాటలోని ప్రత్యేకత స్పష్టమవుతోంది. కోట్ల మంది హృదయాలను కొల్లగొట్టిన పాటగా ఆస్కార్ న్యాయనిర్ణేతల బృందం ఈ పాటను అభివర్ణించడం గమనించవలసిన అంశం. లేడీగాగా, టేలర్‌స్విఫ్ట్, రెహానా వంటి ప్రపంచ ప్రఖ్యాత గాయనీమణుల పాటను కూడా వెనక్కునెట్టి గోల్డెన్‌గ్లోబ్ అవార్డును కైవసం చేసుకున్నప్పుడే ఈ పాటలోని గొప్పతనం అందరికీ అర్థమైంది. మొత్తానికి తెలుగుదనంతో ఆస్కార్ మెట్లెక్కిన ఈ పాట పురస్కారం కైవసం చేసుకుని జేజేలు అందుకుంది. వివిధ భారతీయ భాషలలో గతంలోనే కొన్ని ఆస్కార్ పురస్కారాలు లభించినా, దక్షిణాది నుంచి ఒక చిత్రానికి లభించడం కూడా ఇదే మొదటిసారి. 1982లో విడుదలైన 'గాంధీ' సినిమాకు ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా భానుఅథయ్యా తొలిసారి ఆస్కార్ అందుకుని చరిత్ర సృష్టించారు. తర్వాత ప్రముఖ దర్శకుడు సత్యజిత్‌రే సినీరంగానికి చేసిన విశేష సేవలకు గాను 1992లో ఆస్కార్ కమిటీ గౌరవ పురస్కారాన్ని అందజేసింది. ఆ తర్వాత 81వ ఆస్కార్ (2009)వేడుకల్లో 'స్లమ్‌డాగ్ మిలియనీర్' చిత్రానికి రెండు అవార్డులు లభించాయి. ఉత్తమ ఒరిజినల్ సాంగ్, ఉత్తమ ఒరిజినల్ స్కోర్ విభాగాల్లో రెండు అవార్డులూ ప్రముఖ సంగీత దర్శకుడు ఎఆర్ రెహ్మాన్‌కే లభించడం అప్పట్లో ప్రపంచమంతా సంచలనం కలిగించింది. అలాగే బెస్ట్ సౌండింగ్ మిక్సింగ్ విభాగంలో రసూల్, బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో రచయిత గుల్జార్ ఆస్కార్ అందుకున్నారు. అయితే స్లమ్‌డాగ్ మిలియనీర్ కూడా ఆంగ్ల చిత్రమే. ఆ తర్వాత వివిధ చిత్రాలు ఆస్కార్ కోసం పోటీపడినా, 2019లో ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రంగా 'పీరియడ్ ఎండ్ ఆఫ్ ఎ సెంటెన్స్' మాత్రమే ఈ పురస్కారం అందుకో గలిగింది. అమెరికా లాస్‌ఏంజెల్స్‌లోని డోల్బీ థియేటర్‌లో జరిగిన 95వ వేడుకల్లో 'బెస్ట్ ఒరిజినల్ సాంగ్' కేటగిరిలో 'నాటు నాటు' పాటతో పాటు ఇతర దేశాలకు చెందిన మరో నాలుగు పాటలు కూడా పోటీ పడ్డాయి. చివరి వడపోతలో 'నాటు నాటు' ఎంపికయింది. అలాగే మరో రెండు భారతీయ చిత్రాలు ఈ యేడాది ఆస్కార్ బరిలో నిలిచాయి. ప్రముఖ దర్శకురాలు కార్తికి గోన్సాల్వేస్ రూపొందించిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్ విభాగంలో నామినేషన్ దక్కించుకుంది. శౌనక్‌సేన్ దర్శకత్వం వహించిన 'ఆల్‌దట్‌బ్రీత్స్' బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో నామినేట్ అయింది. వాటిలో 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' ఒక్కటే చివరికి ఆస్కార్‌కు చేరువయింది. ఈ 95వ ఆస్కార్ వేడుకల్లో పది నామినేషన్స్ దక్కించుకుని, ఏడు కేటగిరీల్లో ఒక అమెరికన్ కామెడీ సినిమా కొత్త చరిత్ర సృష్టించింది. అలాగే 'ఆల్ దట్ బ్రీత్స్' చిన్న సినిమా త్రుటిలో అవార్డు కోల్పోయింది. ఎన్నో రోజులుగా, అందరిలో ఎంతో ఉత్సుకతను పెంచుతూ, ఆశలు పెంచుతూ 'ఆర్ ఆర్ ఆర్' సినిమా ఆస్కార్ అవార్డులకు నామినేట్ కావడమేగాక అవార్డు కూడా అందుకోవడంతో తెలుగు సినిమా ఖ్యాతి మరోసారి ఖండాంతరాలకు వ్యాపించింది. సంగీత దర్శకుడు కీరవాణి, గీతరచయిత చంద్రబోస్ ఆస్కార్ వేదికపై నిలుచుని పురస్కారం అందుకొంటుండగా ప్రతి తెలుగు హృదయమేగాక భారతీయులందరు కూడా ఎంతో ఆనందాన్ని పొందారు. ప్రపంచంలో అత్యున్నతమైన ఈ సినిమా పురస్కారాన్ని ముందు ముందు మరిన్ని భారతీయ చిత్రాలు ముఖ్యంగా మరిన్ని తెలుగు చిత్రాలు అందుకోవాలని ఆకాంక్షిద్దాం.

చెప్పదలచిన దానిని గురించి పూర్తిగా ఆలోచించు గాని, ఆలోచించిందంతా చెప్పకు. ఆలోచనలన్నీ నీవే అయినా, నీ మాటలన్నీ నీవిగా మిగలవు.



డెలాని

చిన్న చిన్న గౌరవమర్యాదలు, ఆదరాభిమానాలు సామాజిక జీవితంలో కనబరచడం ద్వారా మన స్వభావానికి నిండుదనం వస్తుంది.



కెల్లీ

## ప్రజావాక్కు



### వలంటీర్‌లకు ఎవరు జీతాలివ్వాలి?

రాష్ట్రంలో వలంటీర్ల అధికారిక విధులేంటని న్యాయస్థానం ప్రశ్నిస్తోంది. ముఖ్యమంత్రి ఇప్పటికే వారు ఉద్యోగులే కాదని స్పష్టంగా చెప్పారు. అయితే పలువురు మంత్రులు, అధికార పార్టీ శాసనసభ్యులు వలంటీర్లను అధికార పార్టీ కోసం పని చేయాలని సమావేశాలు పెట్టి మరీ ఆదేశిస్తున్నారు. వారు అధికార పార్టీ ప్రయోజనాల కోసమే నియమించబడ్డారు అనేది సుస్పష్టం.అలాగే నియమితులైన వలంటీర్లు అందరూ అధికార పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులే. మరి వారికి నెలనెలా వేతనాలు ప్రభుత్వం చెల్లించడమేమిటి? వారి వేతనాలు పార్టీ చెల్లించాలి కానీ ప్రభుత్వం కాదు కదా? రాష్ట్ర గవర్నర్ ఈ మేరకు ప్రభుత్వానికి స్పష్టంగా ఆదేశించాలి. ఇప్పటి వరకు చెల్లించిన మొత్తాన్ని అధికార పార్టీ నుంచి రాబట్టాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### టిఆర్టీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూపులు!

ఎనభైవేల ఉద్యోగాల్లో భాగంగా ఇప్పటికే వివిధ ఉద్యోగాలకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వడం నోటిఫికేషన్లు జారీ కావడం జరుగుతుంది.కానీ టెట్‌ముగిసి 10నెలలవుతున్నా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి టిఆర్టీ నోటిఫికేషన్ జారీకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడంవల్ల నాలుగు లక్షల మంది అభ్యర్థులు నిరాశలో ఉన్నారు. టీచర్ల పదోన్నతులు బదిలీల ప్రక్రియ హై కోర్టులో చిక్కువీడితే రాబోయే ఏప్రిల్, మే నెలలో ఈ ప్రక్రియ పూర్తి చేసినతర్వాత మళ్లీకొత్తగా టీచర్ల ఖాళీలు 9600నుండి 15వేల వరకు టీచర్‌పోస్టుల ఖాళీలవివరాలు వెల్లడి అవుతాయి. కొత్త ఖాళీలకు మే లేదాజూన్‌లో ఆర్థికశాఖ అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తే అప్పుడు టెట్ నిర్వహిస్తే జులై, ఆగస్టు తర్వాతనే టిఆర్టీ నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఎక్కువ ఉంది.మళ్లీటెట్అవసరం లేదనుకుంటేఉపాధ్యాయ ఖాళీలభర్తీకి టిఆర్టీ నోటిఫికేషన్ జూన్‌లో జారీ అయ్యే అవకాశం ఉంది.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో శాసనమండలి ఓటర్ల నమోదులో అనేక అక్రమాలు చోటుచేసుకోవడం,కొంతమంది అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ అభ్యర్థులకు అనుకూలంగా సమావేశాలు నిర్వహించడంపై వివిధ రాజకీయ పక్షాలు ఆధారాలతోసహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.ఎన్నికల సంఘం ఫిర్యాదులపై తక్షణం దర్యాప్తు జరిపి నిజానిజాలను నిగ్గు తేల్చాలి. తప్పులు జరిగితే చట్టప్రకారం క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకొని దోషులను కఠినంగా శిక్షించాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### పొలాల బీడు దేనికి సంకేతం?

రాష్ట్రంలో రబీ సాగు విస్తీర్ణం 10 లక్షల ఎకరాలు తగ్గిందన్న వార్త వ్యవసాయ రంగం దుస్థితికి అద్దంపడుతున్నది. వర్షాలు సమృద్ధిగా పడినా పొలాలు బీడు పెడుతున్నారంటే పాలకులు వాస్తవ పరిస్థితి మదింపు చేసుకోవాలి. మరోవైపు ఊళ్లకు ఊళ్లే బతుకుతెరువు కోసం వలస బాటపడుతున్నాయి.రుణాల ఊబిలో చిక్కుకున్న రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో కరవు మాటే లేదన్న ముఖ్యమంత్రికి ఈ నిజాలు తెలియవా? 70శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రంలో ఇలాంటి దౌర్భాగ్య స్థితిలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుంది. పాలకులు మోసపూరిత మాటలు కట్టిపెట్టి వ్యవసాయం లాభసాటి వృత్తిగా కొనసాగడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. రైతు సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి వారి సలహా, సూచనల మేరకు సత్వర నిర్ణయాలు తీసుకుని వ్యవసాయ రంగాన్ని గాడిన పెట్టాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బస్సులలో వికలాంగుల సీట్లు

తెలంగాణ రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులలో వికలాంగుల కోసం కేటాయించిన సీట్లలో వికలాంగులకు కూర్చునేఅవకాశం ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు.ఇతరులు ఆ సీట్లో కూర్చొని వికలాంగులకు సీటు ఇవ్వడం లేదు. వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైవర్, కండాక్టర్ తప్పనిసరిగావారికి కేటాయించిన సీట్లలో వారే కూర్చునే విధంగా చూడాలి. ఇతరులు కూర్చుంటే 500రూపాయల ఫైన్ వేసేవిధంగా ప్రభుత్వం నిబంధనలనురూపొందించాలి.వికలాంగులులేకపోతేవృద్ధులు, బాలింతలు,మహిళలు కూర్చునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### వినియోగదారులకు న్యాయం జరిగేనా?

వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 1986 ప్రకారం తమ అవసరార్థం వస్తువులు లేదా సేవలు కొనుగోలు చేసేవారు వినియోగదారులు. కొనుగోలుదారు అనుమతితో ఆ వస్తువులు, సేవలు వినియోగించుకునేవారు సైతం వినియోగదారులే. ఈ నిర్వచనం ప్రకారం మన అందరం ఏదో ఒకరకంగా వినియోగదారులమే. టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో నకిలీ వస్తువులు కూడా అధికమవుతున్నాయి. నకిలీ వస్తువులు, ఎమ్మార్పీ కన్నా అధికంగా విక్రయించడం లాంటి వాటిని అరికట్టేందుకు వినియోగదారుల సమాచార కేంద్రం కృషి నామమాత్రంగా ఉంటే న్యాయం ఎలా జరుగుతుంది.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మహిళా బిల్లుకు మోక్షమెప్పుడు?

*కేంద్రంలోని ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంకా బిల్లు ముందుకు కదలలేదు. ప్రస్తుతం లోక్‌సభలో 14 శాతం, రాజ్యసభలో 11శాతం మాత్రమే మహిళా సభ్యులు ఉన్నారు. దీనిని బట్టి మహిళా రిజర్వేషన్ బిల్లు అవశ్యకత తెలుసుకోవచ్చు. మహిళలకు రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలంటే 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందవలసి ఉంది. కేంద్రంలో పూర్తి స్థాయి మెజార్టీలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టంగా తీసుకురావాల్సిన అవసరం ఉంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలనే ఆలోచనకు మూలం గ్రామ పంచాయతీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన రాజ్యాంగ సవరణ.గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవుల్లో మూడింట ఒక వంతు (33 శాతం) మహిళలకు కేటాయిస్తూ 1993లో జరిగిన రాజ్యాంగ సవరణ ఈ బిల్లుకు మూలం.*

**డా.జొన్నకూటి ప్రమోద్‌కుమార్**

మూడు దశాబ్దాలుగా కేంద్రంలోని ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నాయి. రాజకీయ సామాజిక ఆర్థిక రంగాల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం లభించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందినప్పటికీ లోక్‌సభ ఆమోదం పొందలేదు. సోమవారం నుండి జరిగే రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి మహిళల రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉంది. 2014,2019 ఎన్నికల సమయంలో బిజెపి తన మేనిఫెస్టోలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు తెలిపి పార్లమెంటులో ఆమోదిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంకా బిల్లు ముందుకు కదలలేదు. ప్రస్తుతం లోక్‌సభలో 14 శాతం, రాజ్యసభలో 11శాతం మాత్రమే మహిళా సభ్యులు ఉన్నారు. దీనిని బట్టి మహిళా రిజర్వేషన్ బిల్లు అవశ్యకత తెలుసుకోవచ్చు. మహిళలకు రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలంటే 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందవలసి ఉంది. కేంద్రంలో పూర్తి స్థాయి మెజార్టీలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టంగా తీసుకురావాల్సిన అవసరం ఉంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలనే ఆలోచనకు మూలం గ్రామ పంచాయతీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన రాజ్యాంగ సవరణ.గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవుల్లో మూడింట ఒక వంతు (33 శాతం) మహిళలకు కేటాయిస్తూ 1993లో జరిగిన రాజ్యాంగ సవరణ ఈ బిల్లుకు మూలం. మహిళా రిజర్వేషన్ బిల్లును 1996 సెప్టెంబరు 12న అప్పటి ప్రధాన మంత్రి హెచ్‌డి దేవెగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మొదటిసారి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే ఇప్పటికీ ఇది చట్టరూపం దాల్చలేదు. లోక్‌సభ, శాసనసభ స్థానాల్లో 33శాతం స్థానాలను మహిళలకు కేటాయించాలని, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలని, వారి ప్రతిభాపాటవాలను దేశం కోసం, ప్రజల కోసం వినియోగించుకోవాలనే లక్ష్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. మూడు సార్వత్రిక ఎన్నికల్లో రొటేషన్ ప్రాతిపదికపై ఈ రిజర్వేషన్లను అమలు చేయవలసి ఉంటుంది. అంటే మూడు సార్వత్రిక ఎన్నికల్లో ఒకసారి మాత్రమే ఒక నియోజకవర్గాన్ని మహిళలకు కేటాయిస్తారు. మహిళా రిజర్వేషన్ బిల్లును 1996 సెప్టెంబరు 12న అప్పటి ప్రధాన మంత్రి హెచ్‌డి దేవగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మొదటిసారి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కానీ దీనికి ఆమోదం లభించలేదు. గీతాముఖర్జీ నేతృత్వంలోని సంయుక్త పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును నివేదించింది. ఈ



కమిటీ తన నివేదికను 1996 డిసెంబరు 9న లోక్‌సభకు సమర్పించింది. 1998 జులై 13న ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు అప్పటి న్యాయశాఖ మంత్రి ఎం తంబిదురై (ఎన్డీయే ప్రభుత్వం) సమాయత్తమవుతుండగా, ఆర్జేడి ఎంపి సురేంద్రప్రసాద్ యాదవ్ సభ వెల్‌లోకి వెళ్లి స్పీకర్ జిఎంసి బాలయోగి వద్దనున్న ఈ బిల్లు ప్రతులను లాక్కొని చింపేశారు. ఈ బిల్లును 1999లో ఎన్డీయే ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది.కానీ ఆమోదం లభించలేదు. 2002లో మరోసారి ప్రవేశపెట్టింది.దీనికి మద్దతిస్తామని కాంగ్రెస్, వామపక్షాలు హామీ ఇచ్చాయి. 2003లో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వం రెండుసార్లు ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఏకాభిప్రాయం కుదరక పోయినా ఈ బిల్లుకు ఆమోదం పొందాలనుకుంటున్నామని బిజెపి అప్పట్లో ప్రకటించింది. అదే సంవత్సరం మే నెలలో ప్రతిపక్ష ఎంపిలు లోక్‌సభ వెల్‌లోకి దూసుకెళ్లి, ఈ బిల్లును ప్రస్తుత రూపంలో అనుమతించబోమని స్పష్టం చేశారు. 2004లో లోక్‌సభ ఎన్నికలకు కాస్త ముందు వాజ్‌పేయి మాట్లాడుతూ ఈ బిల్లు నిలిచిపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో యూపిఏ కనీస ఉమ్మడి కార్యక్రమంలో ఈ బిల్లు గురించి ప్రస్తావించారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే లోక్‌సభ, శాసనసభల్లో మూడింట ఒక వంతు స్థానాలను మహిళలకు కేటాయిస్తూ చట్టం చేసేందుకు నాయకత్వం వహిస్తామని తెలిపింది. 2005లో బిజెపి ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అయితే మహిళలకు కోటాలో కోటా కులం ప్రాతిపదికపై ఉండాలని బిజెపి నేతలు కొందరు డిమాండ్ చేశారు. ఈ బిల్లుకు కాలదోషం పట్టకూడదనే ఉద్దేశంతో 2008లో రాజ్యసభలో ప్రవేశపెట్టారు. రాజ్యాంగం (నూట ఎనిమిదవ సవరణ) బిల్లు, 2008 లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు రిజర్వ్ చేయాలని కోరింది.ఈ బిల్లులోని అంశాలు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వు చేయబడిన మొత్తం సీట్లలో మూడింట ఒకవంతు ఆ సమూహాల మహిళలకు లోక్‌సభ, శాసనసభలలో రిజర్వు చేయబడుతుంది. రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలోని వివిధ నియోజకవర్గాలకు రొటేషన్ ద్వారా రిజర్వ్డు సీట్లను కేటాయించవచ్చు. ఈ సవరణ చట్టం ప్రారంభమైన 15 సంవత్సరాల తర్వాత మహిళలకు సీట్ల రిజర్వేషన్లు నిలిచిపోతాయి. 2010 మార్చి 9న ఈ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సమాజ్‌వాది పార్టీ, లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడి ఈ బిల్లును గట్టిగా వ్యతిరేకించాయి.వెనుకబడిన కులాలకు చెందిన మహిళలకు మహిళా రిజర్వేషన్లలో ప్రత్యేక రిజర్వేషన్లు ఉండాలని ఈ పార్టీలు పట్టుబట్టాయి. ఈ బిల్లుకు మోక్షం కలగాలంటే లోక్‌సభ కూడా ఆమోదించవలసి ఉంది. లోక్‌సభలో ఆధిక్యత గల పార్టీ ప్రస్తుత అధికార బిజెపి దీనిని ఆమోదించే విధంగా పరిస్థితులను చక్కదిద్దగలుగుతుంది.ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా తల్చుకుంటే మహిళా రిజర్వేషన్ల బిల్లును కూడా ఆమోదింపచేసి, ప్రజాదరణను సొంతం చేసుకోగలుగుతారు. ●

# యువతపై చెడు ప్రభావాన్ని చూపుతున్న మొబైల్‌ఫోన్లు!

**కోట దామోదర్**

మానవ మేధస్సును ఉపయోగించి ఎప్పటికప్పుడు అనేక కొత్త యంత్రాలు, సాంకేతికతలు ఆవిష్కరింపబడుతున్నప్పటికీ అవి మనిషిపై మంచి, చెడు ప్రభావాలను చూపడం సహజమే. నేడు మనిషి కనిపెట్టిన సాంకేతిక సాధనాల్లో ఒకటైన మొబైల్ ఫోన్ మానవాళికి ఒక పక్క విలువైన సమాచారాన్ని అందచేస్తున్నప్పటికీ మరో పక్క యువత విలువైన సమయాన్ని వృధా చేస్తోందని, వారిపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోజుల్లో ఇంటర్నెట్ వల్ల ఎన్ని లాభాలో అన్ని నష్టాలు కూడా ఉన్నాయని అందరు అనుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ లాభ, నష్టాలు అనేవి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మనం ఉపయోగించే పద్ధతిపై ఆధారపడి ఉంటుందన్న విషయం మాత్రం సుస్పష్టం. మొబైల్ ప్రధాన లక్ష్యాలు దూరంగా ఉన్న వారి సమాచారం తెలుసుకొనుటకు, వైద్యం, విద్య, బ్యాంకింగ్ సేవలు, రైలు, రవాణా సేవల సమాచారాన్ని అందించడంతో పాటు సందేశాలు పంపడం, సంగీతం వినడం, సినిమాలు చూడడం, చరిత్ర తెలుసుకోవడం, లాంటి చాలా ప్రయోజనాలు ఉన్నాయనేది అందరికి తెలిసిందే. ఈ మధ్యకాలంలో మొబైల్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయిందని ఓ సర్వే వెల్లడించింది. నవంబరు 2022 సర్వే గణాంకాల ప్రకారం ప్రపంచ జనాభా 8 బిలియన్లు. అందులో 5.44 బిలియన్ మొబైల్స్ ఉపయోగిస్తున్నారు. ఈ ఆధునిక ప్రపంచంలో ఇది ప్రతి ఒక్కరికీ నిత్యావసర వస్తువుగా మారింది, మొబైల్ లేకుండా జీవించలేం అనే స్థాయికి చేరుకుంది. నేటి తరం వారు మాత్రం మొబైల్స్‌కి బానిసై నిద్ర లేచినప్పటి నుండి పడుకునే దాకా గంటల తరబడి అవసరం లేని విషయాల కోసం అమూల్యమైన సమయాన్ని వృధా చేస్తూ, పనికిరాని విషయాల మీద పట్టు సంపాదించి అవసరం లేని తగాదాలలో తలదూర్చి, పనికొచ్చే విషయాలను పక్కనపెట్టి తమ బంగారు భవిష్యత్తు కోసం ఆలోచన చేయకుండా మొబైల్స్‌తో కాలక్షేపం చేస్తున్నారు. మొబైల్ ఇప్పుడు కౌమారదశలో ఉన్న వారి దైనందిన జీవితంలో అంతర్భాగంగా ఉంది. మొబైల్ యువతపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు చెబుతున్నప్పటికీ కొంత మంది యువత మొబైల్ ఆధారంగా విద్యార్థులకు తెలియని విషయాలను తెలుసుకోవడానికి ఒక అభ్యాస సాధనంగా ఉపయోగపడుతుందని నిరూపిస్తున్నారు. మొబైల్ ఫోన్ల ద్వారా ఆన్‌లైన్‌లో ప్రశ్నను శోధించడం, ఆన్‌లైన్‌లో వార్తలపై సమాచారాన్ని పొందడం, ఆన్‌లైన్‌లో విద్య వీడియోలను చూడటం వంటివి చేస్తున్నారు. మొబైల్‌ఫోన్‌లతో అభ్యాసన శైలి ప్రభావాన్ని పెంచడమే కాకుండా టీనేజ్ వారికి సులభంగా అధ్యయనం చేయడంలో కూడా ఇది సహాయపడుతుంది. కరోనా సమయంలో విద్య, ఉపాధి కల్పనలో అనేక మార్పులు వచ్చిన సంగతి అందరికి తెలిసిందే. ఇంటర్నెట్, మొబైల్ సేవలు విద్యార్థులకు ఇంటి నుండి చదువుకునే అవకాశాన్ని అందించాయి. ఉద్యోగులు కూడా కరోనా నుండి బయటపడటానికి ఇంటి నుండి పనిచేశారు. కంప్యూటర్, మొబైల్, కాలిక్యులేటర్ ఆవిష్కరణకు ముందు పిల్లలపై ఎలాంటి సాంకేతిక పరిజ్ఞాన ప్రభావం లేదు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన గణిత లెక్కలు ఎలాంటి ఆధారం లేకుండా అవలీలగా చేసేవారు. కానీ కాలక్రమేణా కంప్యూటర్, మొబైల్, కాలిక్యులేటర్ రాకతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి లోపంతోపాటు బద్ధకస్తులుగా తయారవుతున్నారు. అంతేకాకుండా మొబైల్ ఆవిష్కరణకు ముందు పిల్లలు, యువకులు ఇతరుల కంటే ఎక్కువ సృజనాత్మకతను కలిగి ఉండేవారు. అలాంటిది మొబైల్ వచ్చాక సృజనాత్మకతను కోల్పోతున్నారు. ఈవిషయాన్నీ తాజాగా అధ్యయనం చేసిన పరిశోధకులు వెల్లడించారు. మొబైల్ విడుదల చేసే రేడియేషన్ గుండెను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ సేపు మాట్లాడటం వల్ల వినికిడి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, చెవి, ముక్కు, గొంతు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా మొబైల్ ఫోన్లు వాడడం వల్ల మెదడుపై ప్రభావం చూపుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా ఈ మధ్య ఫుడ్‌కి సంబంధించిన అప్లికేషన్స్ రావడం వల్ల చాలామంది బయట నుండి ఫుడ్‌ఆర్డర్స్ చేస్తూ ఇంట్లో వంటికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అందువల్ల అనారోగ్యాలకు గురవుతున్నారు. ఆరోజుల్లో టెక్నాలజీ లేదు కాబట్టి చుటుపక్కల వాళ్లు చెప్పేవే వార్తలు అనుకునేవారు. కానీ నేడు ఇంటర్నెట్ ప్రపంచంలో మానవ సంబంధాలన్నీ స్మార్ట్‌ఫోన్‌తోనే కాలం గడుపుతున్నాయి. గ్రామాల్లో కూడా వీధుల్లో కూర్చుని మాట్లాడుకునే వారు కరవయ్యారు. దీంతో పెద్దవాళ్లు కూడా సాయంత్రం అయితే చాలు టీవీల ముందు,లేదా ఫోన్ పట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్స్‌తో సమయం వృధా చేసుకుకుంటూ మానవ సంబంధాలను దూరం చేసుకుంటున్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను సోషల్‌మీడియా నుండి దూరంగా ఉంచాలి. వారిని సరైన మార్గంలో ఉంచడానికి సోషల్ మీడియా, మొబైల్ గేమ్స్ కాకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి. తద్వారా భావోద్వేగ సమతుల్యతను కాపాడుకుంటూ ఉన్న శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంది. ●

# పెరుగుతున్న ధరలను నియంత్రించలేరా?

**బొల్లిముంత సాంబశివరావు**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ, ఆర్థిక విధానాల ఫలితంగా దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతూ ఉన్నాయి. పెరుగుతున్న ధరలు, పేద, సామాన్య ప్రజల జీవితాలను కల్లోలభరితం చేస్తున్నాయి. గత మూడు సంవత్సరాల వ్యవధిలో కుటుంబ ఖర్చురెట్టింపుపైగా పెరిగాయి. దేశంలో ఏర్పడిన ద్రవ్యోల్బణం, నిత్యావసర ఆహార పంటల ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించలేకపోవడం, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం, ఆహార పంటలపై కార్పొరేట్ సంస్థల ఆధిపత్యం, బడా వ్యాపారుల లాభార్జన ధరల పెరుగుదలకు కారణంగా ఉన్నాయి. గత మూడు సంవత్సరాల కాలంలో ఆహార వస్తువుల ధరల పెరుగుదల ఈ విధంగా ఉంది. బియ్యం 2020లో కిలో 40 రూపాయలుంటే నేడు 55 నుంచి 60 రూపాయలకు పెరిగింది. జనవరి 2023లో సన్నబియ్యం ధర క్వింటాల్‌కు వెయ్యి రూపాయలు పెరిగింది. చింతపండు ధర విపరీతంగా పెరిగింది. అటవీ గిరిజనులకు చింతపండు వారి ఆదాయంలో కీలకమైన పంట. ప్రధానంగా గిరిజనుల నుంచి, గిరిజన కార్పొరేషన్ చింతపండును సేకరిస్తుంది. గిరిజనులకు ఎప్పుడు గిరిజన కార్పొరేషన్ న్యాయమైన ధర ఇవ్వలేదు. అదొక దోపిడీ దారుగా మారింది. న్యాయమైన ధర కోసం గిరిజనులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. 2020లో గిరిజనుల దగ్గర గింజ చింతపండు 32 రూపాయలకు కొనుగోలు చేసింది. మైదాన ప్రాంత వ్యాపారులు మాత్రం 45 రూపాయల దాకా కొనుగోలు చేశారు. దీన్ని గమనిస్తే గిరిజన కార్పొరేషన్ దోపిడీ ఏవిధంగా ఉందో తెలుస్తుంది. చాలా సందర్భాల్లో గిరిజన కార్పొరేషన్, వ్యాపారులు అతి తక్కువ ధర ఇస్తున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం 140 రూపాయలుగా ఉన్న చింతపండు నేడు కిరాణ షాపుల్లో 260 రూపాయలుగా ఉంది. కిలో 30 రూపాయలుగా ఉన్న గోధుమలు నేడు 40పైగా ఉంది. కందిపప్పు 150 నుంచి రూ.170చేరింది. పాలు మూడు సంవత్సరాల క్రితం లీటరు 60 రూపాయలైతే నేడు 70కి చేరింది. వంటగ్యాస్ సిలెండర్ ధర గత నాలుగేళ్లలో 56 శాతం పెరిగింది. 2019లో సిలిండర్ ధర 706.50 రూపాయలుగా ఉంటే నేడు రూ.1150కి పెరిగింది. గ్యాస్ ధర నిరంతరం పెరుగుతూ ఉంటే, అదేవిధంగా గ్యాస్‌పై ఇస్తున్న సబ్సిడీ తగ్గుతూ వస్తున్నది. 2018-19లో గ్యాస్‌పై 37,209 కోట్లు సబ్సిడీ ఇస్తే 2019-20 ఆర్థిక సంవత్సరంలో 24,172 కోట్లకు తగ్గింది. 2020-21లో 11,896 కోట్లకు, 2021-22లో 1,811 కోట్లకు సబ్సిడీ తగ్గిపోయింది. దీన్ని గమనిస్తే పేదలకు ఇచ్చే సబ్సిడీలను కేంద్ర ప్రభుత్వం మంగళం పాడుతుండటం వెల్లడవుతుంది. 2023లో అత్యధికంగా గ్యాస్ ధరలను పెంచుతామని కంపెనీలు ప్రకటించాయి. ఇది సామాన్యులకు మరింత భారంగా మారుతుంది. చమురు కంపెనీలకు భారీ లాభాలను చేకూరుతాయి. దేశంలో గ్యాస్ ధరలను ప్రతినెల మొదటి తేదీన ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు కంపెనీలు మార్పులు చేస్తాయి. దాని ఆధారంగా వాటి షేర్లధరలు నిర్ణయించబడతాయి. అనేక కంపెనీల షేర్ల ధరలు నేడు పెరిగాయి. కంపెనీలు లాభపడి షేర్లధరలు పెరిగినప్పుడు వంట గ్యాస్ ధర



ప్రభుత్వం పెంచాల్సిన అవసరం లేదు. పెట్రోల్ లీటర్ ధర 2020లో 75 నుండి 80 రూపాయలుంటే నేడు 120చేరింది. ముమ్ముందు దాని పెరుగుదల భయం గొలుపుతున్నది. 2022 సంవత్సరం ఏప్రిల్ 12 కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 2021 మార్చినెలతో పోలిస్తే 2022 మార్చి నాటికి ఆహార ధరల పెరుగుదల రెట్టింపు అయింది. ద్రవ్యోల్బణం 2021 మార్చి నాటికి 3.94 శాతం పెరిగింది. అది 2022లో 8.04 శాతానికి పెరిగింది. ఇదే విధంగా ధరల సూచిక 4.81 నుండి 7.66 శాతానికి పెరిగింది. 2022లో 8.4 శాతంగా ఉంది. దేశం మొత్తం మీద ఆహార ద్రవ్యోల్బణం ఏడాది కాలంలో 4.87 శాతం నుంచి 7.68 శాతానికి, ధరల సూచిక గత 17 నెలల్లో గరిష్టంగా 6.95 శాతం పెరిగింది. గ్రామాల్లోని ప్రజలు 2022లో ఇన్ఫ్లేషన్ వలన (ధరల పెరుగుదల) ముఖ్యంగా ఆహార ధరల పెరుగుదల ఏప్రిల్‌లో 8.04 శాతానికి చేరింది. 2021 మార్చిలో ఇది 3.94 ఉంది. కన్స్యూమర్ ఫుడ్‌సప్లయ్ ఇండెక్స్ (సిఎఫ్‌పిఐ) ఆధారంగా లెక్కించిన ఆహార ధరల ఇన్ పెరుగుదల 2022 ఫిబ్రవరిలో 5.8 శాతం రికార్డు అయిందని నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీసు (ఎన్‌ఎస్‌ఒ) ప్రకటించింది. వంట నూనెలు, కూరగాయలు, తృణధాన్యాలు, పాలు, మాంసం, చేపలు వంటి వాటి ధరలు పెరగడం అందుకు కారణంగా చెబుతున్నారు. ఆహార ధాన్యాలు అవసరాలకు మించి ఉత్పత్తి జరుగుతున్నప్పుడు ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. గోధుమల ఎగుమతులపై ఎందుకు నిషేధం ఉంది. 70వేల కోట్లతో ప్రతి సంవత్సరం వంటనూనెలు ఎందుకు దిగుమతి చేసుకుంటున్నాం. నూనె ధరలను విదేశీ కంపెనీలు నిర్ణయిస్తాయి. నూనెల దిగుమతులపై విధించిన పన్నుల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి యేటా 35వేల కోట్ల ఆదాయం సమకూరుతున్నది. ఈ పన్నులు రద్దు చేస్తే దిగుమతి ఖర్చులు తగ్గి వాటి ధరలు తగ్గుతాయి కదా! ధరలు తగ్గడం కన్నా పన్నుల ద్వారా వచ్చే ఆదాయమే కేంద్ర ప్రభుత్వం ముఖ్యమని అనుకుంటున్నదా! దీన్ని గమనిస్తే ధరలు పెరగడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమే కదా. ధరలు పెరుగుదల వలన ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి అవసరాలను తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా సరుకులు పూర్తిగా అమ్ముడుగాక పోవడంతో పారిశ్రామికవేత్తలు ఉత్పత్తులు తగ్గించడం కోసం, ఆ మేరకు కార్మికులను తొలగిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు దాన్నుండి బయటపడేందుకు కార్మికుల సంఖ్యను తగ్గించడమే పారిశ్రామికవేత్తల విధానంగా ఉందేగాని అందుకు కారణమైన విధానాలను వ్యతిరేకించడం లేదు. ధరల పెరుగుదలకు బడా పెట్టుబడిదారులు కూడా కారణం కాబట్టి జాతీయ స్వభావం కలిగిన పెట్టుబడిదారులు,వారి మనుగడ కోసమైనా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ముందుకు రావాలి. ధరల పెరుగుదల ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. నిరుద్యోగం పెరుగుతూ ఉన్నది. 2022 మార్చిలో 7.28 ఉన్నది ఏప్రిల్- జూన్‌లో 12.6 శాతం పెరిగింది. 2004-06 నుంచి 2011-12 వరకు క్యాజువల్, రెగ్యులర్ కార్మికుల వేతనాల పెరుగుదల 5.2 శాతంగా ఉంటే 2018-19 నాటికి 1.05శాతానికి తగ్గింది. 2022 సంవత్సరం జనవరిలో ఉపాధి పొందుతున్న 15ఏళ్లకు పైబడిన వారి శాతం 43.1శాతం నుంచి 40.9 శాతం తగ్గింది.ఆహార ధాన్యాల కొరతకు, ధరల పెరుగుదలకు పాలకులు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలే కారణం. దేశవాళీ నూనె గింజల పంటలకు ప్రభుత్వ ప్రోత్సాహం లభించకపోవడం, వాటికి న్యాయమైన ధరలు లభించకపోవడం వలన నష్టపోతున్న రైతాంగం ఆ పంటల నుంచి వైదొలగడం ప్రారంభమై సాగు విస్తీర్ణం తగ్గతూ, ఉత్పత్తి తగ్గుతున్నది. పాలకులు నూనె గింజల పంటలకు చేయూతనిచ్చి న్యాయమైన ధరలు కల్పిస్తే నూనె ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి దిగుమతులను పరిమితం చేయగలుగుతారు. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయగలుగుతారు. ●

# టెన్త్ పరీక్షల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

**-అధికారులకు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆదేశం**

**గుంటూరు, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లాలో పదోతరగతి పరీక్షలకు నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు సంబంధిత అధికారులతో




**పదోతరగతి నిర్వహణపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

సోమవారం కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు..ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పరీక్ష కేంద్రంలో ఫ్యాన్లు, విద్యుత్, మంచి నీరు, ఫర్నిచర్ సౌకర్యాలను కలిగిఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సంబంధిత వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు.. పరీక్ష కేంద్రం వద్ద 144సెక్షన్ అమలు చేయాలని సూచించారు. అలాగే జిరాక్స్ సెంటర్లను పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షల సమయంలో మూసివేయించాలని సూచించారు.. విద్యార్థులు పరీక్షలు రాయటానికి అనువైన సమయాల్లో ఆర్టీసీ బస్సులను నడపాలని అధికారులకు ఆదేశించారు.. మండలస్థాయి అధికారులను వారి మండలంలోని పరీక్ష కేంద్రాలను ముందుగానే సందర్శించి ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. పరీక్ష సిబ్బందిని ముందుగానే నియమించుకోవాలని, ఎక్కడా ఎటువంటి కొరత లేకుండా చూసుకోవాలని తెలిపారు.. చివరగా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో డిఇఒ పి.శైలజ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగోడి విజయం... నాటునాటు పాట కి అస్కార్ అవార్డు

**గుంటూరు కల్చరల్, మార్చి 13, ప్రభాతవార్త :** నాటు నాటుపాట చరిత్ర తిరగరాసిందని,తెలుగోడి హృదయం ఉప్పొంగెలా చేసిందని,ఈ విజయం అసాధారణ మైందని భారతీయులందరికీ గర్వకారణమని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు హర్షం వెలిబుచా ్చరు.అవగాహన కార్యాలయంలో తెలుగు పాటల చరిత్రలో అపురూపమైన విజయం అంటూ హర్షం వ్యక్తం చేస్తూ గాయనీ గాయకులు మిఠాయిలు పంచుకున్నారు.గాయకుడు



డి.టి.సాయిబాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ కలనెరవేరిందని,నాటు నాటు సరిక్రొత్త చరిత్ర సృష్టించిందని ప్రపంచ చరిత్రలోనే అతు ్యన్నత పురస్కారం ఆస్కార్ మనతెలుగు సినీ పాటకు తలొంచిందని అన్నారు.గాయనీ గాయకులు రాజశేఖర్,రతా ్నజీ,అశోక్,శివరామయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భూ రికార్డుల స్వచ్చీకరణ వేగవంతం చేయాలి

**- తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్**

**పొన్నూరు, మార్చి 13,ప్రభాతవార్త:**
భూ రికార్డుల స్వచ్చీకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్



కేదార్‌నాథ్ విఆర్వోలను ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన విఆర్వోల సమావేశంలో పలు సూచనలు చేశారు. త్వరలో భూముల రీ సర్వే ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో భూ రికార్డుల స్వచ్ఛీకణ పక్కాగా ఉండాలన్నారు. ప్రతి విఆర్వో ఫీల్డ్ మీదుకు వెళ్ళి రికార్డులను, సంబంధిత భూములను పరిశీలించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా సచివాలయాల ద్వారా వచ్చే వివిధ రకాల అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించే విధంగా విఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోలేని విఆర్వోలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామాల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టే విషయంలో లబ్దిదారులను చైతన్యపరచాలని, వేగవంతంగా నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. ప్రతి నిత్యం ప్రగతిని తహశీల్దార్ కార్యాలయంలో సంబందిత అధికారులకు నివేదించాలన్నారు. కొంత మంది విఆర్వోలు సక్రమంగా స్పందించడం లేదనే విమర్శలు ప్రజల వద్ద నుంచి తనకు ఫిర్యాదులు వస్తున్నాయని, జాగ్రత్తగా విధులు నిర్వహించాలని హెచ్చరించారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ నేలబొట్ల వాసు, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ, విఆర్వోలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సమాజ బాధ్యతలు నేర్పాలి

**గుంటూరు విద్య, మార్చి 13, ప్రభాతవాంగ్త :** విలువలతో కూడిన విద్యతో విద్యార్థుల్లో సమగ్ర వికాసం కలుగుతుందని ఎమ్మెల్సీ లేళ్ళ అపి ్పరెడ్డి అన్నారు.జేకేసి కళాశాల రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పీ పబ్లిక్ స్కూల్ 39వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు విద్యాబోధనతో పాటు విద్యార్థులకు నైతిక విలువలను,సమాజంపై బాధ్యతను నేరి ్పంచాలని సూచించారు. పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యతోపాటు సృజనాత్మకత నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలతో విద్యార్థులు ప్రతిభావంతులుగా ఎదుగుతారన్నారు.పాఠశాల కరసా ్పండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతికి పాఠశాల్లో ఏడాది పొడవునా చేపడుతున్న కార్యక్రమాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు.విద్యాసంవత్సరంలో పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.రధనీచౌదరి,పాఠశాల వ్యవస్థాపకుడు డాకర్ కె.బసవ పున్నయ్య,ఏఓ కె.వెంకట్రావు,ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రుగు పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస ్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# బీసీలు సమాజానికి వెన్నెముకలు

**-ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి,మేయర్ కావటి మనోహర్ నాయుడు**

**గుంటూరు కలెక్టరేట్,మార్చి 13, ప్రభాతవార్త :**
దేశ చరిత్రలోనే బలహీన వర్గాలను బలమైన వర్గాలుగా తీర్చిదిద్ది వారే సమాజానికి వెన్నెముక అని చాటి చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస జగన్మోహనరెడ్డి అని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి కొనియాడారు.బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు,అఖిల భారత వడ్డేర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లపు మహేష్‌బాబు తన పుట్టినరోజు సందర్భంగా బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే లేళ్ళ అప్పిరెడ్డిని కలసి ఆయన ఆశీస్సులు అందుకున్నారు.
ఈ సందర్భంగా నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు ఇతరనేతలతో కలసి కేక్ కట్ చేశారు.అనంతరం ఎమ్మెల్సీ లేళ్ళ మాట్లాడుతూ,బిసిలను అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేలా చేయడమే సీఎం జగన్ లక్ష్మమని ప్రకటించారు.అందులో భాగంగానే మహేష్ లాంటి బీసి యువకులకు పలు నామినేటెడ్ పోస్టులను కట్టబెడుతున్నట్లు వెల్లడించారు.పల్లపు మహేష్ బాబు వంటి యువత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచనలను అర్థం చేసుకొని రాజకీయంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చా ్చరు.మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ బిసిలను కేవలం ఓటు బ్యాంకుగా చూసిన వ్యక్తి చంద్రబాబు అని ఆరోపించారు.విద్య,వైద్యం పరంగా బీసీలకే కాదు ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు భద్రత కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

# విజయవాడ వార్త

# స్పందన...కు 60 ఫిర్యాదులు

**వికలాంగులు,వృద్ధుల వద్దకు వెళ్ళి నేరుగా సమస్యలు తెలుసుకున్న వైనం**



**విజయవాడ క్రైం,మార్చి 13,ప్రభాతవార్త** సోమవారం విజయవాడ పోలీస్ కమీషనరేట్‌లో సిపి క్రాంతి రాణా టాటా ప్రజల నుండి 60 ఫిర్యాదులను స్వీకరించారు. నడవలేని వికలాంగులు,వృద్ధుల వద్దకు ఆయనే స్వయంగా వెళ్ళి వారి సమస్యలనడిగి తెలుసుకున్నారు.సోమవారం ఆయన స్వీకరించిన ఫిర్యాదుల్లో భార్యాభర్తలు,కుటుంబ కలహాలకు సంబంధించి-10,సివిల్ వివాదాలకు సంబంధించి-7,వివిధ మోసాలకు సంబంధించి-4,ఇంటి అద్దె విషయం గురించి-2, త్వరితగతిన పరిష్కరించాల్సినవి-1,సైబర్ నేరాలకు సంబంధించి-1,ఇతర చిన్న చిన్న వివాదాలు,సమస్యలు,సంఘటనలకు సంబంధించి-25 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిని సత్వరమే పరిష్కరించాలని జూం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# ఐకానిక్ పార్కులో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలి

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 13,ప్రభాతవార్త**
ఎక్సెల్ ప్లాంట్‌కు ఎదరుగా అభివృద్ధి చేస్తున్న ఐకానిక్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను



త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా సోమవారం ఆయన సింగ్‌నగర్,ఎక్సెల్ ప్లాంట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్లాంట్ ఆవరణలో మిగిలిపోయిన సిసి రోడ్లను వేయాలని, కాల్-ఆన్ ఇండస్ట్రీస వారి నిర్వహణలో ఉన్న టోల్‌గేటు మాదిరిగా ఏర్పాటు చేసిన చెత్త వేయింగ్ బ్రిడ్జి పనితీరును పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ప్లా ంట్‌లో రోజుకు ఎన్ని చెత్త వాహనాలు వస్తున్నాయో వివరాలడిగి తెలుసుకొని,కంప్యూటర్ రూంని పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ప్లాంట్‌లో వాహనాలు పార్కింగ్ చేసే ప్రాదేశంలో కొంత మేర చెత్త ఉండటం గమనించి పూర్తి స్థాయిలో చెత్తను తొలగించి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ప్లాంట్ ఆవరణలో ప్రవేశ ద్వారం నుండి వేబ్రిడ్జి వరకు వేసిన బిటి రోడ్ల పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర (ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి,ఎఇ సత్యన్నారాయణరావు,శానిటరీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పందనలో 16 అర్జీల స్వీకరణ

**అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్న మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 13,ప్రభాతవార్త**
సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి,కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు ప్రజల నుండి 16 అర్జీలను స్వీకరించారు. వీటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నిర్వహించిన




స్పందనలో పట్టణ ప్రణాళిక-7,ఇంజనీరింగ్-7,యుసిడి-1,రెవిన్యూ-1 అర్జీలను స్వీకరించారు. సర్కిల్-2లో పట్టణ ప్రణాళిక-1,ఇంజనీరింగ్-1లను స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్(జనరల్) యం.శ్యామల,అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి,చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి,ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి)శకుంతల,డిప్యూటీ కమీషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి,జాయింట్ డైరెక్టర్ (అమృత్) డాక్టర్ కెబిఎస్ఎస్ లత,సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,ఏడిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నిదానముల నేత్ర దానమె మిన్న

**పొన్నూరు, మార్చి 13,ప్రభాతవార్త:** అన్నిదానముల కన్న అన్నదానమె మిన్న అని ప్రతి ఒక్కరూ గుర్తించాలని, ఆకలితో వున్నవారికి పట్టెడన్నం పెట్టి ఆదుకోవాలని వాసవిక్లబ్ అధ్యక్షుడు ఎవిఎం రూపేష్ అన్నారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా అన్నప్రసాద వితరణ జరుగుతుంది. సోమవారానికి 50వ రోజుకు చేరింది. దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పేదలను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ కార్యదర్శి పొట్టి వెంకటేశ్వరరావు, వైస్ గవర్నర్ కొణిజేటి సుధీర్, తాటికొండ సుధీర్, కొత్తూరి శ్రీనివాసరావు, దోరడ్ల వెంకటేష్, యం.కాళీ, ఆలపాటి సుజన్ తదితరులు పాల్గొన్నారు.

# 18న సిఎం జగన్ తిరువూరు రాక..

**ఎ కొండూరు, మార్చి 13, ప్రభాతవార్త :**
ఎన్‌టిఆర్ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గమైన తిరువూరుకు ఏపి స్టేట్ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 18న జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమానికి విచ్చేస్తున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి 'సోమవారం' ప్రెస్‌మీట్‌లో తెలిపారు. తిరువూరు పట్టణంలో అయ్యప్పస్వామి గుడి పక్కన బహిరంగ సభాస్థలి, పార్కింగ్ ఏర్పాట్లను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే రక్షణనిధి సోమవారం పరిశీలించారు.

# స్పందనలో 3 భూమి సర్వే అర్జీలు

**.. మండల తహశీల్దార్ చాట్ల వెల్లడి**

**ఎ కొండూరు, మార్చి 13, ప్రభాతవార్త :**
ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో 3 భూమి సర్వేలకు సంబంధించిన అర్జీలు వచ్చాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తహశీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ వినియోగదారులపై విద్యుత్ విజిలెన్స్ శాఖల దాడులు

**ఎ కొండూరు, మార్చి 13, ప్రభాతవార్త :**
ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం విజిలెన్స్ దాడులు నిర్వహించారు. మండలంలోని గృహ వినియోగ దారులపై, వాణిజ్య సముదాయాలపై



విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు జరిపి అక్రమ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వినియోగదారులను గుర్తించారు. ఈ దాడుల్లో నూజివీడు ఈఈ డి.కృష్ణానాయక్, విజిలెన్స్ ఈఈ కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు 46 బృందాలుగా ఏర్పడి 2370 గృహ వినియోగదారుల సర్వీసులు, 226 వాణిజ్య సముదాయాల సర్వీసులను తనిఖీ చేశారు. వాటిలో 118 సర్వీసులకు అదనపు లోడు, 245 కె.డబ్లు మొత్తానికి రూ.3లక్షల 32వేల 600 జరిమానా విధించారు. ఇద్దరు వినియోగదారులు మీటర్లు ఉన్నప్పటికి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతుండడంతో వారిని గుర్తించి రూ.10వేలు జరిమానా విధించారు. మరో 8 మంది వినియోగదారులు మీటర్ లేకుండా డైరెక్ట్‌గా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్లు గుర్తించి రూ.41వేలు జరిమానా విధించారు. అనుమతించిన క్యాటగిరి కాకుండా వేరే క్యాటగిరి వాడుతున్న ముగ్గురు వినియోగదారులపై రూ.7వేలు జరిమానా విధించారు. ఈ శాఖ విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడుల పట్ల పలువురు గృహ విద్యుత్, వాణిజ్య సముదాయాల విద్యుత్ అక్రమ వాడకం, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వినియోగదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఈ దాడుల్లో కంభంపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు ఇవ్వని కళాశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**గుంటూరు విద్య, మార్చి 13, ప్రభాతవార్త :**
రెండురోజుల్లో విద్యార్థులకు ప్రభుత్వ పరీక్షలు ఉండగా విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వకపోవడం పై ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్త ంగా ఉన్న ప్రవేట్,కార్పొరేట్ కళాశాలల వారు పూర్తి ఫీజు చెల్లిస్తేనే హాల్ టిక్కెట్లు ఇస్తామని విద్యార్థులను,వారి తల్లిదండ్రులను బెదిరిస్తున్నా ్నరని వారు అన్నారు.తల్లిదండ్రులు యాజమాన్యం దగ్గరకు వెళ్ళి బకాయి ఫీజు చెల్లించడానికి సమయం ఇవ్వాలని కోరినా కూడా మానవత్వం లేకుండా ప్రవరి ్తస్తున్నారని వాపోయారు.ఈ కళాశాలల చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తున్నారని,ఒక పక్క ప్రభుత్వం ఫీజుల బకాయి విషయంలో హాల్ టిక్కెట్లు అపొద్దని చెప్పినా కూడా ఈ ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలల వారు పాటించట్లేదని అన్నారు.మంగళవారం ఉదయం లోపల విద్యార్థులకు హాల్ టిక్కెట్లు అందించకపోతే కళాశాలల బయటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.జిల్లా ఆర్ఐఓ అధికారి సునీత ను కలసి సమస్యను వారిదృష్టికి తీసుకెళ్ళి మెమోరాండం ఇచ్చారని,ఆర్ఐఓ కూడా సానుకూలంగా స్పందించి విద్యార్థులకు న్యాయం చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారని నాసర్ జీ తెలిపారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు జ్ఞానదీప్,సాయి,కార్తిక్,అజయ్,అలెగ్జాండర్,ప్రవీణ్ పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

**గుంటూరు విద్య, మార్చి 13, ప్రభాతవార్త :**
యాక్సిడెంట్ జరిగి గుంటూరు ప్రభుత్వ హాస్పటల్లో చికిత ్స అందక మృతిచెందిన బిళ్ళ బాలరాజు మృతి కేవలం వైద్యుల నిర్లక్ష్యమేనని బంధువులు విమరి ్శస్తున్నట్లు భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షుడు పాగళ్ళ ప్రకాష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పలు సందర్భాల్లో వైద్యానికి నోచుకోక ప్రాణాలు పోతున్నాయని ఆరోపించారు.శనివారం సాయంత్రం సుమారుగా 8గంటల సమయంలో పెద్ద పలకలూరు పెట్రోల్ బంక్ దగ్గర బిళ్ళా బాలరాజును వెనుక నుండి కారు ఢీకొనడంతో అక్కడికక్కడే కుప్పకూలిన బాలరాజును అటుగా వెళ్తున్న కొంతమంది వ్యక్తులు 108కి ఫోనచేసి గుంటూరు జిజిహెచ్ కి పంపించగా 8 నుండి 12గంటల వరకు టెస్టుల పేరుతో పెద్ద డాక్ట ర్లు ఎవరూ అందుబాటులో లేని కారణంగా ఆదివారం ఉదయం కూడా డాక్టర్ల నిర్యక్షంగా ఉండడం వలన బిల్లా బాలరాజు మృతిచెందాడని ఆయన ఆరోపించారు.సోమవారం ఆర్ఎంఓ సురేష్‌కుమార్ ని కలసి ఆదివారాల్లో డ్యూటికి రాని డాక్టర్లపై ప్రభుత్వపరమైన చర్యలు తీసుకోవాలని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ డిమాండ్ చేశారు.ఆర్ఎంఓ సురేష్‌కుమార్‌ని కలసిన వారిలో ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపూడి శ్రీనివాస్,బీమ్ భారత్ రాష్ట్ర నాయకులు దొడ్డ రాజేంద్రప్రసాద్,భీమ్ భారత జిల్లా మహిళా నాయకులు ఎస్.కె.బాజీ,ఎర్రగుంట్ల సుతాజరావు,బ్రాహ్మణ జేఏసిరాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహరావు,తదితరులు ఆర్ఎంఓ ని కలిశారు..

# 27కోట్ల లీటర్ల పాలసేకరణే సంగం లక్ష్యం

**-నిఖర ఆదాయంలో 60శాతం రైతు సంక్షేమానికి కేటాయింపు**
**-కిలో వెన్నకు రూ.30బోనస్‌గా చెల్లించేందుకు నిర్ణయం**
**-సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ స్పష్టం**

**పొన్నూరు, మార్చి 13,ప్రభాతవార్త:**
2022-2023 ఆర్థిక సంవత్సరంలో రూ.16వందల కోట్ల టర్నోవర్ సాధించిందని సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తెలిపారు. చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి సంగం డెయిరీ సమావేశ మందిరంలో సోమవారం పాలకవర్గ సమావేశం జరిగింది. అనంతరం విలేకర్లకు సంగం డెయిరీ ఛైర్మన్ నరేంద్రకుమార్ వివరాలను వెల్లడించారు. సంగం డెయిరీ ఈ ఏడాదిలో రైతుల నుంచి 21.4కోట్ల లీటర్ల పాలను సేకరించిందని, రానున్న ఏడాదిలో 27కోట్ల లీటర్ల పాలను సేకరించాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కడప జిల్లా చాపాడు,



తొండూరు మండలాల్లో త్వరలో పాలసేకరణ ప్రారంభిస్తున్నామని చెప్పారు. కర్నూలు, కడప, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లోని 10ప్రాంతాలలో నూతనంగా పాల సేకరణ ప్రారంభించాలని పాలకవర్గం నిర ్ణయించిందన్నారు. రైతులకు 50శాతం సబ్సిడీతో లింగ నిర్ధారణ వీర్యం ద్వారా పెయ్యదూడల ఉత్పత్తికి కృషి చేస్తున్నామన్నారు. లింగ నిర్ధారణ వీర్యం ఉపయోగించడం ద్వారా పాడిరైతులకు కావాల్సిన మేలైన పెయ్యదూడలను పుట్టించవచ్చున్నారు. తద్వారా పాల దిగుబడి, రైతులకు ఆదాయం పెంచుకొనేందుకు ఉపయోగపడుతుందన్నారు. డెయిరీ ఆధ్వర్యంలో నడుస్తున్న 240కృత్రిమ గర్భదారణ మరియు మేలు జాతి పశు ఉత్పత్తి కేంద్రాల ద్వారా ఈ లింగ నిర్ధారణ వీర్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం డాక్టర్ నియామకం, కొత్త రూట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు డెయిరీ పు సేకరిస్తున్న మూడు ప్రాంతాలలో మూడు రైతు ఉత్పత్తి సంస్థలను(ఎఫ్‌పిఓలు) ఏర్పాటు చేసి పశుగ్రాసం, విత్తనాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు నరేంద్ర తెలిపారు. ఈ సంవత్సరం డెయిరీ రంగం అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు చెప్పారు. ప్రభుత్వ పన్నులు, విద్యుత్ ఛార్జీలు పెట్రోలు, డీజిల్, ప్యాకింగ్ మెటీరియల్ ధరలు భారీగా పెరిగాయన్నారు. దీని ఫలితంగా డెయిరీ ఆదాయానికి గండి పడిందన్నారు. అయినప్పటికీ సమర్థవంతమైన డెయిరీ నిర్వహణ ద్వారా మెరుగైన ఆర్థిక పలితాలను సాధించామని నరేంద్రకుమార్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో డెయిరీ ఉత్పత్తుల అమ్మకాలను పెంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఆయా ప్రాంతాలలో స్థానికంగా వున్న అనేక డెయిరీల నుంచి పోటీ అధికంగా ఉన్నప్పటికీ ధీటుగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించామన్నారు. ఈ ఏడాది ఆర్థిక ఫలితాలపై పాలకవర్గంలో సమీక్షించుకున్నామని, డెయిరీ రంగానికి ఎదురవుతున్న ఆటుపోట్లను తట్టుకొనేందుకు రానున్న ఏడాదిలో కొంత మేరకు రిజర్వు ఫండ్ ్స ఉంచుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ఏడాదిలో 40కోట్లకు పైగా నికర ఆదాయం సాధించామని ఇందులో 60శాతంపైగా రైతులకు బోనస్‌గా పంచాలని నిర్ణయించామని ఆయన చెప్పారు. కిలో వెన్నకు రూ.30బోనస్ రైతులకు చెల్లించనున్నట్లు తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఆవుపాలకు లీటరుకు రూ.అర్ధరూపాయి వంతున బోనస్ ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. రాయలసీమ అనుబంధ జిల్లాల్లో గత ఏడాది 10కోట్ల లీటర్ల పాలను సేకరించామన్నారు. ప్రకాశం జిల్లాలో ప్రస్తుతం 75వేల లీటర్ల పాలను సేకరిస్తున్నామన్నారు. భవిష్యత్తులో లక్షల లీటర్ల సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. సమావేశంలో సంగం డెయిరీ అధికారులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## రేడియో ఆర్టిస్టు ఇందుపల్లి దివాకర్‌కు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, మార్చి 13, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి మహోత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో పెమ్మసాని థియేటర్‌లో సంవత్సర కాలం పాటు ఎన్టీఆర్ చిత్రాల ఉచిత ప్రదర్శన కొనసాగుతున్న నేపధ్యంలో సోమవారం ఆటగాడు చిత్రాన్ని ప్రదర్శించారు. కథా పరంగా నాడు ప్రేక్షకులను విశేషంగా అలరించిన ఆటగాడు చిత్రాన్ని వీక్షించేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో వేంచేశారు. ఈ క్రమంలో శత జయంతి సత్కారాల పండుగను పురస్కరించుకుని ప్రముఖ పౌరాణిక, నాటక కళాకారుడు, రేడియో ఆర్టిస్టు ఇందుపల్లి దివాకర్‌ను ఎన్టీఆర్ పురస్కారంతో సత్కార కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ముప్పా దేవిడ్, పినపాటి చంద్రశేఖర్, చావలి రాజేంద్రప్రసాద్, కొందమూరి రమేష్, కుదరవల్లి శ్రీనివాసరావు, శ్రీకరరావులు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, దేవిశెట్టి భాస్కర్, నల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా మంగళవారం ఉచిత ఎన్టీఆర్ చిత్రంగా డాక్టర్ ఎన్‌టిఆర్, ఎఎన్ఆర్, ఎస్‌వి రంగారావు, సావిత్రి, జమున, సూర్యకాంతం తదితర నటీనటులు నటించిన గుండమ్మ కథ చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## సృజనాత్మకతకు అద్దం పడుతున్న విద్యార్థినుల ప్రతిభ

**తెనాలి, మార్చి 13, ప్రభాత వార్త :** నేటితరం విద్యార్థినులు తాము ఎంచుకున్న లక్ష్యం వైపు ఎంతో పట్టుదలతో సృజనాత్మకతను చాటుకుంటూ ముందుకు వెళుతున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక జెఎంజె కళాశాలలో జిల్లా స్థాయి ఆర్ట్సు అండ్ సైన్స్ విద్యార్థినుల ప్రదర్శనను ఎమ్మెల్యే శివకుమార్ సోమవారం ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. రెండు రోజులు నిర్వహించే ఈ ప్రదర్శనలో విద్యార్థినులు రూపొందించిన పలు అంశాలను ఎమ్మెల్యే శివకుమార్ పరిశీలనగా చూసి వారి ప్రతిభ పట్ల ఆనందాన్ని వ్యక్తం చేసి అభినందించారు. అంగలకుదురు హైస్కూల్ హెచ్ఎం డాక్టర్ రోజ్‌ల్యాండ్ మరో అతిధిగా పాల్గొని ప్రదర్శనలోని పలు అంశాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిఆర్‌పి ఎస్ఐ ఎల్.సరస్వతి, కళాశాల యాజమాన్యం డాక్టర్ సిస్టర్ థెరిస్సా, ప్రిన్సిపల్ సిస్టర్ షైనీ, కన్వీనర్ ఎం.అరుణ, అధ్యాపకులు పాల్గొన్నారు. మంగళవారం ఈ ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.



## 4గురు బైకు దొంగలు అరెస్టు..22 బైకులు స్వాధీనం

### తెనాలి డీఎస్పీ స్రవంతిరాయ్

**కొల్లిపర, మార్చి 13 ప్రభాతవార్త:** నలుగురు బైకు దొంగలను పట్టుకుని అరెస్టు చేయగా వారి వద్ద నుండి 22 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెనాలి డీఎస్పీ స్రవంతిరాయ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపర పోలీస్‌స్టేషనులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా డీఎస్పీ స్రవంతిరాయ్ మాట్లాడుతూ బన్నారావూరి కోటేశ్వరరావు(28),గరికా ఏసుబాబు(22),గరికా ప్రసాద్(25)గరికా దుర్గారావు(23)లు జల్సాలకు అలవాటు పడ్డారని..వీరందరూ ముఠాగా ఏర్పడి దొంగతనాలు వృత్తిగా చేసుకున్నారన్నారు. గడసిన 8 నెలల కాలంలో వీరందరూ రూ.15.20 లక్షల విలువైన 22 బైకులను అపహరించినట్లు చెప్పారు. ఈ ముఠా గుంటూరు జిల్లాలో రెండు చోట్ల,బాపట్ల,కృష్ణాజిల్లాల్లో ఆరు చోట్ల బైకు దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. ఈ బైక్ దొంగతనాల కేసును చేదించటంలో కృషి చేసిన తెనాలి రూరల్ సిఐ కడప శ్రీనివాసరెడ్డి,కొల్లిపర ఎస్ఐ రవీంద్రరెడ్డిని,ఎఎస్ఐ పోతురాజు,సిబ్బంది శ్యామ్‌కుమార్,తాతారావు,సాంబయ్య,విజయశేఖర్‌లను డీఎస్పీ అభినందించారు.



## పవన్ కళ్యాణ్‌కు పరిణితి లేదు

### - యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి యందేటి

**పొన్నూరు, మార్చి 13,ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు పరిణితి లేదని, ఏ కులాలు ఏ కేటగిరీకి వస్తారో కూడా ఇంత వరకు తెలియకపోవడం ఆయన పరిణితికి అద్దంపడుతుందని యనాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యందేటి వెంకట సుబ్బయ్య అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. యానాదులు ఏ కేటగిరికీ కిందకు వస్తారో కూడా కనీస అవగాహన లేకపోవడం విచారకరమన్నారు. పవన్ కళ్యాణ్ మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన బీసీ సదస్సులో యానాదులు ఏ కేటగిరి కిందకు వస్తారని అడగడం ద్వారా పవన్ కళ్యాణ్‌కు పరిణితి లేదని అర్థమవుతుందన్నారు. రాజకీయాల్లో రాణించాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిలా విషయ పరిజ్ఞానం ఉండాలని సూచించారు. యానాదులు సీఎం జగన్‌ను కలిసి యానాదులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని అడిగిన మీదట ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ టిడిపితో ప్యాకేజి బంధాన్ని వీడి రాజకీయంగా విషయ లోతులను తెలుసుకొని వెంకట సుబ్బయ్య సూచించారు. సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బ్రహ్మయ్య, జిల్లా మహిళా నాయకురాలు నంబూరు ఏసమ్మ, పల్నాడు జిల్లా అధ్యక్షుడు తిరువీధుల నాగరాజు, తిరువీధుల శ్రీనివాసరావు, పోట్లూరి యలమందయ్య, పోట్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కరాటేలో పొన్నూరు విద్యార్థుల ప్రతిభ

**పొన్నూరు, మార్చి 13,ప్రభాతవార్త:** 35వ జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ అంతర్ రాష్ట్ర కరాటే పోటీలు చిలకలూరిపేటలో నిర్వహించారు. ఈ పోటీలలో పొన్నూరు కరాటే డో నుంచి ఆరుగురు విద్యార్థులు పాల్గొన్నారు. కటా మరియు కుమితే విభాగంలో బొద్దులూరి మహేష్ రెండు గోల్డ్ మెడల్స్‌ను, పఠాన్ సంధాని కటా మరియు కుమితే విభాగంలో గోల్డ్, సిల్వర్ మెడల్ స్‌ను, దేవరకొండ సాయిసంతోష్ కటా మరియుకుమితే విభాగాలలో గోల్డ్, బ్రాంజ్ మెడల్స్‌ని, సాజిద్ హాసన్ రెండు సిల్వర్ మెడల్స్‌ను, షేక్ సోహైల్ సిల్వర్ మెడల్‌ను, చిలువూరి దినేష్ రెండు బ్రాంజ్ మెడల్స్‌ను సాధించినట్లు కరాటే మాస్టర్ మస్తాన్ తెలిపారు. మెడల్స్ సాధించిన క్రీడాకారులను స్వర్ణపురి పట్టణ పురప్రముఖులు, క్రీడాకారుల తల్లిదండ్రులు అభినందించారు.



## జక్కాకు పోలీసులు నోటీసు జారీ

**పొన్నూరు, మార్చి 13,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాజధాని ముట్టడి కార్యక్రమానికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావును హౌస్ అరెస్టు చేశారు. అనతరం ముట్టడి కార్యక్రమానికి వెళ్ళకుండా ముందస్తుగా నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా జక్కా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం సుపరిపాలన అందించడంలో విఫలమైందని, ప్రభుత్వ వైఫల్యాలు ఎక్కడ బయటపడతాయోననే భయంతో పోలీసులను అడ్డుపెట్టుకొని ముందస్తు అరెస్టులు, నోటీసులు జారీ చేయవడం వంటివాటికి పూనుకొంటుందన్నారు. ఇది సరైన విధానం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుందన్నారు. జగన్మోహనరెడ్డి కూడా వివిధ రకాల నిరసనలు, ర్యాలీలు, పాదయాత్రలు వంటివి చేశారని, అప్పుడు కూడా అధికార ప్రభుత్వాలు అడ్డుకొంటే ఆయన నిరసనతలు తెలిపేవారా..? అని ప్రశ్నించారు. రాజధాని విషయంలో వైకాపా ప్రభుత్వం ప్రజలతో దోబూచులాడుతుందన్నారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా మూడు రాజధానులు ఉన్నాయా..? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైకాపా ప్రభుత్వం అక్రమ అరెస్టులను, నిర్బంధాలను ఆపాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## వైకాపాలో పలువురు చేరిక

**రేపల్లె, మార్చి13,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనకు ఆకర్షితులై మండలంలోని రాజుకాలువ పంచాయితిలోని 30 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నారని రాజ్య సభ సభ్యులు



మోపిదేవి వెంకటరమణ తెలిపారు. స్థానిక ఒక పంక్షన్‌హాల్‌లో సోమవారం 30 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైసిపి విజయానికి గృహసారదులు, కార్యకర్తలు, వాలంటీర్లు, శక్తివంతంగా నిబద్ధతతో పనిచేయాలన్నారు. పార్టీ తరుపున పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 2024 ఎన్నికల్లో 175 సీట్లకు గానూ 175 అసెంబ్లీ సీట్లు గెలవటమే కాకుండా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ వైసిపిని మరళా గెలిపించేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ఎన్నికల మ్యానిఫెస్టోలో 98 శాతం హామీలను అమలు చేసిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెల్లినప్పుడు ప్రతి గృహానికి లక్షనుంచి 5 లక్షల వరకు లబ్ధి చెకూరిందన్నారు. కాని ప్రతి పక్ష పార్టీలు వైసిపి పై బురదజల్లి అబద్దాలతో కాలం గడుపుతున్నారన్నారు. పదే పదే అబద్దాలు చెబితే ప్రజలు నమ్ముతారనే అ లోచనలో ప్రతి ప్రక్షాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ప్రతి పక్షాలు చెప్పె అబద్దపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు. టిడిపి నాయకులు నారా లోకేష్ యువగళం పేరుతో పాద యాత్ర చేస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి విజయం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు వెంకయ్య బాబు,నాయకులు తులసి శ్రీనివాసరావు,గరికపాటి భానుకొటి ,చంద్రహాసరావు,ఎంపిటీసిలు,సర్పంచ్‌లు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## నవ్యకవిత్వ ప్రవక్త...రాయప్రోలు

**బాపట్లరూరల్, మార్చి13,ప్రభాతవార్త :** ఆంధ్రకవిత్వం పై ఆధునాతన ముద్రవేసినవారిలో రాయప్రోలు సుబ్బారావు అగ్రగణ్యులని ఫోరంఫర్‌బెటర్‌బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు. రాయప్రోలు 131వ జయంతి సందర్భంగా సోమవారం ఫోరంఫర్‌బెటర్‌బాపట్ల ఆద్వర్యం లో పురపాలక ఉన్నత పాఠశాలలోని ఆయన విగ్రహానికి పూలమాల లేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక కవిత్వయుగ కర్తగా రాయప్రోలు ఖ్యాతికెక్కారన్నారు. నవ్యాంధ్ర కవులేకాక నవ్యకవిత్వ లక్షణగ్రంధ కర్తలకు కూడా రాయప్రోలు మార్గదర్శకులన్నారు. తన రచనల ద్వారా ఆయన తెలుగువారిలో జాతీయోద్యమ స్ఫూర్తిని, ఆంధ్రాభిమానాన్ని ప్రవహింపచేశారన్నారు. సౌందర్య దృష్టితోపాటు, వాస్తవిక, సామాజిక దృష్టిని మేళవించడం రాయప్రోలు కావ్యంలోనిప్రత్యేకత అన్నారు. తెలుగుతల్లి సమానపదాన్ని తొలిసారిగా ప్రయోగించి బాపట్లను తెలుగుతల్లి పుట్టినిల్లుగా చేశారన్నారు. స్త్రీ సమరాధన తత్వానికి రాయప్రోలువారే ఆద్యులన్నారు. ఆయన మహాకవే కాకుండా గొప్పదర్శకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సత్యనారాయణరావు, మూర్తి, జాన్‌సైదా ,సాధిక్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం

### --8మంది మహిళలకు ఉత్తమ ప్రతిభా మహిళా అవార్డులు

మంగళగిరి, మార్చి 13, ప్రభాతవార్త : సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర యువజన సర్వీసులు,క్రీడా సాంస్కృతిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ,సీనియర్ ఐఎఎస్ అధికారిణి జి.వాణిమోహన్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మహిళా దినోత్సవాల ముగింపు వేడుకలకు డాక్టర్ వాణీమోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేడుకల కన్వీనర్ డాక్టర్ లక్ష్మీరాజ్యం అధ్యక్షతన జరిగిన సభలో వాణీమోహన్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా నేడు అనేక రంగాల్లో మహిళల అప్రతిహతమైన అభివృద్ధిని సాధిసు న్నారన్నారు. సమానత్వం కోసం మరింత పోరాట పటిమ చూపాల్సిన అవసరం ఉందన్నారు. వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు ప్రగతి సాధిస్తున్నారన్నారు. యూనివర్సిటిలోని మహిళా ఉద్యోగులందరికీ డిజిటల్ నాలెడ్జ్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రొఫెసర్ వైస్ చాన్సరల్ ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ యూనివర్సిటీలో సెంటర్ ఫర్ స్పోర్ట్స్ సైన్సు ఏర్పాటుచేసేందుకు రాష్ట్ర క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ ముందుకు రావాలని కోరారు. ఐజీకార్ రీసెర్చ్ హెడ్ డాక్టర్ విద్యా సుందరరాజన్, మంగళగిరి ఎయిమ్స్ డీన్ డాక్టర్ దీప్తి కూడా ప్రసంగించారు. కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ లక్ష్మీరాజ్యం వారోత్సవాల నివేదికను సమర్పించారు. కురగల్లులో 60, నీరుకొండలో 110,ఎస్ఆర్ఎం 80,నిడమర్రు 85మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కురగల్లు,నీరుకొండ,నిడమర్రు గ్రామాల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాల నిర్వహణకు సహకరించిన ఐజీకార్,ఎయిమ్స్ వైద్యులు,సిబ్బందికి జ్ఞాపికలను ప్రదానం చేశారు. నీరుకొండ లో వైద్యశిబిరం నిర్వహణకు అన్ని విధాలా సహకారం అందించిన మాదల శ్రీనివాసరావును సత్కరించి జ్ఞాపికను ప్రధానం చేశారు.



**--8మంది శ్రామిక మహిళలకు ఉత్తమ ప్రతిభా అవార్డులు**

ఈ సందర్భంగా వివిఎస్‌రావు ఫౌండేషన్ తరుపున 8మంది శ్రామిక మహిళలకు ఉత్తమ మహిళా ప్రతిభా అవార్డులు ప్రధానం చేశారు. శీలం శాంతి కట్టెపోగు శిరీష,పి.భార్గవి,పాలకాయల సుజాత,కావూరి నాగలక్ష్మీ,కేవి శ్రీలక్ష్మీ,తాళూ ్రి బుజ్జి,పురపాటి పద్మావతిలు అవార్డులు అందుకున్నవారిలో ఉన్నారు. అవార్డు క్రింద ఒక్కొక్కరికి రూ.2వేలు నగదు,ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్ ,కార్యక్రమ నిర్వహణ కమిటీ కో కన్వీనర్ డాక్టర్ సునీత,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ మారం పార్థసారధి,డైరెక్టర్లు అనూప్‌సింగ్ సూర్యవంశీ,మనిష్‌కుమార్,అనిల్ నిగమ్,పంకజ్ బల్వేరియా తదితరులు పాల్గొన్నారు.

## ఫీజులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క విద్యార్థికి హాల్ టిక్కెట్లు ఇవ్వాలి

**తాడేపల్లి, మార్చి 13, ప్రభాతవార్త :** మంగళగిరి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ ఎం.వి.శేషగిరిబాబుకి సోమవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజులు కడితేనే హాల్ టిక్కెట్లు ఇస్తామని విద్యార్థులను బెదిరించడం సమంజసం కాదన్నారు. విద్యార్థుల ఫీజులతో సంబంధం లేకుండా ప్రతిఒక్క విద్యార్థికి హాల్ టికె ట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాయలసీమ జిల్లాలలో కరువుప్రాంతం అయిన జిల్లాల విద్యార్థులు ఇంట్లో ఆర్థిక పరిస్థితుల వల్ల వేరే రాష్ట్రాలకు వలసలు వెళ్ళడం జరిగిందని ఈ తరుణంలో హాజరు శాతం తక్కువ ఉండడంతో వేల ఫీజులు వసూలు చేసే పరిస్థితులు ఉన్నాయని కాబట్టి రాయలసీమ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని హాజరు శాతంతో సంబంధం లేకుండా వారికి హాల్ టిక్కెట్లు ఉచితంగా పంపిణీచేయాలని కోరారు. దీనికి ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ ఎం.వి.శేషగిరిబాబు, విద్యార్థులకు న్యాయం జరిగే దిశగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివరాం, అయ్యప్ప, పాల్గొన్నారు.

## పంట నమోదు, ఇకెవైసి చేసిన రైతుల జాబితా ఆర్‌బికెలలో ప్రదర్శించాలి

**అమృతలూరు, మార్చి 13, ప్రభాతవార్త:** రబీలో పంట నమోదు, ఇకెవైసి చేసిన రైతుల జావితాలను రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శింపజేయాలని జిల్లా వ్యవసాయాధికారి అబ్దుల్ సత్తార్ తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో విఎఎలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్‌లో పెండింగ్ ఉన్న రైతులతో ఈనెల 25వ తేదీలోపు ఇకెవైసి చేయించాలన్నారు. కస్టమ్ హైరింగ్ గ్రూపులందు ట్రాక్టర్, ఇతర వ్యవసాయ పరికరాలు 40 శాతం రాయితీపై సరఫరా చేస్తారన్నారు. ఈ పథకం ఈనెల 15వ తేదీతో ముగుస్తుందన్నారు. ఆసక్తికల రైతులు 50శాతం నగదును సంబందిత కంపెనీలకు ట్రాన్స్ ఫర్ చేసి యంత్రపరికరాలను పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి లోకేశ్వరి, వ్యవసాయ విస్తరణాధికారులు ఐ శ్రీకాంత్, కె లక్ష్మీ ప్రసన్న, అన్ని గ్రామాల విఎఎలు పాల్గొన్నారు.



## 19న కొల్లిపరలో బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహా ఆవిష్కరణ

### విసికె పార్టీ జాతీయ అధ్యక్షులు టోల్‌తిరుమావళన్

**తెనాలి, మార్చి 13, ప్రభాత వార్త :** భారత రాజ్యాంగ రచన ద్వారా సమాజంలోని అట్టడుగు వర్గాలకు సముచిత న్యాయం చేసిన ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం మండల కేంద్రమైన కొల్లిపరలో ఈనెల 19వ తేదిన విసికె పార్టీ జాతీయ అధ్యక్షులు తమిళనాడు రాష్ట్రం చిదంబరం పార్లమెంట్ సభ్యులు డాక్టర్ టోల్ తిరుమావళన్ చేతుల మీదుగా ఆవిష్కరించుకునే సందర్భం శుభ సందర్భమని రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. స్థానిక వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో విగ్రహావిష్కరణ కార్యక్రమ కార్యచరణను వైసిపి నాయకులు, 1వ వార్డు కౌన్సిలర్ గడ్డేటి సురేంద్ర వివరించారు. రాజకీయాలకు అతీతంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాటలో చిదంబరం ఎంపి డాక్టర్ టోల్ తిరుమావళన్ అణగారిన వర్గాల ప్రయోజనం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని వారి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతుల వారు భారత రాజ్యాంగంలో పొందుపరచిన అంశాల ద్వారా తమ ఉనికిని చాటుకుంటున్నారని అయినా కొన్ని ప్రాంతాల్లో అణచివేతకు గురవుతున్న పరిస్థితులు చూస్తున్నామన్నారు. సమాజంలో ఉన్నతంగా ఎదిగేందుకు వెనుక బడిన వర్గాలకు విద్య ఎంతైనా అవసరమని, విద్యా విధానంలో వెనుకబడిన వర్గాలు ముందజలో ఉండటం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతామని నమ్మి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న యువతకు మార్గదర్శకులుగా తిరుమావళన్ చేపడుతున్న కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కొల్లిపర గ్రామంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండంలో బడుగు, బలహీన, వెనుకబడిన తరగతుల వారు సంఘటితం కావాలన్నారు. ఈ సమావేశంలో పిల్లి విజయభాస్కర్, కంచర్ల అమృతరాజ్, నక్కా సంసోన్, కంచర్ల విజయభాస్కర్, మంద్రు రాజు, పిల్లి గంగాధరరావు, అక్కిదాసు కిరణ్, సోపాటి కిరణ్, డాక్టర్ అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.



## శివన్న మాట సాయంతో జగనన్న అందించిన ఆర్థిక సహాయం

**తెనాలి, మార్చి 13, ప్రభాత వార్త :** వైఎస్ఆర్ రైతు భరోసా ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ ప్రారంభ కార్యక్రమానికి ఇటీవల తెనాలి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అభ్యర్థన మేరకు తెనాలికి చెందిన నలుగురు వికలాంగులకు ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని పొందిన వారు సోమవారం తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్ళిన క్రమంలో ఎంతో ఉదారంగా జగన్మోహనరెడ్డి స్పందించి తమకు సహాయం అందజేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం పొందిన వారిలో పెదరావూరుకు చెందిన బిక్కి కమలమ్మ, ఐతానగర్‌కు చెందిన కందుల ఆమూల్య, కందుల అహల్య, దామచర్ల చంద్రశేఖర్‌లు ఉన్నారు. ఆ రోజున ముఖ్యమంత్రి వర్యులు జిల్లా కలెక్టర్‌కు ఆదేశించిన క్రమంలో తమకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి రూ.2లక్షల వంతున మంజూరు అయ్యాయని ఆర్థిక సహాయం పొందిన తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## బాబు దగా చేస్తే జగనన్న జనం కోసం సంక్షేమాన్ని పంచారు

**తెనాలి, మార్చి 13, ప్రభాత వార్త :** నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు తమ పాలనలో ప్రజలను దగా చేస్తే నేటి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తమ పాలనలో ప్రజల సంక్షేమాన్ని మంచిని కోరుతున్నారని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఫిరంగిపురం యర్రగుంట్లపాడు గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కత్తెర సురేష్‌కుమార్ ప్రభుత్వ పథకాలను ప్రజలు పొందుతున్న సంక్షేమాన్ని వివరించారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ గడప గడపకు వెళ్ళి ప్రజల్లో మమేకం కాగలుగుతున్నామంటే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పేద వర్గాలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలేని అన్నారు. ముఖ్యంగా ప్రతినెల 1వ తేదిన వృద్ధులు, వితంతువులకు పెన్షన్ నగదు నేరుగా ఇంటికి తీసుకువెళ్ళి వాలంటీర్ వ్యవస్థ ద్వారా వారికి చేరువ చేస్తున్న విధానమే అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, సామాజిక వర్గాలకు రాజకీయంగా కూడా విశేష అవకాశాలు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కల్పిస్తున్నారని చెబుతూ అన్ని వర్గాలకు అండగా ఉంటే వైఎస్ఆర్‌సిపి పరిపాలనను మరోసారి స్వాగతించాల్సిన అవసరాన్ని వివరించారు. జగనన్న సంక్షేమ పథకాలు, పేద వర్గాలకు శ్రీరామరక్ష అన్నారు. కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## మాజీ రౌడీషీటర్ పొన్నెకంటి రమేష్‌ను చట్టపరంగా శిక్షించాలి

**తెనాలి, మార్చి 13, ప్రభాత వార్త :** మహిళలను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న పొన్నెకంటి రమేష్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తద్వారా కొలకలూరు గ్రామ సర్పంచ్ చొప్పర ప్రీతికి న్యాయం చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఎంఆర్‌పిఎస్ నాయకులు పొన్నె కంటి రమేష్ అనుసరిస్తున్న దూకుడు విధానాన్ని నిరశిస్తూ అతనికి సహకరిస్తున్న పోలీసుల తీరుపై కూడా తమదైన శైలిలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ నాయకులు ఉన్నం ధర్మరావు మాట్లాడుతూ మాజీ రౌడీషీటర్ పొన్నె కంటి రమేష్ గ్రామ సర్పంచ్, ప్రీతిపట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా ఎంతో మంది మహిళలను ఇబ్బంది పెడుతూ వాళ్ళను మానసికంగా చిత్రహింసలకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. పోలీసులు మాత్రం గ్రామ సర్పంచ్‌పైనే కేసు నమోదు చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. దాడి జరిగిన రోజును తనని తాను రక్షించుకోవడం కోసం ప్రీతి ఒక మహిళగా అతన్ని పక్కకు నెట్టేసిందని మహిళ ఆత్మరక్షణ కోసం ఇటువంటి దాడుల సమయంలో తనని తాను రక్షించుకోవడం కోసం చేసే ప్రయత్నం నేరం క్రింద రాదని ధర్మరావు పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్‌పై దాడి చేసి 24గంటలు గడవక ముందే మరో మహిళపైన పొన్నెకంటి రమేష్ తనదైన దూకుడును ప్రవర్తించాడని ఆరోపించారు. ఉన్నం రాజకుమారి అనే మహిళ తనపట్ల రమేష్ ప్రవర్తించిన తీరును వివరిస్తూ అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పొన్నెకంటి సుశీల, కోట శ్యామల, ఉన్నం మీనాక్షి, సుద్దపల్లి ప్రశాంత్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.



## ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీపై సమావేశం

**మాచవరం, మార్చి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో మంగళవారం నిర్వహించనున్న నులి పురుగుల దినోత్సవంపై సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం నిర్వహించారు. అన్ని పాఠశాలల్లో నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెంబాజోల్) పంపిణీకి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పిల్లలలో



నులిపురుగల వలన రక్తహీనత, జ్ఞాపకశక్తి, వ్యాధినిరోధక శక్తి తగ్గుతుందని, మధ్యాహ్నం భోజనం తరువాత ఒక్కో మాత్రను పిల్లలకు అందించాలని వైద్యాధికారి ప్రసాద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్, ఆరోగ్య విస్తరణాధికారి పట్టాభి, సురేష్, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి హుండి ఆదాయం రూ.36,20,334

**దుర్గి, మార్చి13, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి హుండి ఆదాయం రూ.36,20,334లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఆదివారం జరిగిన అమ్మవారి జాతరకు వచ్చిన భక్తులు కానుకల రూపంలో సమర్పించిన



హుండీలను లెక్కించగా ఈ ఆదాయం సమకూరిందన్నారు. హుండీల ద్వారా రూ.24,72,963లు సమకూరగా, అష్టోత్రము ద్వారా రూ.2,15,800లు, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.2,16,650లు, పెద్ద తీర్థం ద్వారా రూ.5,100, చిన్న తీర్థం ద్వారా రూ.6,920లు, వాహన పూజ ద్వారా రూ.1070, దాతల ద్వారా రూ.2,74,501, కేశఖండన ద్వారా రూ.40,150లు, లడ్డు ప్రసాదం ద్వారా రూ.3,87,000లు ఆదాయం వచ్చిందన్నారు. చెవి పోగుల ద్వారా రూ.150లు, గత సంవత్సరం కన్న ఈ సంవత్సరం రూ.1,51,825లు అదనంగా ఆదాయం వచ్చిందన్నారు. తిరునాళ్ళ ప్రత్యేకాధికారి పల్నాడుజిల్లా దేవాదాయ, ధర్మదాయశాఖ అధికారి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన హుండి లెకి ్కంపుల్లో ఈవోలు పి.సైదమ్మభాయి, కె.హనుమంతరావు, కరాలపాటి సుబ్బారావు, కళవల వెంకటేశ్వర్లు, పోలూరి మహేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. తిరునాళ్ళ మహోత్సవం విజయవంతంగా కావటానికి సహకరించిన అన్నిశాఖల అధికారులకు ముఖ్యంగా పోలీస్‌శాఖ అధికారులకు ఆలయ ఈవో నరసింహబాబు ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ అబ్దుల్లాను పరామర్శించిన మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, మార్చి13, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా అనారోగ్యకారణంగా గుంటూరు ఆసుపత్రిలో చికిత్సపొంది ఇంటికి తిరిగి వచ్చారు. కాగా విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ ్యలు, గుంటూరు,కృష్ణ,ఎన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి



రాజశేఖర్ అబ్దుల్లా నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యపరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజశేఖర్‌తోపాటు కరిముల్లా, పోతవరం మస్తాన్, మహబుల్లా, చెన్నూరి శివలు అబ్దుల్లాను పరామర్శించినవారిలో ఉన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటేపోటీలలో మోడరన్ విద్యార్థులకు బంగారు పతకాలు

**చిలకలూరిపేట, మార్చి13, ప్రభాతవార్త:** పట్టణంలోని వాసవి గ్రాండ్‌లో జరిగిన శ్రీ జవాన్‌జవహర్‌లాల్ మెమోరియల్ రాష్ట్రస్థాయి కరాటేపోటీలలో మోడరన్ విద్యాసంస్థల విద్యార్థులు పలు విభాగాలలో బంగారు, సిల్వర్ మెడల్స్ సాదించారు. కటా విభాగంలో ఎండి నాజియా బంగారు పతకాన్ని సాధించింది. అదేవిదం గా బిడి అభిరాం, బి దీక్షితలు సిల్వర్ మెడల్స్ సాధించారు. టికటా విభాగంలో నాజియా మరో బంగారు పతకాన్ని సాధించగా, జి హర్షిణి బంగారు పతకాన్ని



సాధించింది. గుంజి కార్తిక్ కుంగ్‌ఫూ కటా విభాగంలో బంగారుపతకాన్ని, స్పైరల్ విభాగంలో మరోక బంగారుపతకాన్ని సాధించారు. కాగా పతకాలు సాధించిన విద్యార్ధిని, విద్యార్థులను సోమవారం సాయంత్రం పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో మోడరన్ విద్యాసంస్థల చైర్మన్ చేబ్రోలు మహేష్, డైరక్టర్ చేబ్రోలు మస్తాన్‌రావు, ప్రిన్సిపల్ జి రాజ్యలక్ష్మి, ఇన్‌చార్జి సాధిక్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు అభినందించారు.

## పట్టణంలో పలు శ్మశానవాటికలను పరిశీలించిన చైర్మన్, కమీషనర్

**చిలకలూరిపేట, మార్చి13, ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆదేశాలమేరకు పట్టణం లోఉన్న పలు శ్మశానవాటికలను సోమవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావులు పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ



శ్మశానవాటికలలో ఉన్న గడ్డి, పిచ్చిచెట్లను ఉగాది పండుగలోపు శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. దీనిలో భాగంగా ఏయంజి ప్రక్కన ఉన్న శ్మశానవాటికలో సోమవారం పిచ్చిమొక్కలను తొలగించే కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బంది చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, మున్సిపల్ ఎఈలు, పారిశుధ ్య అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 14న మచిలిపట్నంలో జరిగే జనసేన బహిరంగసభను జయప్రదం చేయండి

**చిలకలూరిపేట, మార్చి13, ప్రభాతవార్త:**

మచిలీపట్నంలో ఈనెల 14వతేదీన జరగనున్న జనసేన ఆవిర్భావ భారీ బహిరంగసభను జయప్రదం చేయాలని జనసేన పార్టీ నాయకులు పెంటేల బాలాజీ సోమవారం తన నివాసంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ



బహిరంగ సభలో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పార్టీ మేనిఫెస్టో గురించి వివరించే అవకాశం ఉందన్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులందరూ తప్పనిసరిగా ఈ బహిరంగసభలో పాలొ ్గని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మంత్రి బొత్స సత్యనారాయణ పవన్‌కళ్యాణ్‌ను ఉద్దేశించి కులాలను పెంచి పోషిస్తున్నారని విమర్శించటాన్ని బాలాజీ ఖండించారు. బొత్స సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు వైఎస్ఆర్‌ను, జగన్మోహన్‌రెడ్డిని ఎన్నోసార్లు దూషించారని, ఇప్పుడు వారి వద్దకే చేరి కులాన్ని కించపరుస్తున్నారని విమర్శించారు. పవన్‌కళ్యాణ్ అన్ని కులాలకు సంబందించిన నాయకులను పిలిపించుకొని వారి సాధకబాధకలను తెలుసుకుంటున్నారన్నారు. ట్రిపుల్ ఆర్ సినిమాకు ఆస్కార్ అవార్డు రావటం తెలుగువారి సత్తా ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది అన్నారు. సినిమా తీసిన టిం సభ్యులందరికి ధన్యవాదాలు, అభినందనలు తెలియచేశారు. అనంతరం బహిరంగసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అచ్చుకోల బ్రహ్మస్వాములు, ఎస్ఆర్ టైలర్ శ్రీనివాసరావు, పగడాల వెంకటేశ్వర్లు, టి కోటేశ్వరరావు, అచ్చుకోల ఆరుణ్, చంద్రశేఖర్, సుబ్బు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## వీరాంజనేయస్వామి తిరునాళ్ళ వేడుకలు

**రొంపిచర్ల, మార్చి 13 ప్రభాతవార్త :** మండలంలోని విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలో జరిగిన వీరాంజనేయస్వామి ఆలయ 42వ వార్షికోత్సవ తిరునాళ్ళ మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరునాళ్ళ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ ప్రభలను సందర్శించి తిరునాళ్ళకు వచ్చిన ప్రజలను, భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. స్వామివారి ఆశీస్సులతో పల్నాడు ప్రాంతం పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రాథమిక వైద్య కేంద్రం, మోడల్ స్కూల్, సి.సి.రోడ్లు, డ్రైయినేజీ, హైస్కూల్ కాంపౌండ్ వాల్, సచివాలయం, కమ్యూనిటీ హాలు, ఇళ్ళ పట్టాలు అందించామని తెలియజేశారు. చంద్రబాబు వస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆపివేస్తారన్నారు. 2024లో టిడిపి అధికారంలోకి రావడం కలగానే మిగిలిపోతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించడానికి పొత్తు కోసం బిజెపి వెంట, జనసేన వెంట చంద్రబాబునాయుడు పరిగెత్తుతున్నారన్నారు. దీంతోనే తెలుగుదేశానికి ఓటమి కాయమని ప్రజలకు అర్థమైందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

**నరసరావుపేట, మార్చి 13 ప్రభాతవార్త :** రూ.2 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం తన కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ రొంపిచర్ల మండలం కొనకంచివారిపాలెం గ్రామానికి చెందిన పొనుగోటి పద్మావతికి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమ ంత్రి సహాయనిధి నుండి రూ.2 లక్షలు అందజేయడం సంతోషంగా ఉందని



ఆయన తెలిపారు. పేదరికం కారణంగా అనారోగ్యానికి గురైన వారు ఆర్థికంగా అప్పులపాలు కాకూడదని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్షల రూపాయల నిధులను కేటాయిస్తున్నారన్నారు. గత మూడున్నర ఏళ్ళ నుండి నియోజకవర్గంలో వందలాది మందికి సిఎం రిలీఫ్‌ఫండ్ నిధులను అందజేశామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## ఆర్‌ఆర్‌ఆర్ సినిమా బృందానికి శుభాకాంక్షలు

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట, మార్చి 13 ప్రభాతవార్త :** ప్రతిష్ఠాత్మకమైన ఆస్కార్ అవార్డు పొందిన ఆర్‌ఆర్‌ఆర్ చిత్ర బృందానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆస్కాన్ అవార్డుతో తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. నాటు నాటు పాట ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లు డ్యాన్స్‌తో ప్రేక్షకులను ప్రపంచ వ్యాప్తంగా ఉర్రూతలు ఊగించడం జరిగిందన్నారు. చిత్ర దర్శకులు రాజమౌళి, కీరవాణి, చంద్రబోస్ తదితరులకు ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు అభినందనలు తెలిపారు.

## విద్యుత్‌శాఖ విజిలెన్స్ తనిఖీలు

**నరసరావుపేట, మార్చి 13 ప్రభాతవార్త :** విద్యుత్‌శాఖ విజిలెన్స్ అధికారులు బి.విజయకృష్ణ, ఎస్.శ్రీనివాసరావులతో పాటు 41 మంది అధికారులు, 123 మంది సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. 2604 సర్వీసులు తనిఖీ చేసి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 134 మందికి రూ.4.46 లక్షలు అపరాధ రుసుం విధించారు. మీటర్ లేకుండా తొమ్మిది మంది, మీటర్ ఉన్నా అక్రమంగా విద్యుత్ వినియోగం, అనుమతించిన కేటగిరి కాకుండా ఇతర కేటగిరిలలో విద్యుత్ వినియోగిస్తున్న 11 మంది,



అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 113 మందికి అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మీటర్లకు శీలు ఉండాలన్నారు. శీలు లేకుంటే అధికారులకు తెలియజేయాలన్నారు. ఉండవలసిన మీటరుకు బదులుగా వేరొక మీటర్ ఉండకూడదన్నారు. విద్యుత్ చౌర్యంపై 9440812263 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. దాడులలో డిఈఈలు కె.రవికుమార్, ఎం.రవికుమార్, బి.వెంకటేశ్వరరెడ్డి, ఏఈలు కె.కోటేశ్వరరావు, కె.రాంబాబు పాల్గొన్నారు.

## ఆటోకు మరమ్మత్తులు చేస్తున్న వ్యక్తిని ఢీకొన్న వాహనం

**రొంపిచర్ల, మార్చి 13 ప్రభాతవార్త :** రోడ్డు ప్రక్కన ఆటోకు మరమ్మత్తులు చేస్తున్న వ్యక్తిని వాహనం ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఒకరు మృతిచెందగా ఇరువురు గాయపడ్డారు. నరసరావుపేటకు చెందిన చిన్నోడు (27) ఆటోలో ఇరువురు వ్యక్తులను ఎక్కించుకొని హైవే రోడ్డుపై విప్పర్ల గ్రామం నుండి వెళ్తున్నారు. విప్పర్ల గ్రామం దాటిన తర్వాత ఆటో టైరుకు పంక్చర్ అయ్యింది. అదే సమయంలో హైవే రోడ్డుపై వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి ఆటోను ఢీ కొంది. ఈ సంఘటనలో చిన్నోడు అక్కడికక్కడే మృతిచెందగా ఇరువురు గాయాలపాలయ్యారు. ఎస్.ఐ. సురేష్‌బాబు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

**నరసరావుపేట, మార్చి 13 ప్రభాతవార్త :** మచిలీపట్నంలో నిర్వహించనున్న జనసేన పార్టీ 10వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ కోరారు. బహిరంగ సభ వేదిక ఏర్పాట్లను పరిశీలించిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జన సైనికులు,



అభిమానులు, వీర మహిళలు బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10 గంటల్లోపే బహిరంగ సభకు రావాలన్నారు. మంగళగిరిని 10 గంటలలోపు దాటి క్రాస్ చేసి సభకు రావాలని లేకుంటే పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ర్యాలీ ప్రారంభమైన తర్వాత సభా ప్రాంగణానికి చేరుకోవడం ఇబ్బందిగా ఉంటుందని ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ తెలియజేశారు. గత మూడు రోజులుగా స్థానికంగా ఉండి ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు షేక్.అష్రూఫ్‌తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా అహోరాత్రి, మహా మృత్యుంజయయాగం

**వినుకొండ, మార్చి13, ప్రభాతవార్త:** శాంతి ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో మండలంలోని విఠంరాజుపల్లి సాయి బృందావనం వద్ద తలపెట్టిన అహోరాత్రి, మహా మృత్యుంజయయాగం దిగ్విజయంగా మూడో రోజు కొనసాగింది. డాల్ మిల్లర్స్ ప్రెసిడెంట్ రామడుగు కోటేశ్వరరావు దంపతులు, తాతా రమేష్ దంపతులు, కొప్పు రావూరి



సుధాకర్, పరుచూరి సత్యనారాయణ, పెనుగొండ ఆంజనేయులు, యక్కల ప్రవీణ్ దంపతులు హోమ యాగం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక శాంతి, ప్రజల ఆరోగ్యప్రాప్తి నిమిత్తం ఈ 72 గంటలపాటు హోమ పుణ్య కార్యాన్ని చేపట్టినట్లు గురూజీ తెలిపారు. పెండ్యాల పుల్లారావు, మోహన్‌రావు, సుధాకర్, ప్రవీణ్, ఎల్ఐసి వాసు, కొండారెడ్డి, రోడ్డా శ్రీనివాసరెడ్డి లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఘనంగా గీతమ్స్ పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం

**వినుకొండ, మార్చి13, ప్రభాతవార్త:** స్థానిక గీతమ్స్ స్కూల్ నందు పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు తదితర ప్రముఖ రాజకీయ నాయకులు,




విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, వినుకొండ ప్రాంతానికి రాష్ట్ర స్థాయి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అలరించారు. కార్యక్రమంలో స్కూల్ కరసా ్రండెంట్ మాలపాటి కోటిరెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణవేణి, వినుకొండ మార్కెట ్‌యార్డు మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ సతీమణి షేక్ షకీలా, ఎంఈవో జఫ్రుల్లా, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మావతి, పి.వి సురేష్‌బాబు, సౌదాగర్‌జానీ, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

**వినుకొండ, మార్చి13, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా శాలివాహన సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు మహిళ కవయిత్రి శ్రీశ్రీశ్రీ కుమ్మరి మొల్లమాంబ జయంతి వేడుకలను పట్టణంలోని శాలివాహన సంఘం కార్యాలయం లో పల్నాడు జిల్లా అధ్యక్షులు పారెళ్ళ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మొల్ల



మాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పారెళ్ళ రమేష్ మాట్లాడుతూ తొలి తెలుగు మహిళ కవయిత్రి మొల్లమాంబ 583వ జయంతి వేడుకలు ప్రతి నియోజకవర్గంలో నిర్వహించడం ఎంతో మంచి పరిణామం అన్నారు. అలాగే రామాణాన్ని తెలుగులో రచించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ కుమ్మరి శాలివాహనుల్లో పుట్టడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ శాలివాహన సంఘ అధ్యక్షులు గొట్టం గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి మద్దికుంట ఆదినారాయణ, కోశాధికారి పారెళ్ళ లక్ష్మమ్మ, వినుకొండ పట్టణ అధ్యక్షులు బొంకూరి రోశయ్య, సంఘ నాయకులు పారెళ్ళ మల్లిఖార్జునరావు, పారెళ్ళ కమలాకర్‌రావు, చేతరాజుపల్లి నాగేశ్వరరావు, చీరాల ఆంజనేయులు, పారెళ్ళ విజయ్, బ్రహ్మేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

## జగన్న కాలనీలోని నిర్మాణ గృహాల పరిశీలన

**రీజనల్ డైరక్టర్ జి.శ్రీనివాసరావు**

**దాచేపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:** దాచేపల్లి పట్టణంలోని నాయుడు పేటలో జగనన్న కాలనీలో నిర్మితమవుతున్న గృహాలను ప్రాంతీయ సంచాలకులు కమ్ అప్పిలేట్ కమీషనర్ జి.శ్రీనివాసరావు సోమవారం పరిశీలించడం జరిగింది. త్వరలో నిర్వహించబోవు క్యాజువల్ ఎన్నికలకు ఏర్పాటు చేయబడిన



పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అనతరం దాచేపల్లి నగరపంచాయితీ కార్యాలయంలో ఇంటిపన్నులు, మంచినీటి పన్నులు మొదలగు అంశములపై రెవిన్యూ సిబ్బంది, సచివాలయ అడ్మిన్ సెక్రటరీలతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగరపంచాయితీ కమీషనర్ అనిశెట్టి శ్రీవిద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


**మాచర్ల, మార్చి 13 ప్రభాతవార్త:**

మండల పరిధిలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్ఐ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆర్ఐగా ఆయన నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈయన దుర్గి తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ప్రమోషన్‌పై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల పరిధిలో ఏవైనా రెవెన్యూ సమస్యలుంటే ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టి శ్రీనివాసరావును కార్యాలయ సిబ్బంది అభినందించారు.



## గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా నాగేశ్వరరావు

**మాచర్ల, మార్చి 13 ప్రభాతవార్త:** గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఆరుమళ్ల నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఆయన్ను సోమవారం మండలంలోని కంభపాడు రెవెన్యూ కార్యాలయంలో



దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరరెడ్డి, ప్రాన్సిస్, వెంకటేశ్వరరెడ్డి, బిట్టు వెంకటేశ్వర్లు, కలివెల వెంకయ్య, మాధవి, విజయ్, మోషేనాయక్, శౌరీలు, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీ

**మాచర్ల, మార్చి 13 ప్రభాతవార్త:**

మాచర్ల పట్టణంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నేతలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి నేతృత్వం వహించిన ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అదానీ అప్పులపై పార్లమెంట్ కమిటి వేయాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా తలపెట్టి ఛలో రాజభవన్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు అడ్డంకులు పెట్టారన్నారు. తమను పోలీసులు ఇబ్బంది పెట్టడం వలన విజయవాడ వెళ్లలేకపోయామని చెప్పారు. అదానీ చేస్తున్న అప్పులపై జాయింట్ పార్లమెంట్ కమిటి వేయడంతో బీజేపీకి ఇబ్బంది చూస్తుంటే ఇందులో బీజేపీ హస్తముందని స్పష్టమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాదె పుల్లారెడ్డి, కొమ్ము కోటేశ్వరరావు, వంగపాటి నాగరాజు, సాయిబాబా, దొడ్డా శ్రీనివాసరావు, జీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ‘నాటు నాటు..’కు ఆస్కార్...



ప్రపంచ సినిమా అవార్డుల వేదికపై రాజమౌళి ‘ఆర్ఆర్ఆర్’ రికార్డు

తెలుగు చలన చిత్ర పరిశ్రమచరిత్రలో సోమ వారం అపూర్వ అధ్యాయం ఆవిర్భవించింది.. గగన వీధులను ముద్దాడిన ఘన చరిత్రను తెలుగు ‘తెర’ సొంతం చేసుకుంది.. ప్రపంచ యవనికపై రికార్డు సృష్టించే స్థాయికి చేరింది.. ఇవన్నీ కలిసి ‘ఆర్ఆర్ఆర్’ 10 కోటన లమంది తెలుగు ప్రజల ఆశలను సజీవం చేస్తూ ప్రపంచ అవార్డును దక్కించుకుంది. ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్‌ను సొంతం చేసు కుంది. కాగా ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ‘నాటు నాటు .’పాట ఆస్కార్ అవార్డును గెలుచు కుంది..

## ‘ఆస్కార్’తోపాటు పాటందుకున్న కీరవాణి

ఆస్కార్ అందుకునేందుకు వేదికపై వెళ్లిన ఎంఎం కీరవాణి తన స్పీచ్‌తో ఆకట్టుకున్నారు. అవార్డు దక్కిన ఆనందం లో ఆయన మాట్లాడుతూనే పాట రూపంలో తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన చిన్నపుడు తాను కార్పెంటర్స్ (అమెరికన్



సింగర్స్) మ్యూజిక్ వినేవాడినని ఇపుడు ఆస్కార్ అవార్డును అందుకుని ఇక్కడ ఉన్నాని చెబుతూ తన బట్టతలను సవరించుకున్నారు.. ఆ తర్వాత ఆయన పాట పాడుతూ, ఆస్కార్ అవార్డు అందుకోవటం చాలా సంతోషంగా ఉందని. నామైండ్‌లో ఒకే ఒక కోరిక ఉండేదని, రాజమౌళి సహా మా కుటుంబం అలాగే ప్రతి భారతీయుడు గర్వించేలా ఆర్ఆర్ఆర్ ఆస్కార్ అవార్డు అందుకోవాలని, ఆర్ఆర్ ఆర్ అలానే అవార్డు అందుకుందన్నారు. నన్ను ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంచింది ఇది పాజిబుల్ అవటానికి కృషిచేసిన కార్తికేయకు థాంక్స్ అని పాట పాడి అలరించారు.. ఇక మరోవైపు లిరిసిస్ట్ చంద్రబోసన తన ఆనందాన్ని అదుపు చేసుకోలేక కీరవాణి స్పీచ్ అయ్యాక వెంటనే నమస్తే అంటూ అందరినీ పలకరించారు. తెలుగు వాళ్ల చేసిన ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు. సాంగ్‌కు ఆస్కార్ వరించటం పట్ల సినీ సెలబ్రిటీలు దేశంలోని ప్రముఖులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి భారతీయుడు గర్వపడే క్షణం ఇది అంటూ సోషల్‌మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## ఆస్కార్ చరిత్రలో అత్యంత ఖరీదైన డ్రెస్

ప్రపంచ ప్రశిద్ధిగాంచిన సినిమా అవార్డుల వేడుక ఆస్కార్ 2023. ఈసారి ఈ వేడుక తెలుగువారికే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయుల్లో ఆసక్తిని పెంచింది.. రాజమౌళి, ఎన్టీఆర్, రామ్‌చరణ్, కీరవాణి సహా ఆర్ఆర్ఆర్ కు పనిచేసిన పలువురు ఆస్కార్క్ ఈ వేడుకలో పాల్గొన్నారు.. లాస్ ఏంజెల్స్‌లో నైట్ పార్టీల్లో మన స్టార్లంతా హంగామా చేశారు. ఇదిలా ఉంటే ఆస్కార్స్‌లో మొదటిసారి 2.65



లక్షల డాలర్ల ఖరీదైన డ్రెస్ హాట్ టాపిక్‌గా మారింది.. నిజానికి ఇక్కడ ధరించే డ్రెస్ విలువ స్టార్‌డమ్ ఆధారంగా మారుతూ ఉంటుంది. కాబట్టి ఆస్కార్స్ ఒక లుక్ సగటు ధర సుమారు 1.5 మిలియన్ డాలర్లుగా ఉంది. కేట్ బ్లాంచెట్ 2014లో 18.1 మిలియన్ల డాలర్ల ఖరీదైన రూపంతో ఆస్కార్స్‌లో చరిత్ర సృష్టించింది.. ఆమె లక్ష డాలర్ల ఆర్మానీ ప్రైవ్ గౌను ధరించంగా, కేవలం నగల కోసం 16 మిలియన్ల డార్లు ఖర్చుచేసిందని అంచనా...

## ఆస్కార్ వేదికగా ఎన్టీఆర్ 30’ అప్‌డేట్



ఆస్కార్ వేడుకకు యంగ్‌టైగర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, ఉపాసన సహా మిగతా యూనిట్ పాల్గొంది.. ఈ అవార్డును అందుకున్న తర్వాత ఎన్టీఆర్ చాలా ఎమోషనల్ అయ్యారు. మా ఆనందాన్ని వ్యక్తపరచటానికి నాకు ప్రస్తుతం అసలు పదాలే దొరకటం లేదని, ఈ ఆర్ఆర్ఆర్ యూనిట్‌కు మాత్రమే కాదు.. భారతదేశానికి కూడ గర్వకారణం అన్నారు. ఇది ప్రారంభం మాత్రమే అని.. నేను నమ్ముతున్నానని అన్నారు. ఇంకా ఇండి యన్ సినిమా ఎంతదూరం వెళుతుందో తాను చెప్పలేనని, కీరవాణి చంద్రబోస్‌కు అభినందనలు అన్నారు. అలాగే దర్శకుడు రాజమౌళి అనే మాస్టర్ స్టోరీ టైలర్ లేకుంటే ఇవి సాధ్యం కాదని, చెబుతూనే ఇవాళ్ల విజయం సాధించిన ఎలిఫెంట్ విస్పరర్స్ టీంకు కూడ అభినందనలు అని పేర్కొన్నారు. ఇంతకు ముందు మీడియా ఛానల్స్‌తో ఆయన మాట్లాడారు. తన తదుపరి ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, మార్చి 29 నుంచి ఎన్టీఆర్ 30 షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్టు తెలిపారు. ఇంకా టైటిల్ ఫిక్స్ చేయని ఈచిత్రానికి కొరటాల శివ దర్శకుడిగా వ్యవహరిస్తున్నారని ఎన్టీఆర్ తెలిపారు.

## ఆకట్టుకున్న జోడీ...



విశ్వవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకట్టుకున్న ఆస్కార్ 2023 వేడుకల్లో రామ్‌చరణ్, ఉపాసన దంపతుల వస్త్రధారణ మెప్పిస్తోంది.. కస్టమ్ మేడ్ ఎటైర్‌లో చూపుల దృష్టిని ఆకర్షించారు. ఈ జంట అత్యంత ప్రతిభావంతులైననిపుణుల పనితనాన్ని ప్రదర్శించేలా వారి దస్తులు కన్పించాయి.. రామ్‌చరణ్ సతీమణి ఉపాసన కాస్ట్యూమ్స్ కూడ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి.. జయతిరెడ్డి డిజైన్ చేసిన స్క్రాప్ రిసైలిక్డ్ సిల్క్‌శారీని ఆమె ధరించారు. బీనా గోయెంకా మెరుగులు దిద్దిన లిలియమ్ నెక్‌ఫీస్ అదనపు ఆకర్షణగా నిలిచింది..

## మనసుకు నచ్చిన సినిమాలే చేస్తున్నా: మాళవిక నాయర్

యువ హీరో నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ ఫలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి.. ఈ ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఫిల్మ్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలు.. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఈనెల 17న ఈచిత్రం విడుదలకానుంది. ఈసందర్భంగా హీరోయిన్ మాళవిక నాయర్ సోమవారం మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. ఈచిత్రం ట్రైలర్‌నుమళ్లీమళ్లీ చూస్తేనే ఉన్నాను. నటిగా నేను ఎవరనేది చూపించే చిత్రమిది.. ఇప్పటిదాకా ఒక నటిగా సినిమాలు చేశాను. నటిగా ఏం చేయాలో అంతవరకే చేశాను.. కానీ ఇది అన్నివిభాగాల పరంగా నాకు దగ్గరైన సినిమా.. ప్రతిభగల దర్శకుడితో పనిచేయటం సంతోషంగా ఉంది.. ఈచిత్రంలో అనుపమ పాత్రలో కన్పిస్తాను. నా నిజ జీవితానికి దగ్గరగా ఏముండదు. నాగశౌర్య పోషించిన సంజయ్ పాత్ర మాత్రం కాస్త దగ్గరగా ఉంటుంది.. అయితే పాత్రలు, సన్నివేశాలు సహజంగా నిజజీవితంలో మనకు ఎదురైనట్టుగా ఉంటాయి.. ఇది ఒకింత ప్రయోగాత్మక సినిమానే.. అలా అని మనకు తెలియని భావోద్వేగాలు కాదు. చూస్తున్నంతసేపు ఓ మంచి అనుభూతి కలుగుతుంది.. ఏం చేసినా ప్రేక్షకులను మెప్పించగలిగేలా తీస్తే చాలు.. ఇందులో సందేశాలు ఇవ్వటం లేదు.. సహజమైన సన్నివేశాలు, సంభాషణలతో స్వచ్ఛమైన వినోదాన్ని పంచుకోబోతున్నాం.. నటిగా చాలా సంతృప్తిగా ఉంది.. ఈ పదేళ్ల ప్రయాణంలో ఎన్నో మార్పులు, మన ఆలోచనా విధానం మారుతుంది.. మన భావోద్వేగాలు మారుతుంటాయి.. అందుకే నాపాత్రలో నటనకి ఎంతో ఆస్కారం ఉంది. ఈ సినిమాలో ముద్దుసీను నాకు ఇబ్బందిగా అన్పించ లేదు.. ఎందుకంటే అది కావాలని పెట్టిన సన్నివేశం కాదు. కథలోభాగమైన కథకి అవసరమైన సన్నివేశం.. వచ్చిన ప్రతిసినిమానుచేయటం లేదు.. నా మనసుకి నచ్చిన సినిమాల ను మాత్రమే ఎంపిక చేసుకుని నటిస్తున్నాను.. కళ్యాణ్‌మాలిక్‌గారు మంచి సంగీతం అందించారు.. తదుపరి చిత్రాలు అన్నీ మంచి



## భారత్‌కు తొలి ఆస్కార్

తాజాగా 96వ ఆస్కార్ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవంలో భారత్ తొలి ఆస్కార్ అవార్డును కైవసం చేసుకుంది.. ప్రపంచ వేదికపై భారత చలనచిత్ర రంగాన్ని సగర్వంగా నిలబెట్టింది.. ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మనదేశం నుంచి నామినేట్ అయిన ‘ది ఎలిఫెంట్ విస్పరర్స్’చిత్రానికి ఆస్కార్ గౌరవం దక్కింది.. డాక్యుమెంటరీ దర్శకురాలు కార్తికి గోన్సాల్వెన్, నిర్మాత గునీత్ మోగ్న.. అవార్డు



ను అందుకున్నారు. తమ శ్రమను గుర్తించి ప్రతిష్టాత్మక అవార్డును అందిం చిన అకాడమీ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ప్రకృతితో మనిషికి ఉన్న సంబంధాన్ని , ప్రకృతికి రక్షించుకోవాలనే ప్రధాన ఇతివృత్తంతో ఈ డాక్యుమెంటరీని నిర్మించారు.. అడవుల పరిరక్షణ మూగజీవాల రక్షణకు ఈ డాక్యుమెంటరీ పెద్దపీట వేసింది. నెట్‌ఫ్లిక్స్ సంస్థ దీనికి నిర్మాతగా వ్యవహరించింది.. 97 శాతం మంది ఇష్ట పడటం విశేషం..



## ‘కబ్జ’ అందరినీ మెప్పిస్తుంది: ఉపేంద్ర

ఇండియన్ రియల్‌స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మూవీ కబ్జ... పునీత్ రాజ్‌కుమార్ జయంతి సందర్భంగా మార్చి 17న తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.. ఆర్‌చంద్రు దర్శక నిర్మాణంలో రూపొందిన ఈచిత్రం తెలుగులో ప్రముఖ నిర్మాత ఎన్.సుధాకర్‌రెడ్డి సమర్పకుడిగా హీరో నితిన్ బ్యానర్స్



రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎన్ సినిమాస్‌పతాకాలపై తెలుగులో రిలీజ్ అవుతుంది.. తాజాగా ఈచిత్రం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఉపేంద్రమాట్లాడుతూ, ఇవాళ చాలా స్పెషల్ డే అన్నారు. ఆర్ఆర్ఆర్ ఆస్కార్ అందుకోవటం పట్ల యూనిట్‌కు అభినందనలు అని తెలిపారు. కాగా ఈచిత్రం విజువల్ వండర్‌గా ఉంటుందన్నారు. దీని క్రెడిట్‌అంతా ఆర్‌చంద్రుగారికే దక్కుతుదన్నారు. ఈ మూవీ అద్భుతంగా వచ్చిందన్నారు..ఈచిత్రాన్నిప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్, కోప్రొడ్యూర్ ఆర్కా సాయికృష్ణ, శ్రియాశరణ్ ప్రసంగించారు.

## ఉగాదికి వస్తున్నా.. విశ్వక్‌సేన్



విశ్వక్‌సేన్ తొలి పాన్‌ఇండియా మూవీ దాస్ కీ ధమ్కీ... ఈ నెల 22న విడుదల కానుంది.. మేకర్స్ ప్రమోషన్స్ జోరును పెంచారు.. తాజాగా కరీంనగర్‌లో పబ్లిక్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ఈచిత్రం ఈచిత్రం ట్రైలర్‌ను మంత్రి గంగుల కమలాకర్ లాంచ్ చేశారు.. ఈసందర్భంగా విశ్వక్‌సేన్ మాట్లాడారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుందన్నారు.. ఈనెల 17న జరిగే ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ఎన్టీఆర్‌గారు వస్తున్నారని అన్నారు. ఉగాదికి ఈనెల 22న ఈచిత్రం విడుదల అవుతుందన్నారు.. నేను పూర్తిగా నమ్మకంతో చెబుతున్నానని, వస్తున్నా కొడుతున్నా ఇది విశ్వక్‌సేన్ 2.0 అని అన్నారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్ బెజవాడ,నివేదా పేతురాజ్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరాటే రాజు, మహేష్, లియోన్ జేమ్స్ మాట్లాడారు.. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది..

## ప్రఖ్యాత నిర్మాణ సంస్థల ప్రాజెక్టుల్లో...

రోషన్ మేకా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో యువ నటుడు.. సీనియర్ నటుడు శ్రీకాంత్, నటి ఊహల కుమారుడు ..ఈ కుర్రాడు మొదట బాలనటుడిగా రుద్రమదేవి



చిత్రంలో తెరపై కన్పించారు. తర్వాత ప్రధాన పాత్రలో తొలిసారిగా నటించారు. నిర్మలా కాన్వెంట్ 2016లో.. మరియు త్తుమ నటుడిగా సైమా అవార్డును అందుకున్నారు.. తర్వాత డాక్టర్ కె.రాఘవేంద్రరావు పర్యవేక్షణలో గౌరి రోణంగి దర్శకత్వం వహించిన రొమాంటిక్ కామెడీ చిత్రం పెళ్లిసంద–డి చిత్రంలో హీరోగా నటించారు. రోషన్ మేకా నటనలో ప్రవేశించే ముందు అధికారికంగా శిక్షణ పొందారు. ముంబైలో బాలీవుడ్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గాపనిచేశారు. రోషన్ ఇప్పటికీ తన లుక్స్, ఆన్‌స్క్రీన్ ప్రెజెన్స్,డైలాగ్ డెలివరీతో తన విలువైన సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. పెళ్లిసంద–డి విజయం తర్వాత రోషన్ కొత్త సినిమాపై అంచనాలు పెరిగాయి.. ఈ యువ హీరో ఇపుడు వైజయంతీ మూవీస్ , వేదాంస్ పిక్చర్స్ ప్రొడక్షన్స్ చిత్రాలతో పఖ్యాత నిర్మాణ సంస్థ ల్లో రాబోతున్నాయని రోషన్ చాలా ఉత్సాహంగా వెల్లడించారు.

## గొప్ప సినిమా చేశానని అభినందిస్తున్నారు:

దిల్‌రాజు సారధ్యంలో శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత నిర్మించిన చిత్రం బలగం... ప్రియదర్శి, కావ్య కళ్యాణ్‌రామ్ హీరోహీరోయిన్లుగా నటించారు. ఈ మూవీని వేణు ఎల్దండి తెరకెక్కించారు.. మార్చి3న విడుదలైన ఈ చిత్రం హిట్ అయ్యింది.. ఈసందర్భంగా



ప్రియదర్శి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.చాలా మంది ఈచిత్రాన్ని చూసి ఓ గొప్ప చిత్రం అని అంటున్నారు. చాలా సంతోషంగా ఉంది.. మనిషిని లోలోతుగా కదిలించిన చిత్రమని అంటున్నారు. ఈచిత్రం స్టార్టింగ్‌లో నేను కూడ ఎంజాయ్ చేశాను. అప్పటికింకా బుడగ జంగం దేవర పాట రాలేదు. పాట యాడ్ చేసిన తర్వాత ఇంకా హార్ట్ టచింగ్‌గా అన్పించింది.. హాట్‌స్టార్‌లో సేవ్ ది టైగర్స్ వెబ్‌సిరీస్ చేశాను. సుయోధన అనే మరో సినిమాలో నటిస్తున్నాను.. ఇదొక క్రైమ్‌డ్రామా.. కొన్ని రోజులు మాత్రమే షూటింగ్ బ్యాలెన్స్ ఉంది..

## ఒక్కరోజులో కరోనా కేసులు 444, మృతి ఒక్కరు
### దేశంలో మొత్తం బాధితులు 4,46,90,936

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి 13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 444 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,90,936కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,56,345 మంది కోలుకోగా 3809మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,782కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,38,437కి చేరగా,79,89,462 మంది వరకు కోలుకున్నారు. 1,48,424మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,31,624కి చేరింది. అందులో 67,58,479మంది కోలుకున్నారు. 71,590మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్‌కేసుల సంఖ్య 40,74,788కి చేరింది. అందులో 40,33,955 మంది కోలుకున్నారు. 40,312మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,95,238కి చేరింది. అందులో 35,56,953 మంది కోలుకున్నారు. 38,050మంది మరణించారు.

## ఐపిఎస్ అధికారిణిని పెళ్లి చేసుకోనున్న పంజాబ్ మంత్రి



**చండీగఢ్, మార్చి13:** పంజాబ్ రాష్ట్ర విద్యాశాఖమంత్రి హర్జోత్‌సింగ్‌బెయిన్స్ త్వరలో వివాహం చేసుకోనున్నారు. పంజాబ్‌లో ఐపిఎస్ అధికారిణిగా పని చేస్తున్న జ్యోతియాదవ్‌తో ఆయన ఇటీవలే నిశ్చితార్థం జరిగిందని ఆమ్‌ఆద్మీ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ జంటకు ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్తార్‌సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల చివరి వారంలో వీరి వివాహం జరగనున్నది. ఆనంద్‌పూర్‌సాహిబ్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన హర్జోత్ పంజాబ్ విద్యాశాఖమంత్రిగా పని చేస్తున్నారు. 32యేళ్ల హర్జోత్..ఆప్ యువజన విభాగానికి నేతృత్వం వహించారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో సాహ్నేవాల్ నుంచి పోటీ చేసిన ఆయన ఓడిపోయారు. జ్యోతియాదవ్ మాన్సా జిల్లా ఎస్‌పిగా పని చేస్తున్నారు. పంజాబ్ కేడర్‌కు చెందిన జ్యోతియాదవ్ స్వస్థలం హర్యానాలోని గురుగ్రామ్. లూధియానా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా పని చేస్తున్న సమయంలో లూధియానా సౌత్ ఎమ్మెల్యే రాజీందర్ పాల్ కౌర్‌తో ఓ వివాదం ద్వారా జ్యోతి అందరి దృష్టిని ఆకర్షించారు. కౌర్ ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యే. గతేడాది జులైలో కౌర్ నియోజక పరిధిలో జ్యోతి ఆధ్వర్యంలో పోలీసులు కొందరు నేరస్థుల కోసం సోదాలు నిర్వహించారు. అయితే, ముందుగా తనకు ఆ సమాచారం ఎందుకు ఇవ్వలేదని జ్యోతితో కౌర్ వాదనకు దిగారు. ఆ తర్వాత ఇద్దరూ సర్దుకుపోయారు.

## గ్యాంగ్‌స్టర్ అతీక్‌అహ్మద్ భార్య హైకోర్టులో బెయిల్ పిటిషన్
### ఆమె కోసం గాలిస్తున్న యుపి పోలీసులు



**ప్రయాగ్‌రాజ్, మార్చి 13:** ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపి అతీక్ అహ్మద్ భార్య శాయిస్తా పర్వీన్ యాంటిసిపేటరీ బెయిల్ కోసం సోమవారం అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు ఆమె ఆచూకీ కోసం పోలీసులు రూ.25 వేల రివార్డు ప్రకటించారు. యుపిలో ఫిబ్రవరి 24న జరిగిన ఉమేశ్‌పాల్ హత్య కేసులో అతీక్ అహ్మద్, ఆయన సోదరుడు అష్రఫ్,శాయిస్తా పర్వీన్ నిందితులుగా ఉన్నారు. ప్రస్తుతం అతీక్ అహ్మద్ గుజరాత్ జైలులో ఉండగా, శాయిస్తా పర్వీన్, వీరి కుమారుడు అసద్‌సహా పలువురు నిందితులు పరారీలో ఉన్నారు. ఉమేశ్‌పాల్ భార్య ఫిర్యాదుతో పర్వీన్‌తోపాటు మిగతా నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. పర్వీన్ బెయిల్ పిటిషన్ మరో వారంలో విచారణకు రానున్నట్లు భావిస్తున్నారు. ఈ కేసులో తమ కుటుంబ సభ్యులను రాజకీయ దురుద్దేశాలతో ఇరికించారని, తాను అమాయకురాలినని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. పర్వీన్ కుమారుడు అసద్ నేపాల్‌కు పారిపోయినట్లు అనుమానిస్తున్నారు. అతనిపై రూ.2.5 లక్షల రివార్డును పోలీసులు ప్రకటించారు. 2005లో జరిగిన బిఎస్‌పి ఎమ్మెల్యే రాజుపాల్ హత్య కేసులో అతీక్ అహ్మద్ ప్రధాన నిందితుడు. ఈ కేసులో ముఖ్య సాక్షి అయిన ఉమేశ్‌పాల్‌తోపాటు ఆయన ఇద్దరు అంగరక్షకులను ఇటీవల కాల్చి చంపారు. ఈ హత్యాకాండకు పాల్పడిన ఐదుగురు షూటర్లలో అసద్ కూడా ఒకరు.

## ఇండిగోలో ప్రయాణికుడి మృతి



**న్యూఢిల్లీ, మార్చి 13:** దేశ రాజధాని ఢిల్లీ నుంచి దోహా బయల్దేరిన ఓ ఇండిగో విమానంలో మెడికల్ ఎమర్జెన్సీ చోటు చేసుకుంది. విమానంలో ప్రయాణిస్తున్న ఓవ్యక్తి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది విమానాన్ని వెంటనే దారిమళ్లించి పాకిస్థాన్‌లోని కరాచీలో అత్యవసరంగా దించేశారు. ల్యాండ్ అయిన తర్వాత ఎయిర్‌పోర్టు మెడికల్ బృందం ఆ ప్రయాణికుడిని పరీక్షించగా, అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించింది. దీంతో ఆ ప్రయాణికుడి మృతదేహంతో సహా విమానం తిరిగి ఢిల్లీఎయిర్‌పోర్టుకు చేరుకుంది. ఈ ఘటనపై ఇండిగో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. విమానంలోని ఇతర ప్రయాణికులను దోహా పంపించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. కాగా మృతుడు నైజీరియాకు చెందిన 60యేళ్ల అబ్దుల్లా అని గుర్తించారు. అతడి మరణానికి గల కారణాలపై పూర్తి స్పష్టత లేదు.

## ఢిల్లీ ఎమ్మెల్యేల జీతాలు 66శాతం పెంపు!



**న్యూఢిల్లీ, మార్చి 13:** ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశానికి ముందు ఎమ్మెల్యేల జీతాలు, అలవెన్సులు 66శాతానికిపైగా పెరిగాయి. గత యేడాది జులై 4వ తేదీన ఎమ్మెల్యేల జీతాలు పెంచుతూ ఢిల్లీ అసెంబ్లీ తీర్మానం చేసింది. ప్రస్తుతం ఆ నిర్ణయానికి భారత రాష్ట్రపతి ఆమోదం లభించింది. 12యేళ్ల తర్వాత ఢిల్లీ ఎమ్మెల్యేల జీతాలు పెరిగాయి. ఢిల్లీ ప్రభుత్వ లా డిపార్ట్‌మెంట్ నోటిఫికేషన్ ప్రకారం, ఎమ్మెల్యేలకు ఇప్పుడు నెలకు రూ.90వేలు లభించనుంది. గతంలో రూ.54వేలు మాత్రమే ఉన్న జీతాలు అమాంతం పెంచుతూ ఢిల్లీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్, ప్రతిపక్షనేతలకు కూడా జీతం, అలవెన్సులు నెలకు రూ.72వేల నుంచి రూ.లక్షా 70వేలకు పెంచినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఎమ్మెల్యేల మూలవేతనాన్ని నెలకు రూ.12వేల నుంచి రూ.30వేలకు, మంత్రులకు నెలకు రూ.20వేల నుంచి రూ.60వేలకు పెంచారు. రోజువారీ భత్యం కూడా రూ.1000 నుంచి రూ.1500కి పెంచారు. జులై 2022లో ఢిల్లీ అసెంబ్లీ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలను పెంచుతూ ఢిల్లీ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ ప్రతిపాదనకు రాష్ట్రపతి ఆమోదం లభించడంతో లా డిపార్ట్‌మెంట్ జీతాల పెంపునకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇక మాజీ శాసన సభ్యుల పెన్షన్లు కూడా పెరిగాయి. ఇంతకుముందు కేవలం నెలకు రూ.7,500 అందుకునే వారంతా ఇక నుంచి నెలకు 15వేల రూపాయలు అందుకోనున్నారు. జీతాల పెంపు తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ విప్ దిలీప్ కుమార్ పాండే స్పందించారు. ప్రస్తుతం ఎమ్మెల్యేల జీతాలు పెరిగినప్పటికీ, ఈ జీతాలు ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేల జీతాలతో పోలిస్తే తక్కువేనని గుర్తుచేశారు. 2015లో ఓ సారి ఢిల్లీ ప్రభుత్వం ఎమ్మెల్యేల జీతాలు పెంచడానికి ప్రయత్నించింది. 2.10 లక్షల నెల జీతం ఇవ్వాలని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను కేంద్ర హోంశాఖ కొట్టిపారేసింది.

# పుతిన్ ప్రత్యర్థి నవాల్నీ డాక్యుమెంటరీకి ఆస్కార్



**లాస్‌ఏంజెల్స్,మార్చి 13:** ఆస్కార్ 95 అవార్డుల్లో నవాల్నీ డాక్యుమెంటరీ చిత్రానికి ఒక ప్రత్యేకత ఉంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ విధానాలన్నిటీవ్రస్థాయిలో విమర్శించిన విపక్షనాయకుడు అలెక్సీ నవాల్నీపై ఈ డాక్యుమెంటరీని తీసారు. ఆదేశ ప్రతిపక్షనేత నవాల్నీ జీవితం ఆధారంగా తెరకెక్కించారు. అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్‌పై పోటీచేయడంతో దేశవ్యాప్తంగా ఆదరణ లభించింది. ఈక్రమంలోనే 2020లో సెర్బియా పర్యటనలో ఉన్నప్పుడు ఆయనపై విషప్రయోగం జరగడం సంచలనం సృష్టించింది. నవాలన్నీ నరాల్లోకి విషపూరిత ఇంజక్షన్‌ను ఎక్కించడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. జర్మనీలో కొన్నినెలలపాటు చికిత్స తీసుకని ప్రాణాలతో బయటపడ్డ ఆయన 2021లో జనవరిలో రష్యాకు వచ్చీరాగానే పోలీసులు ఆయన్ను ఎయిర్‌పోర్టులోనే అరెస్టు చేసారు. నిధులు దుర్వినియోగం సహా పలు అభియోగాలపై ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు అప్పట్లో రష్యా అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత ఆయనను కోర్టులో హాజరుపరచగా జైలుశిక్ష విధించింది.

46 యేళ్ల నవాల్నీ గడచిన రెండేళ్లుగా జైలులోనే ఉన్నారు. ఈ పరిణామాలు మొత్తంప్రపంచాన్ని ఆకర్షించాయి. ఈక్రమంలోనే నవాల్నీ రాజకీయ జీవితం, ఆయనపై విషప్రయోగం, అరెస్టు తదితర నిజజీవిత అంశాలు ఆధారంగా కెనడాకు చెందిన దర్శకుడు డేనియల్ రోహెర్ నవాల్నీపేరుతో ఓ డాక్యుమెంటరీ ఫిలిమ్ తెరకెక్కించారు. ఈ యేడాది ఈ చిత్రం ఆస్కార్‌కు నామినేట్‌కాగా ఉత్తమ డాక్యు మెంటరీ ఫీచర్‌ఫిలిమ్‌గా అకాడమీ అవార్డు సొంతంచేసుకుంది.

## గోవా రిసార్టులో పర్యాటకులపై కత్తులతో దాడి
# సిఎం ఆగ్రహం, నిందితుల అరెస్ట్





**పనాజీ, మార్చి 13:** గోవా బీచ్ సమీపంలో ఇటీవల ఢిల్లీ నుంచి వెళ్లిన పర్యాటకులపై జరిగిన దాడి ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. దాంతో, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హింసకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంజునా ప్రాంతంలోని ఓ రిసార్టు వద్ద జరిగిన ఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడగా, మిగతావారికి స్వల్ప గాయాలయ్యాయి. ఆదివారం స్పాజియో లీజర్ రిసార్ట్‌లోకి వెళ్లిన పర్యాటకులకు అక్కడి సిబ్బందితో స్వల్ప వాగ్వాదం జరిగింది. దాంతో, పర్యాటకులు మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. సిబ్బందిని మేనేజర్ చీవాట్లు పెట్టారు. దానిని మనసులో పెట్టుకున్న రోషన్(సిబ్బందిలో ఒకడు)..ఆ కుటుంబం రిసార్టు నుంచి బయటకు వచ్చిన సమయంలో తన స్నేహితులతో కలిసి పిడిగుద్దులు గుద్దడంతోపాటు కత్తులు, బెల్టులతో దాడి చేశాడు. ఈ దాడిలో జతిన్‌శర్మ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఆయన ఆ దాడికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. సిసిటివి ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించారు. రిసార్టులో రిసెప్షనిస్ట్‌గా పని చేసే రోషన్‌తోపాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరంతా అంజునా ప్రాంతానికి చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఈ కేసులో నిందితుల పట్ల పోలీసులు మెతకగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపించారు. దాంతో, దర్యాప్తు అధికారిపై ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించారు.

# పార్లమెంటును కుదిపేసిన 'అదానీ'రగడ

**న్యూఢిల్లీ, మార్చి 13:** హిండెన్‌బర్గ్ ఆదానీ వ్యవహారంపై పార్లమెంటు ఎలాంటి కమిటీనీ నియమించలేదని స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఈ వ్యవహారాలపై దర్యాప్తు చేస్తోందని లోక్‌సభలో మంత్రి ప్రహ్లాద్‌జోషి వివరించడంతో విపక్షాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో రెండోవిడత సమావేశాలు తొలిరోజే విపక్ష సభ్యుల గందరగోళంతో సభలువాయిదాపడ్డాయి. ఆదాని వ్యవహారంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని విపక్షాలు మొత్తం పట్టుబట్టాయి. అయితే దీనిపై ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్‌చౌదరి మాట్లాడుతూ ఇండోనేసియా బొగ్గును ఆదాని దిగుమతి చేసుకోవడంపై ప్రత్యేక దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఆదాని అంశంపై విపక్ష సభ్యులు అనేకమంది పలు ప్రశ్నలను ప్రభుత్వానికి సంధించారు. వీటిపై మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆదానిగ్రూప్, హిండెన్‌బర్గ్ ఆరోపణలపై విచారణ ఏదైనా నిర్వహించారా అన్నదానికి మంత్రి నో అని సమాధానం ఇచ్చారు. జనవరి 24వ తేదీ నివేదికలో అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్బర్గ్ రీసెర్చి ఆదాని గ్రూప్ స్టాక్ అవకతవకలకు పాల్పడిందని, అకౌంటింగ్ మోసాలు చేసిందని ఆరోపించారు. డొల్లకంపెనీల సాయంతో స్టాక్‌ధరలను ఒక్కసారిగా పెంచి చూపించిందన్నారు. అయితే హిండెన్‌బర్గ్ ఆరోపణలను ఆదాని ఖండించింది. ఇవన్నీ నిరాధారమని, వ్యూహాత్మకంగా తమ గ్రూప్ కంపెనీలను దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రగా అభివర్ణించింది. ఆదాని గ్రూప్‌లోని తొమ్మిది లిస్టెడ్ కంపెనీలు 60శాతం మార్కెట్ విలువలు నష్టపోయాయయని హిండెన్‌బర్గ్ నివేదికవచ్చిన వెంటనే ఇవన్నీ కూలబడ్డాయని చెప్పారు. అలాగే సెబీ సెక్యూరిటీ మార్కెట్ల నియంత్రణ సంస్థ అని అంతేకాకుండా ఇందుకు సంబంధించి స్థిరమైన లావాదేవీల నిర్వహణకు గాను ఇన్వెస్టర్ల సొమ్ముకు భద్రత కల్పించేందుకు సెబీ పర్యవేక్షణ చేస్తుందని మంత్రి చౌదరి వివరించారు. ఎలాంటి ఆరోపణలు ఉల్లంఘనలు వెల్లువెత్తినా సెబీ ఏసంస్థపైన అయినా దర్యాప్తుచేస్తుందని అన్నారు. అందువల్ల ఆదాని గ్రూప్ కంపెనీలపై వచ్చిన మార్కెట్‌ల ఆరోపణలపై దర్యాప్తుజరుగుతున్నదని చెప్పారు. అంతకుమించి మంత్రి వివరాలు ఇవ్వకపోవడంతో విపక్షాలు మళ్లీ తీవ్ర నిరసన తెలిపాయి. ఇండోనేసియానుంచి ఆదానిగ్రూప్ బొగ్గు దిగుమతులకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం విచారణకు ఆదేశించింది. బాంబే హైకోర్టు ఆదాని గ్రూప్‌కు ఇచ్చిన ఊరట ఉత్తర్వులపై స్టేవిధించింది. బాంబే హైకోర్టు వివిధ దేశాలకు పంపించిన ఎల్‌ఆర్‌లనుంచి ఊరటనిచ్చింది. వీటన్నింటినీ సుప్రీం నిలిపివేసి డిఆర్‌ఐ విచారణకు ఆదేశించింది. ఇక హిండెన్‌బర్గ్ ఆరోపణలపై చౌదరి మాట్లాడుతూ సెబీ ఇప్పటికే సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చిందని, ఇప్పటికే ఆరోపణలపై విచారణ జరుగుతోందని, మార్కెట్ కార్యకలాపాలపైనా దర్యాప్తుచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈనెల 2వ తేదీనే సెబీని దర్యాప్తుపూర్తి చేయాలని, రెండు నెలల్లోపు నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. బిఎస్‌ఇ సెన్సెక్స్‌లో ఆదాని గ్రూప్‌సంస్థల మార్కెట్ విలువలు 60 శాతానికిపైగా నష్టపోయాయయని, బిఎస్‌ఇ సెన్సెక్స్‌లో ఈగ్రూప్ విలువ మొత్తం ఒకటిశాతంగా నిఫ్టీలో ఉందని అన్నారు. ఇక ప్రభుత్వరంగంలోని జీవితబీమాసంస్థ ఆదానిగ్రూప్‌నకు 6182.64 కోట్ల రూపాయలు ఆదానికి ఇచ్చిందని వివరించారు. ఐదు ప్రభుత్వరంగ బీమా సంస్థలు కూడా ఈ గ్రూప్‌నకు ఎలాంటి రుణం, నిధుల అందచేత లేదని వివరించాయన్నారు.

# ఆస్కార్ అవార్డులు పొందిన చిత్రాల జాబితా



**లాస్‌ఏంజెల్స్, మార్చి 13:** అంగరంగ వైభవంగా సాగిన ఆస్కార్ అవార్డుల వేడుకలో ఈసారి తెలుగు చలనచిత్రం ప్రపంచస్థాయిలో తన సత్తాను చాటింది. ఉదయం ఐదున్నర గంటల నుంచి లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీథియేటర్‌లో ప్రారంభం అయిన అవార్డుల పంపిణీ అత్యంత అట్టహాసరంగా జరిగింది. ఈ అవార్డుల్లో అత్యధికంగా ఎవ్రిథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్ చిత్రం ఏడు అవార్డులను సొంతంచేసుకుని 2023 షో టాపర్‌గా నిలిచింది. ఆర్‌ఆర్‌ఆర్ తో పాటు ది ఎలిఫెంట్ విస్పరర్స్ మనదేశానికి రెండు అవార్డులు తెచ్చిపెట్టాయి. 95వ అకాడమీ అవార్డులు అందుకున్న వ్యక్తులు చిత్రాల జాబితాను ఆస్కార్ నామినేషన్ ప్రకటించింది.

**ఉత్తమచిత్రంగా ఎవ్రిథింగ్ ఎవ్రీవేర్ ఎట్‌వన్స్,**
**ఉత్తమనటి:** మిచెల్‌యో (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్‌ఎట్‌వన్స్)
**ఉత్తమ నటుడు :** బ్రెండన్ ఫ్రేజర్(దివేల్)
**ఉత్తమ దర్శకుడుగా** డేనియల్ క్వాన్, డేనియల్ షినెర్ట్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్)
**ఉత్తమ ఒరిజినల్‌సాంగ్‌గా** నాటునాటు (ఆర్‌ఆర్‌ఆర్)
**ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్** నవాల్నీ
**ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే:** ఉమెన్ టాకింగ్
**ఉత్తమ ఒరిజినల్‌స్క్రీన్‌ప్లే :** ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్,
**ఉత్తమ కాస్ట్యూమ్స్ డిజైన్:** బ్లాక్‌పాంథర్ వకాండ ఫరెవర్
**ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్‌ఫిలిమ్** ఆల్‌క్వైట్ ఇన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్
**ఉత్త సహాయనటుడుగా** కే హుయ్‌క్వాన్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్')
**ఉత్తమ యానిమేటెడ్‌ఫీచర్:** గిల్లెర్మో డెల్ టోరోస్ పినోచియో
**ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్:** అవతార్ దివే ఆఫ్ వాటర్
**ఉత్తమ సినిమాటోగ్రఫీ:** ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్
**ఉత్తమసహాయనటిగా :** జామీ లీకర్టిస్(ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్'
**ఉత్తమ ఫిలిం ఎడిటింగ్:** ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్
**ఉత్తమస్కోరు:** ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్
**ఉత్తమసౌండ్:** టాప్‌గన్ మావెరిక్
**ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్:** ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్
**ఉత్తమ మేకప్:** హెయిర్ స్టైలింగ్: దివేల్
**ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్‌సబ్జెక్ట్:** ది ఎలిఫెంట్ విస్పరర్స్
**ఉత్తమ షార్ట్‌ఫిలిం యానిమేటెడ్:** దిబాయ్ ది మోల్ దిఫాక్స్ అండ్‌ది హార్స్
**ఉత్తమ షార్ట్‌ఫిల్మ్ లైవ్ యాక్షన్ :** యాన్ ఐరిష్ గుడ్‌బై చిత్రాలకు దక్కాయి.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు
## రికవరీలు పెరుగుతున్నా తగ్గని కొత్తకేసులు
## 68.16 కోట్ల మంది బాధితులు, 68.12 లక్షల మృతులు


**జెనీవా, మార్చి 13:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి .సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.16 కోట్లమందికికరోనాసోకి 68.12 లక్షలమందిచనిపోయారు. మరో 40,314 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.69 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.22 లక్షలమంది చనిపోయారు. మరో 6446 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.72 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.15 లక్షలమంది చనిపోయారు. మరో 7531 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.02 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో 21.47 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.38 లక్షలమంది చనిపోయారు. మరో 15,549 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.80 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,185 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,07,312 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,610 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,64,250 మందిపరిస్థితి మరింతగా విషమించిందని తెలుస్తోంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్ల మందికిపైగా బాధితులుంటే వారిలో 26,243 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్ల మందికిపైగా రికవరీలుంటే వారిలో 1,39,648 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు ఆదేశాలు ప్రకటించాయి.

## సొంత పట్టణాన్ని నిర్మించనున్న ఎలాన్ మస్క్



**టెక్సాస్, మార్చి 13:** ప్రపంచ కుబేరుడు, అమెరికాకు చెందిన ఎలాన్ మస్క్ సొంతంగా ఓ పట్టణాన్ని నిర్మించేందుకు ప్రణాళికను రూపొందించారని వాల్‌స్ట్రీట్ జర్నల్ తెలిపింది. టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్‌కు సమీపంలో 3500 ఎకరాల భూమిని మస్క్‌కు సంబంధించిన కంపెనీలు కొనుగోలు చేశాయి. 'స్నెయిల్ బ్రూక్' పేరుతో పట్టణాన్ని నిర్మించే పనుల్లో మస్క్ నిమగ్నమయ్యారని ఆ కథనం పేర్కొంది. మస్క్‌కు చెందిన కంపెనీలైన టెస్లా, బోరింగ్ కంపెనీ, స్పేస్ ఎక్స్‌లకు సంబంధించిన ఉత్పత్తి కేంద్రాలన్నీ ఆస్టిన్‌కు సమీపంలోనే ఉన్నాయి. 100కుపైగా ఇళ్లను కొత్త పట్టణంలో నిర్మించనున్నారు. వాటిని తమ సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు మార్కెట్ ధర కంటే తక్కువ రేట్‌కు అద్దెకు ఇచ్చే ప్రణాళికను మస్క్ రూపొందించినట్లు తెలుస్తోంది. ఆ పట్టణంలో స్విమ్మింగ్‌పూల్, జిమ్, క్రీడామైదానం లాంటి ఇతర ఏర్పాట్లు కూడా చేయనున్నారు. టెస్లా ప్రధాన కార్యాలయంతోపాటు తన వ్యక్తిగత నివాసాన్ని కాలిఫోర్నియానుంచి టెక్సాస్‌కు మారుస్తానని గతంలోనే మస్క్ ప్రకటించడం గమనార్హం. మస్క్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌ను కొందరు ఊహాస్వర్గం(యుటోపియా)గా వర్ణిస్తున్నారు. 16వ శతాబ్దానికి చెందిన బ్రిటీష్ సామాజిక తాత్వికుడు థామస్ మోర్ తన యుటోపియా అనే గ్రంథంలో ఓ ఊహాస్వర్గం గురించి వర్ణించాడు.

## థాయ్‌లాండ్‌లో వాయుకాలుష్యంతో 2 లక్షలమంది ఆస్పత్రుల్లో చేరిక



**బ్యాంకాక్, మార్చి 13:** థాయ్‌లాండ్‌లో గాలి కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. వాయు కాలుష్యం వల్ల గతవారం 13 లక్షలమంది అస్వస్థకు గురికాగా, వారిలో దాదాపు రెండు లక్షలమంది ఆస్పత్రుల్లో చేరారని థాయ్‌లాండ్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. వాహన కాలుష్యం, పరిశ్రమల నుంచి విడుదలయ్యే కర్బన ఉద్గారాలు, పంట వ్యర్థాలు తగులబెట్టడం వల్ల వెలువడే పొగ కారణంగా థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో గాలి నాణ్యత తీవ్రంగా పడిపోయింది. దాంతో, గర్భిణీ స్త్రీలు, పిల్లలు బయటకు రావొద్దని అక్కడి ఆరోగ్యశాఖ సూచించింది. 50 జిల్లాల్లో గాలి కాలుష్యం సురక్షితంకాని 2.5 పిఎం స్థాయికి పడిపోయింది. గాలిలో ఉండే అతి సూక్ష్మ ధూళి కణాలు మనిషి రక్తంలో చేరి శరీర అవయవాలను దెబ్బతీస్తాయి. ప్రస్తుతం థాయ్‌లాండ్‌లో వాయు కాలుష్యం ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయించిన ప్రామాణికాలను దాటిపోయింది. అందుకే తమ దేశ ప్రజలను ఇంటి నుంచే పని చేయాలని, ఓవేళ బయటకు వస్తే ఎన్ 95 మాస్కులు ధరించాలని సూచించామని థాయ్ ఆరోగ్యశాఖ పేర్కొంది. పిల్లలు గుమికూడే పాఠశాలలు, పార్కులులాంటి చోట్లో నో డస్ట్ రూమ్స్ పేరుతో ఎయిర్ ప్యూరిఫయర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. బ్యాంకాక్ తర్వాత చియాంగ్‌మై నగరంలో వాయు కాలుష్యం అధికంగా ఉన్నట్లు వెల్లడించింది.

## గతేడాది బ్రిటన్‌లోకి 683మంది భారతీయుల అక్రమ వలస

**లండన్, మార్చి 13:** గతేడాది 683మంది భారతీయులు తమ దేశంలోకి అక్రమంగా ప్రవేశించారని బ్రిటన్ హోంశాఖ నివేదికలో పేర్కొన్నారు. యుకె లోకి అక్రమ వలసలు పేరుతో ఈ నివేదికను వెల్లడించారు. భారత్ నుంచి అక్రమ వలసలు అంతకుముందు రెండేళ్లతో పోలిస్తే ఈ సంఖ్య అత్యధికమని తెలిపారు. 2020లో 64మంది, 2021లో 67మంది భారతీయులు బ్రిటన్‌లోకి చొరబడ్డారని పేర్కొన్నారు. బ్రిటన్‌లోకి అక్రమంగా ప్రవేశించినవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, వారిని శరణార్థులుగా పరిగణించబోమని ఆ దేశప్రధాని రిషి సునాక్ ఇటీవల అక్కడి పార్లమెంట్‌లో స్పష్టంచేశారు. ఇంగ్లీష్ ఛానల్ ద్వారా చిన్నపడవల్లో బ్రిటన్‌లోకి భారతీయులు ప్రవేశిస్తున్నట్లుగా తెలుస్తోంది.

## చైనాను వణికిస్తున్న ఇన్‌ఫ్లూయెంజా
### కరోనా తరహా లాక్‌డౌన్‌లు



**బీజింగ్, మార్చి 13:** ఇన్‌ఫ్లూయెంజా కేసులు రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న కారణంగా చైనా హడలెత్తిపోతోంది. దీంతో నివారణ చర్యగా జియాన్ నగరంలో కరోనా లాక్‌డౌన్ తరహా ఆంక్షలు విధిస్తున్నారు అధికారులు. గత వారంతో పోలిస్తే పాజిటివిటీ రేటు 25.1 శాతం నుంచి 41.6 శాతానికి పెరిగినట్లు చైనా అంటువ్యాధుల నియంత్రణ కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు కొవిడ్ పాజిటివిటీరేటు 5.1శాతం నుంచి 3.8శాతానికి పడిపో యింది. ఇన్‌ఫ్లూయెంజా వ్యాప్తిని నియంత్రించేందుకు కరోనాకు తీసుకున్న చర్యలే తీసుకుంటామని అధికారులు తెలిపారు. స్కూళ్లు, వ్యాపార కార్యకలా పాలు మూసివేస్తున్నట్లు వెల్లడించారు. జియాన్ నగరంలో దాదాపు 1.3 కోట్ల మంది నివసిస్తున్నారు. అధికారుల లాక్‌డౌన్ నిర్ణయాన్ని వీరు వ్యతిరేకిస్తు న్నారు. లాక్‌డౌన్ విధించడం కంటే వ్యాక్సిన్ ఇవ్వడం ఉత్తమమని జియాంగ్ నగరవాసులు చెబుతున్నారు. వ్యాపార కార్యకలాపాలు నిలిపివేస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.

## రైతుల ఆత్మహత్యలు: 'మహా'మంత్రి వ్యాఖ్యలపై
## ప్రతిపక్షాల మండిపాటు, క్షమాపణకు డిమాండ్



**ముంబయి, మార్చి 13:** రైతుల ఆత్మహత్యలపై మహారాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అబ్దుల్ సత్తార్ చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రైతులు ఆత్మహత్యలు చేసుకోవడంలో కొత్తదనమేమీ లేదు, అలాంటి సంఘటనలు ఎన్నో యేళ్లుగా జరుగుతున్నవే అని సత్తార్ అన్నారు. ఆదివారం తన నియోజకవర్గమైన సిల్లాడ్ ప్రాంతంలో పంట నష్టాలను పరిశీలించేందుకు వెళ్లినసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రైతుల కోసం తమ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని, కేవలం ఒక్క రూపాయికే పంటల బీమా కల్పిస్తున్నదని సత్తార్ అన్నారు. సత్తార్ వ్యాఖ్యల్ని కాంగ్రెస్, ఎన్‌సిపి, శివసేన(ఉద్ధవ్ వర్గం) నేతలు ఖండించారు. రైతుల కష్టాలను అపహాస్యం చేసేలా మాట్లాడటం తగదని ఎన్‌సిపి నేత అజిత్ పవార్ అన్నారు. రైతులకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నానాపటోలే డిమాండ్ చేశారు. వివాదాస్పద వ్యాఖ్యలకు సత్తార్ కొత్తేమీ కాదని, గతంలోనూ ఆయన ఇలాంటి మతితప్పిన మాటలు మాట్లాడారని శివసేన(ఉద్ధవ్ వర్గం) నేత భాస్కర్ జాదవ్ అన్నారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందనేందుకు మంత్రి చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని జాదవ్ అన్నారు. శివసేన చీలిపోయిన తర్వాత షిండే వర్గంలో చేరిన సత్తార్..గతేడాది నుంచి పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. మహారాష్ట్రలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫలితాల విషయంలో మోసం జరిగినట్లు తేలడం, అందులో తన ఇద్దరు కుమార్తెలు డిబార్ కాగా, సత్తార్ స్పందించిన తీరు వివాదాస్పదమైంది. ఉద్ధవ్ థాకరే కుమారుడు ఆదిత్యథాకరేను చోటాపప్పు అంటూ కామెంట్ చేయడంపైనా ఉద్ధవ్ వర్గం కార్యకర్తల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది.

# అనిల్ మెప్పు కోసమైతే జీవితాంతం బాధపడాలి

## ఓవర్ యాక్షన్ చేస్తున్న సిఐ నాయక్

## హెచ్చరించిన టిడిపి నేతలు

**నెల్లూరు మార్చి 13, ప్రభాతవార్త:** పోలింగ్ బూత్ పరిధిలో ఒక ఓటరు పేరు నమోదులో చిన్న మార్పు జరిగితే ఆ విషయమై శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోలింగ్ బూత్ ఏజెంట్ మాట్లాడుతుండగానే 6వ పట్టణ సీఐ రాములునాయక్ కావాలనే కల్పించుకుని తమను బెదిరించి, భయపెట్టి, నోటికొచ్చినట్లు మాట్లాడి మమ్మల్ని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డాడని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, అబ్దుల్‌అజీజ్‌లు ఆరోపించారు. సోమవారం తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న విషయం విదితమే. నెల్లూరు నగరంలోని పలు బూత్‌ల్లో ఓటింగ్ ఎలా జరుగుతోందో పరిశీలించేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర వైద్యవిభాగ అధ్యక్షుడు జెడ్.శివప్రసాద్‌లు పరిశీలించేందుకు నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో వారు తమ ఓటును వేసి తిరిగి వెళుతున్న సమయంలో, అక్కడ ఓటరు పేరు సరిగా ఉండకపోవడంతో దానిని గురించి ఓటరు, బూత్‌లతో రవిచంద్ర, అజీజ్‌లు పోలీసులకు, అధికారులకు, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ఆ సమస్యను పరిష్కరించుకుంటున్న తరుణంలో సీఐ రాములు నాయక్ లా అండ్ ఆర్డర్ సమస్య అక్కడ లేకపోయినా ఆయనే లా అండ్ ఆర్డర్ సమస్యను సృష్టించే స్థాయికి చిన్న సమస్యను తీసుకుపోయారా మాట్లాడడం హేయమైన చర్యన్నారు. సీఐ రాములు నాయక్ నగరానికి వచ్చిన నాటి నుంచే మాజీమంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ మాటలే వేదంగా, వారి కనుసన్నల్లో పనిచేస్తున్నాడని వారు మండిపడ్డారు. ఓటర్ లిస్టులో పేరు తప్పుందని దానిని పరిష్కరించేందుకు బూత్‌లోని అధికారులతో మాట్లాడుతుంటే తీవ్రంగా తమని దుర్భాషలాడారన్నారు. అలాగే మొబైల్ ఫోను లోపలికి తీసుకుని పోకూడదంటూ ఓటర్లని తిప్పి పంపించేస్తున్నాడని వారు ఆరోపించారు. ప్రజలు కడుతున్న పన్నులను జీతాలుగా తీసుకుంటూ, అధికార పార్టీ ఎమ్మెల్యే, మాజీమంత్రులకు రాములునాయక్ వత్తాసు పలుకుతున్నాడని విమర్శించారు. నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ దగ్గర మెప్పు పొందేందుకు, సీఐ ప్రతిపాది టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నాడని, అనిల్‌కు మించి తానే అన్ని అయినట్లు రాములునాయక్ ప్రవర్తిస్తున్నాడని దుయ్యబట్టారు. ఈ జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను రక్షించాల్సిన పోలీసులే, అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని వారు ధ్వజమెత్తారు. రాబోయేది తమ పార్టీయేనని, అధికారంలోకి వచ్చిన మరుక్షణం అవినీతిపరులైన అధికారులను, నాయకులను ఎవ్వరిని విడిపెట్టబోమని వారు హెచ్చరించారు. ఇలాగే ఓవర్ యాక్షన్ చేస్తే జీవితాంతం నువ్వు బాధపడాల్సి వస్తుందని సీఐ రాములునాయక్‌ను వారు తీవ్రంగా హెచ్చరించారు. వారితోపాటు నాయకులు, కార్యకర్తలు ఓటింగ్ ఎలా జరుగుతుందో పరిశీలించారు.



# పోటెత్తిన పట్టభద్రులు

### గణనీయంగా పెరిగిన ఓటింగ్ శాతం
### బారులు తీరి ఓట్లు వేసిన ఓటర్లు
### ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ
### ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

**అనంతపురం, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల ప్రక్రియలో పెద్ద ఎత్తున ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల స్థానానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సోమవారంఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రక్రియ ప్రేశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే పెద్దఎత్తున పట్టభద్రులు, ఉపాధ్యాయులు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తే.. అనంతపురం జిల్లా పట్టభద్రులు 76.29 శాతం, ఉపాధ్యాయులు 91.84 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తే పట్టభద్రుల స్థానానికి కడప జిల్లాలో 60.89, అన్నమయ్య జిల్లాలో 68.31, సత్యసాయి జిల్లాలో 75.31 శాతం, కర్నూలు జిల్లాలో 59.37శాతం, నంద్యాల జిల్లాలో 70.90శాతం ఓటింగ్ నమోదైంది. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కడప జిల్లాలో 85.24 శాతం, అన్నమయ్య జల్లాలో 93.36 శాతం, సత్యసాయి జిల్లా 92.71 శాతం, కన్నూలు జిల్లాలో 90.26శాతం, నంద్యాల జిల్లాలో 93.63 శాతం ఓటింగ్ ప్రక్రియ నమోదైంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణ పట్టభద్రులతోపాటు ఉపాధ్యాయులు, పలువురు ప్రజా ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతపురం నగరంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ సభ్యులు తలారిరంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మలు తమ ఓటు హక్కును వనియెాగించుకోగా, ఆయా నియో జకవర్గ పరిధిల్లో ఎమ్మెల్యేలతో పాటు ప్రతిపక్ష పార్టీల నేతలు తమ ఓటు హక్కును విని యోగించు కున్నారు. అదే విధంగా ఓటింగ్ ప్రక్రియను బరిలో ఉన్న అభ్య ర్థులతో పాటు పలు వురు ప్రజా ప్రతి నిధులు ప్రతిపక్ష పార్టీల నేతలు పర్యవేక్షించారు. ఓటింగ్ ప్రక్రియ తమకు అనుకూలంగా ఉందా లేదా అంటూ పోలింగ్ బూతుల వద్ద ప్రజా ప్రతినిధులు, నేతలు ఆరా తీశారు. జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ఆయా జిల్లాల ఎన్నికల అధికారులతోపాటు జిల్లా ఎస్పీలు నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. చిన్న చిన్న సమస్యలు మినహా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఓటింగ్ ప్రక్రియ ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకుంటున్నారు.

కాగా పెద్ద ఎత్తున జరిగిన ఓటింగ్ ప్రక్రియ అధికార పార్టీకి అనుకూలమా, ప్రతిపక్ష పార్టీలకు అనుకూలమా అన్నది 16న నిర్వహించే కౌంటింగ్‌లో తేలనుంది.

## సమస్య పరిష్కరించకపోతే జలదీక్ష చేస్తా



### ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

**నెల్లూరు(హరనాథపురం), మార్చి13,ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు రూరల్ పొట్టేపాలెం ములుముడి కలుజుపై వంతెన సమస్యను పరిష్కరించకపోతే జలదీక్షచేపడతానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లడుతూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. జగనన్న కాలనీ లో కనీస వసతుల కల్పన,రైతుల భూ పరిహారం,గిరిజనులు,మైనారిటీ ముస్లింలు, దళితుల పాఠశాలల పనులు పూర్తి తదితర సమస్యలపై నిరంతరం పోరాడతానని తెలిపారు.మార్చి 30వ తేదీలోపు పొట్టేపాలెం ములిముడి కలుజుపై వంతెనలకు ప్రభుత్వం పరిష్కారం చూపకపోతే ఏప్రిల్ 6 వ తేదీన జలదీక్ష చేపడతానని ప్రకటించారు.

# చిత్తూరు జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

### పట్టభద్రుల స్థానంలో 79.48 శాతం, ఉపాధ్యాయ స్థానంలో 89.07 శాతం పోలింగ్ - పట్టభద్రుల స్థానంలో 54,152 ఓట్లకు 43,039 ఓట్లు పోల్ - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో 3,887 ఓట్లకు 3,467 ఓట్లు నమోదు

**చిత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త:** ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంకు సోమవారం చిత్తూరు జిల్లాలో జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పురస్కరించుకొని పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తు చేపట్టడంతో ఈ పోలింగ్ ప్రశాంతం అయ్యింది. చిత్తూరు జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంకు సంబంధించి సాయంత్రం 4 గంటల వరకు 89.07 శాతం ఓట్లు పోల్ అయ్యాయి. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంకు సంబంధించి జిల్లాలో 79.48 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 31 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన ఈ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ఉదయం 8 గంటలకు మందకొడిగా పోలింగ్ ప్రారంభం కాగా ఆపై పోలింగ్ ప్రక్రియ ఊపందుకొంది. పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్ర ఓటర్లు అత్యధిక సంఖ్యలో చేరుకొని ఓటు వేయడానికి క్యూ లైన్లలో వేచి చూడటం చేశారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 4 గంటలైనా పోలింగ్ కోసం ఓటర్లు వేచి వుండటంతో అప్పటి వరకు పోలింగ్ కేంద్రం లోపలికి వచ్చిన ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశంను ప్రిసైడింగ్ అధికారులు కల్పించారు. జిల్లాలో సోమవారం జరిగిన పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో 54,152 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి వుండగా సాయంత్రం 4 గంటల వరకు 43,039 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ఇందులో పురుషులకు సంబంధించి మొత్తం 35,189 ఓట్లు పోల్ కావాల్సి వుండగా 28,285 పురుషులు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం పరిధిలో 18,960 మహిళలు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి వుండగా 14,754 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకొన్నారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంకు సంబంధించి మొత్తం 3,887 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి వుంటే పోలింగ్‌కు 3,462 మంది ఉపాధ్యాయులు హాజరై ఓటు హక్కు ఉపయోగించుకొన్నారు. ఇందులో 2,341 పురుష ఓటర్లు ఓటు వేయాల్సి వుండగా 2,117 మంది ఉపాధ్యాయులు హాజరై ఓటు హక్కును సద్వినియోగం చేసుకొన్నారు. అలాగే 1,546 మంది మహిళా ఉపాధ్యాయులు ఓటింగ్‌లో పాల్గొనాల్సి వుండగా 1,345 మహిళా ఓటర్లు ఓటింగ్‌కు హాజరై ఓటు వేశారు.



ఓటు హక్కును వినియోగించుకొని వేలికి ఇంక్ మార్కు చూపుతున్న కలెక్టర్ హరినారాయణన్

# తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

### స్వల్ప సంఘటనలు, వివాదాలు
### 70శాతం మేర పోలింగ్ నమోదు

**నెల్లూరు(కందుకూరు),మార్చి13,ప్రభాతవార్త:** స్వల్ప సంఘనటలు,వివాదాలు నడుమ తూర్పు రాయలసీమ శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలోని 6 పార్లమెంట్, 36అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ ఎన్నికలు సోమవారం జరిగాయి.ఈ స్థానంలో 3,81,181మంది పట్టుభద్రుల ఓటర్లు ఉన్నారు. ఈ మూడు జిల్లాల పరిధిలో 70శాతం పోలింగ్ జరిగినట్లు రిటర్నింగ్ అధికారి సోమవారం రాత్రి 8గంటలకు ప్రకటించారు. చిత్తూరు జిల్లాలో 70శాతం, ప్రకాశంలో 69శాతం, నెల్లూరు జిల్లాలో 63.82శాతం మేర ఓట్లు నమోదైయ్యాయి.సాయంత్రం 5గంటల వరకు సాగిన ఈ సమరంలో ఈ నియోజకవర్గ పరిధిలో 70శాతం మేర పట్టుభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.ఇక ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి 98శాతం ఓట్లు నమోదైయ్యాయి. 27,694 మంది ఓటర్లు ఉండగా ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం జరిగింది. తూర్పు రాయలసీమ పరిధిలో ఓటర్ల కోసం 453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2,596బ్యాలెట్ బాక్స్‌లను వినియోగించారు.ఈ ఎన్నికల కోసం 2,180మంది సిబ్బంది పనిచేశారు.కాగా వైసిపి,టిడిపి పార్టీల కార్యకర్తల మధ్య కొంత వివాదాలు చోటుచేసుకున్నాయి.తిరుపతి పట్టణంలో దొంగ ఓట్లు చేర్పించి పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటు వేయడానికి రావడంతో టిడిపి శ్రేణులు అడ్డుకోవడం జరిగింది.సంజయ్‌నగర్ కాలనీ, జీవకోన, మంగళం, బిటిఆర్ కాలనీ, శెట్టిపల్లి ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాల్లో స్వల్ప ఘర్షణలు చోటుచేసుకున్నాయి. నెల్లూరు నగరంలో ఒక పోలింగ్ కేంద్రం వద్దకు టిడిపి అధ్యక్షులు అజీజ్ ఓటు వేయడానికి రావడం ఆయనను పోలీసులు అను మతించకపోవడంతో వివాదం ఏర్పడింది. బీదా రవిచంద్ర కూడా పోలీసులతో వాగ్వాదం జరిగింది. నెల్లూరు జిల్లా కావలిలో పోలింగ్ కేంద్రంలో టిడిపి,వైసిపి శ్రేణుల మధ్య వివాదం నెలకొని సర్ధుమనిగింది. జిల్లాకేంద్రమైన ఒంగోల్ సెయింట్ థెరిస్సా పోలింగ్ కేంద్రం వద్ద టిడిపి శ్రేణులపై పోలీసులు లాఠీ చార్జి చేశారు. వైసిపి, టిడిపి శ్రేణులు ఘర్షణకు దిగాయి. ఈ ఘటనలో టిడిపి శ్రేణులు కొంతమంది గాయపడ్డారు. పట్టుభద్రులు ఎన్నికల కోసం చాలాచోట్ల బారులుతీరారు. వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడంతో తమ ఓటు హక్కును వినియోగించు కోవడం జరిగింది.ఉదయం 8గంటలకే అన్ని కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరడం గమన్వారం.పలు నియోజక వర్గాల్లో పట్టణ ప్రాంతాల్లో జరిగిన ఓటింగ్ సరళి ఒక రకంగానూ,గ్రామీణ ప్రాంతాల్లో మరో రకంగానూ ఓటింగ్ శాతం నమోదైంది.



కౌంటింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్‌లు

## వచ్చే ఎన్నికల్లో బిసిలకు 90 సీట్లు కేటాయించాలి

**విజయవాడ, మార్చి 13, ప్రభాతవార్త :** జనాబా దామాషా ప్రకారం వచ్చే ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ బిసిలకు 90 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని ఓబిసి సంఘం జాతీయ అధ్య క్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బిసిలకు 90 అసెంబ్లీ స్థానాలు తన పార్టీ తరపున కేటాయించే అంశంపై మచిలీపట్నం సభలో రాజకీయ విధాన ప్రకటన చేయాలని డిమాండు చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బిసి కులాల జనగణనను వార్డు, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా చేపట్టేందుకు అసెంబ్లీలో 'బిసి' బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్‌లో తెలిపారు. చట్ట సభలలో ఓబిసి రిజర్వేషన్ల సాధనకోసం ఎంపి ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో ఏప్రిల్ 4న ఛలో ఢిల్లీ నిర్వహి స్తున్నట్లు వరప్రసాద్ తెలిపారు. ఆ క్రమంలో ఓబిసి సంక్షేమ సంఘం శిక్షణా తరగతుల రాష్ట్ర సమన్వ య కర్తగా మారం శ్రీప్రియ, మహిళా సంఘం విజ య వాడ నగర అధ్యక్షురాలిగా షేక్ నాగూర్‌బీ'లను నియ మించారు. ఏప్రిల్ 24న గుంటూరు ఓబిసి సంక్షేమ సంఘం ఏపి రాష్ట్ర మహాసభలు నిర్వ హిస్తున్నట్లు వరప్రసాద్ తెలిపారు.

# తిరుపతిలో ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు

### -ఉపాధ్యాయ పోలింగ్ 82.54 శాతం - పట్టభద్రుల పోలింగ్ 63.56 శాతం
### -229, 233 పోలింగ్ కేంద్రాలలో రిగ్గింగ్ జరిగిందని కేసులు

**తిరుపతిరూరల్, మార్చి13 ప్రభాతవార్త:** ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం తిరుపతిలో ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 4గంటల తర్వాత కూడా క్యూ లైన్లో ఉన్న ఓటర్లును ఓటు వేయడానికి అధికారులు అనుమతించారు. తిరుపతి జిల్లాలో పట్టభద్రుల ఓటింగ్ 63.56శాతం నమోదు కాగా, ఉపాధ్యాయుల ఓటింగ్ 82.54శాతంగా నమోదైందని, క్యూ లైన్లో వేచి వున్నవారి ఓటింగ్ అనంతరం ఫైనల్ పోలింగ్ శాతం రావాల్సి ఉందని కలెక్టర్ వెంకట రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరములో అన్ని పోలింగ్ స్థానాలకు ప్రశాంత పోలింగ్‌కు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. నగరములో ప్రిసైడింగ్ అధికారులు 229 (ప్రభుత్వ బాలికల పాఠశాల, చిన్నబజారు వీధి), 233 (సత్యనారాయణపురం, జడ్పి హైస్కూల్) పోలింగ్ కేంద్రాలలో రిగ్గింగ్ జరిగిందని పోలింగ్ ప్రక్రియ ఆపి కేసులు నమోదు చేయడంతో ఎన్నికల కమిషన్‌కు నివేదిక సమర్పించడమైందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



ముత్యాలరెడ్డిపల్లిలో పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి, ఎం.పి. గురుమూర్తి, ఉప మేయర్ భూమన అభినయ్‌రెడ్డి లు

తిరుపతిలోని గాలివీధి, మంచాల వీధి పరిధిలోని 229 పోలింగ్ స్టేషన్‌లో రీ పోలింగ్ నిర్వహించాలని టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ నగర అధ్యక్షుడు దంపూరి భాస్కర్ యాదవ్, బిజెపి నాయకులు భానుప్రకాష్‌రెడ్డి తదితరులు డిమాండ్ చేసారు.

## రూ.2856 కోట్లతో చేపట్టిన ఎన్‌డిబి పనులను యేడాదిలోగా పూర్తి చేయాల్సిందే

### ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ చీఫ్ వేణుగోపాల్‌రెడ్డి

**రాజంపేట అర్బన్, మార్చి 13 ప్రభాతవార్త** నిధులు విడుదల చేయకుండా పనులు ఎలా పూర్తి చేయాలి? రెండేళ్లలో పూర్తి కాని పనులను 9 నెలల్లో పూర్తి చేయాలంటే నిధులు విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. 4 నెలలుగా బిల్లులు లేవు. ఇలాంటి పరిస్థితుల్లో పనులు ఎలా ముందుకు సాగుతాయని గుత్తేదారులు రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ ఇంజనీరింగ్ చీఫ్ వేణుగోపాల్‌రెడ్డికి తమ సమస్యలను ఏకరవు పెట్టారు. నిధులను సకాలంలో విడుదల చేస్తే నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేందుకు సాధ్యమవుతుందని తెలుస్తోంది. సోమవారం ఎన్‌డిబి నిధులతో రాష్ట్రవ్యాప్తంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్లతో ఇఎన్‌సి భేటీ అయ్యారు. రాష్ట్రంలో 119 పనులు జరుగుతున్నాయి. గత రెండేళ్లలో కేవలం సుమారు 300 కోట్లు నిధులు మాత్రమే విడుదల అయ్యాయి. 16 శాతం మాత్రమే పనుల పురోగతి కనిపిస్తోంది. ఒకవైపు నిధులు ఇచ్చిన ఎన్‌డిబి పనులు సకాలంలో పూర్తి కాకపోవడంపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రానికి మంజూరు చేసిన 2856 కోట్లు కాకుండా మరిన్ని నిధులు కేటాయించేందుకు ఎన్‌డిబి సిద్ధంగా ఉన్నా రాష్ట్రంలో పనుల పురోగతి దయనీయంగా మారింది. పనులకు కేటాయించిన నిధులు మళ్లింపుతో ఈ పరిస్థితి తలెత్తింది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లకు పనులు పూర్తి చేసేందుకు ఇచ్చిన గడువు వచ్చే నెలాఖరుతో పూర్తవుతోంది. ఈనేపథ్యంలో 9 నెలలు గడువు పొడిగించేందుకు ఈఎన్‌సి కాంట్రాక్టర్లకు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. నిధులు కూడా నెలాఖరులోగా వీలైనమేర చెల్లిస్తామని చెప్పినట్లు సమాచారం. ఉమ్మడి కడప జిల్లాలో 181 కోట్లు, కర్నూలులో 309 కోట్లు, విజయనగరం జిల్లాలో 220 కోట్లు, అనంతపురం 171 కోట్లు, ప్రకాశం 263 కోట్లు, విజయనగరం 240 కోట్లు, కృష్ణా 398 కోట్లు, పశ్చిమగోదావరి 201 కోట్లు, తూర్పుగోదావరి 248 కోట్లు, నెల్లూరు 125 కోట్లు, గుంటూరు 227 కోట్లు, చిత్తూరు 210 కోట్లు, శ్రీకాకుళం జిల్లాకు అతి తక్కువగా 58 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. 2021 ఏప్రిల్ మేనెలలో రాష్ట్రవ్యాప్తంగా పనులు ప్రారంభమయ్యాయి. పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్‌లు ససేమిరా అంటున్నారు. కారణం చేసిన పనులకు విదేశి బ్యాంకు నిధులైనా విడుదల కాకపోవడమే ప్రధానాంశం. ఈనేపథ్యంలో నెలాఖరుకు ప్రభుత్వం కాంట్రాక్టర్లకు చెల్లించే బిల్లులను బట్టి పనులు ముందుకు సాగే పరిస్థితిపై స్పష్టత రానుంది.

# పాఠశాల విద్యలో విప్లవాత్మక సంస్కరణలు

### - పాఠశాల విద్యలోనే సెమిష్టర్ సిస్టం అమలుకు చర్యలు
### - 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు,పాఠశాలల డిజిటలైజెషన్: సిఎంజగన్



**విజయవాడ, మార్చి13, ప్రభాతవార్త ప్రతినిధి :** పేద.సామాన్య మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు పూర్వప్రాథమిక విద్యాస్థాయి నుంచే నాణ్యమైన విద్యను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్ర.జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఏ ఒక్కరికి తీసిపోని రీతిలో మన విద్యార్థులు నిలబడాలన్నారు.ఆ లక్ష్యంతోనే అని న్ని స్థాయిల్లోను విద్యారంగంలో మౌలిక మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు.విద్యార్థులు ఏ స్థాయిలోనైనా పోటీ పరీక్షలను ఎదుర్కొనే రీతిలో పాఠ్యప్రణాళికల్లో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు.గ్రామీణ,పట్టణ,నగరాల్లో ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పోరేట్ విద్యారంగానికి దీటుగా తీర్చిదిద్దుతున్నామన్నారు.ఇప్పటికే విద్యావిధానంలో మనం తీసుకుని వచ్చిన మార్పులు మంచి ఫలితాలను సాధిస్తున్నాయన్నారు.పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి మనం ఆంగ్లమాధ్యమాన్ని అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.పాఠశాల విద్యలో సెమిష్టర్ విదానం ప్రయోగాత్మకంగా క్రమంగా అమలులోకి తీసుకుని వస్తామన్నారు.విద్యారంగాభివృద్దికి మనం తీసుకుంటున్న చర్యలో వేగం ఉండాలని సీఎం జగన్ స్పష్టం చేసారు.విద్యారంగంతో పాటుగా వివిధ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి వివిధశాఖల అధికారులను సీఎం జగన్ పలు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఆయా శాఖ నుంచి ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని తీసుకుంటున్నారు.పాఠశాలలను డిజిటలైజెషన్ చేయడంతో పాటు అంతర్జాల సదుపాయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.బైజుయస్ పాఠ్యంశాలతో కూడిన ట్యాబులు వారికి అందించింది.అంతేకాకుండా పాఠ్యంశాలకు సంబంధించి టెస్టు పుస్తకంలో విద్యార్ధి సౌలభ్యత కోసం ఒక పేజీలో పాఠ్యంశం ఇంగ్లీషులో,మరో పేజీ తెలుగులో ఇస్తుంది.దీని వలన పుస్తకాలు పరిణామం పెరుగుంది.ఒక పర్యాయంకొన్ని పాఠ్యంశాలతో కూడిన పుస్తకాలను అందజేస్తుంది.మరో పర్యాయం ఇతర పాఠ్యంశాలతో కూడిన పుస్తకాలు అందిస్తుంది. ఈ సందర్భంలో ఆయన .పాఠశాలలకు,కళాశాలలకు విద్యార్దులు విధిగా హాజరు అయ్యే విధంగా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు శ్రద్దపెట్టాలనా న్నరు.గత విద్యాసంవత్సరంతో పోల్చుకుంటే ప్రభుత్వ విద్యాసంస్థలకు గణీయంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు.వారికి నాణ్యమైన విద్యను అందించాలన్నారు. పాఠశాలల్లో మనం ఎన్నో మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఇవన్ని వారికి ఉపయోగపడాలన్నారు.పాఠశాలల కార్యనిర్వాహక విషయంలో అభివృద్ధి కమిటీలు,ఉపాధ్యాయులు శ్రద్ద పెట్టాలన్నారు.ప్రధాన ఉపాధ్యాయులు ఈ విషయంలో శ్రద్ద వహించాలన్నారు. పిల్లల హాజరుపై శ్రద్ద పెట్టాలన్నారు.ఇందుకు అనుగుణంగా రూపొందించిన యాప్‌లను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.. విద్యార్థులు గైర్హాజరయితే వారి తల్లిదండ్రులకు సందేశం వెళ్లాలన్నారు, ఆ మరుసటి రోజు గ్రామ వాలంటీర్‌ను పంపి వివరాలు తెలుసుకోవాలని సిఎం సూచించారు.గోరుముద్ద పేరిట మనం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలులో విమర్శలకు తావుండకూడదన్నారు.భోజనం నాణ్యత విషయంలో రాజీపడొద్దని అధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో . టాయిలెట్ల నిర్వాహణకు సులబ్ ఇంటర్నేషనల్‌తో అవగాహన ఒప్పందం చేసుకున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా చేపట్టిన చర్యలు సత వ్రరం జరగాలన్నారు.వీటి నిర్వాహణ కోసం దాదాపు 49వేల మంది సిబ్బంది అవసరమని, టాయిలెట్ల నిర్వాహణపై ఎస్‌వోపి టాయిలెట్ నిర్వాహణ సిబ్బందికి సులబ్ ఇంటర్నేషనల్ శిక్షణ ఇప్పించి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జగన్ అధికారులకు వివరించారు. నాడు - నేడు మొదటి విడతలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత సమర్ధవంతంగా రెండో విడత ప్రారంభించాలని సిఎం జగన్ ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీపడొద్దని అధికారులకు స్పష్టం చేశారు.,వైద్య,విద్యా వ్యవస్థలను పటిష్టం చేసేందుకు ఎంత ఖర్చుకైనా ప్రభుత్వం వెనుకంజవేయదన్నారు.అనేక సంక్లిష్ట వ్యాధులకు తగిన వైద్య అందక పేద ప్రజలు మృత్యువాతపడిన ఘటనలెన్నింటినో తాను,విన్నానని,కొన్నింటిని ప్రత్యక్షంగా చూసానన్నారు.వారికి అవసరమైన వైద్యసహాయం అందించే విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష ్యంగా వ్యవహరించిందని ఆరోపించారు.ఆరోగ్యశ్రీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు.వైద్యం కోసం తగిన ఆర్థిక స్తోమతలేని పేద,సామాన్య,మధ్యతరగతి కుటుంబాలకు వర్తించే విధంగా ఆరోగ్యశ్రీ పథకంలో మార్పులు చేసామన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతమున్న 11వైద్యకళాశాలు,అనుసంధాన బోధనాస్పత్రులతో సహా 27 మెడికిల్ కాలేజీలను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామనా న్నరు.ఈ విద్యాసంవత్సరం నుంచి అయిదు మెడికల్ కాలేజీలు అందుబాటులోకి వస్తాయి.తొమ్మిది రకాల సంక్లిష్ట వ్యాధులతో ఇబ్బందులు పడేవారికి వైద్యచికిత్స అనంతరం కుడా పూర్తి స్వస్థత లభించేంతవరకు నెలవారి పెన్షను అందిస్తున్నామన్నారు.సుమారు నాలుగేళ్ళకాలంలో ఆరోగ్యరంగంలో విప్లవాత్మక మార్పులకు ఆలోచన చేసినట్లు తెలిపారు,అత్యున్నత స్థానంలో వైద్యఆరోగ్య రంగంలో రెండు అడుగులు ముందుకు వేసామనా న్నరు.గత ప్రభుత్వం భారీగా బకాయిలు పెట్టి,ఆర్థికంగా మనపై పెనుభారం వేసినా ముందుకు వెళ్ళుతున్నామన్నారు.పేదలు అప్పుల పాలయ్యే పరిస్థితి రెండు సందర్భాల్లో వస్తుందన్నారు.ఒకటి అనారోగ్యంలో తగిన వైద్యం లేకపోవడం,పిల్లలను చదివించేందుకు భారీగా ఫీజులు చెల్లించడం మరో పరిస్థితి అన్నారు.132 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు.హైదారాబాద్,చెన్నయి,బెంగుళూరుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నామన్నారు.గత ప్రభుత్వం నెట్‌వర్కు ఆస్పత్రులకు బిల్లులు ఇవ్వకపోవడంతో వారు వైద్యసేవలకు ముందుకు రాలేదన్నారు.దాంతో తమ ప్రభుత్వం వారికి రూ.682కోట్లు బకాయిలు చెల్లించిందన్నారు.ప్రస్తుతం వారికి రుపాయి బకాయిలేకుండా చేసామన్నారు. వైఎస్సా ఆర్ అర్బన్ హెల్త్ క్లినిక్‌ల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సత్వరం నాడు,నేడు పనులన్ని పూర్తి చేయాలన్నారు.ఎజాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు,.ఆస్పృతులను ప్రమాణాలతో నడపడం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.ఆరోగ్యశ్రీ అమలు తీరును సీఎం జగన్ సమీక్షించారు.ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో లేకుండా తీసుకుంటున్న చర్యలపై ఆయన అధికారులను ఆరా తీసారు.ఆరోగ్య ఆసరా కింద ఇప్పటి వరకు 836 ప్రోసీజర్లుకు ఆర్థికసాయం చేస్తున్నామన్నారు.చికిత్స అనంతరం రోగి డిశ్చార్జ్ అయ్యే సమయానికి ఆరోగ్య ఆసరా అందుతుందన్నారు.నెట్ వర్కు ఆస్పత్రుల్లో ఆరోగ్య మిత్రలతో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ఆరోగ్యశ్రీ హెల్ప్‌డెస్కులు రోగులకు సంపూర్ణ సేవలు అందించే విధంగా చూడాలని సీఎం జగన్ సూచించారు.

# కడప ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్రిక్తత

## లింగాల పోలింగ్ కేంద్రం వద్ద వైఎస్సార్సీ, టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ

## మాజీ ఎమ్మెల్సీ బి.టెక్. రవి వాహనం అద్దాలు ధ్వంసం

## అన్నమయ్యలో పోలింగ్ ప్రశాంతం

## వైఎస్ఆర్ జిల్లా ఉపాధ్యాయులు 85.24, పట్టభద్రులు 60.888 శాతం

## అన్నమయ్య జిల్లా ఉపాధ్యాయులు 93.36, పట్టభద్రులు 68.31 పోలింగ్ శాతం

**కడప, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో :** పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వైసిపి, టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గ పరిధిలోని లింగాల పోలింగ్ కేంద్రం వద్ద ఇరువర్గాలు ఘర్షణకు దిగారు. వైసిపి వర్గీయులు బూత్‌లోకి వెళ్ళడంపై టిడిపి నాయకులు అభ్యంతరం చెప్పడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఘర్షణకు దారితీసింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బి.టెక్ రవిపై దాడికి ప్రయత్నించి ఆయన వాహనాన్ని వైసిపి నేతలు ధ్వంసం చేశారు. పోలీసుల సహకారంతో అక్కడి నుంచి పులివెందుల వెళ్ళిపోయారు. అదే విధంగా ప్రొద్దుటూరులోని రమణ మహర్షి పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి, టిడిపి వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పోలింగ్ సందర్భంగా టిడిపి కమలాపురం ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి, ప్రొద్దుటూరులోని మహర్షి పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్ళిన నరసింహారెడ్డితో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి అతని అనుచరులు గొడవకు దిగారు. ఈ సంఘటనపై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. వైసిపి నేతలు డబ్బులు పంచుతున్నా ఎందుకు పట్టించుకోలేదని ఎస్పీ అన్బురాజన్‌ను ఫోన్‌లో నిలదీశినట్లు సమాచారం. దీంతో అక్కడ కొద్ది సేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా అధికార పార్టీ నేతలు యధేచ్ఛగా ఓటర్లకు డబ్బులు పంచడం గమనార్హం. ఈ సంఘటనలు మినహా కడప, అన్నమయ్య జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగింది. కొన్ని చోట్ల ఓటర్లు ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద భారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకోన్నారు. మరి కొన్ని కేంద్రాల్లో మందకోడిగా మొదలైన పోలింగ్ పోలింగ్ సమయం ముగిసే లోపు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైఎస్ఆర్ జిల్లాలో ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో ఉపాధ్యాయులు 85.24 శాతం ఓట్లు నమోదు కాగా, అదే విధంగా పట్టబధ్రులు 60.888 శాతం నమోదు అయింది. అదేవిధంగా అన్నమయ్య జిల్లాలో ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో ఉపాధ్యాయులు 93.36 శాతం ఓట్లు నమోదు కాగా, అదే విధంగా పట్టబధ్రులు 68.31 పోలింగ్ శాతం నమోదు అయింది. వైఎస్ఆర్ జిల్లా కంటే అన్నమయ్య జిల్లాలో ఎక్కువ శాతం నమోదు అయింది. వైఎస్ఆర్ జిల్లాలో టీచర్స్, పట్టభధ్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 131 పోలింగ్ కేంద్రాలు ఎంపిక చేశారు. జిల్లా ఎస్పీ కె.కె. అన్బురాజన్ ఆధ్వర్యంలో ముగ్గురు అదనపు ఎస్పీలు, 8 మంది డిఎస్పీలు, 27 మంది సి.ఐ.లు, ఇతర సిబ్బందిని వినియోగించారు. అన్నమయ్య జిల్లాలో 81 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు వైసిపి బలపరచిన అభ్యర్థి యం.వి. రామచంద్రారెడ్డి, పిడిఎఫ్ బలపర్చిన కత్తి నరసింహారెడ్డి, స్వతంత్ర్య అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

# సాధారణ ఎన్నికలను తలపించేలా ఎమ్మెల్సీ ఎన్నికలు, ఒంగోలులో ఘర్షణ



## - బాలినేని, దామచర్ల సమక్షంలోనే వైఎస్సార్సీ, టిడిపి బాహాబాహి

## - టిడిపి కార్యకర్తలకు గాయాలు - పోలీసుల లాఠీ ఛార్జీ

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు :** శాసనమండలికి జరిగిన ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపించే విధంగా జరిగాయి. పలు చోట్ల టీడీపీ, వైసీపీ కార్యకర్తలు బాహిబాహిగా తలపడ్డారు. ఒంగోలు కేంద్రంలో వైకాపా రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని సమక్షంలోనే టీడీపీ, వైకాపా కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. ఇరు వర్గాల దాడిలో పలువురు టీడీపీ కార్యకర్తలకు గాయాలు కావడంతో పరిస్థితి ఉద్రిక్తతగా మారిన నేపథ్యంలో పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. పోలీసులు భారీ ఎత్తున మొహరించి టీడీపీ, వైకాపా శ్రేణులను చెదరగొట్టారు. ఘటన సమాచారం తెలుసుకున్న టీడీపీ మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఒంగోలు సెయింట్‌థెరిసా పోలింగ్ కేంద్రంలో జరిగిన ఈ ఘటనతో ఇరు వర్గాలు మధ్య ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీశాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీ ఛార్జీ చేసి పరిస్థితిని చక్కదిద్దారు. సెయింట్‌థెరిసా పోలింగ్ కేంద్రంలో జరిగిన ఘటనలో గాయపడిన కార్యకర్తలను ఫోన్ ద్వారా పరామర్శించిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు.. ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా ఎస్పీ మలికాగర్గ్‌ను కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఘర్షణకు బాధ్యులైన వారిపై సత్వరమే చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. అయితే ఘర్షణకు బాధ్యులైన ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ అనంతరం వదిలేయడంతో టీడీపీ నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఉద్రిక్తత పరిస్థితులు దారితీయడమే కాకుండా ఘర్షణకు బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు దిగుతామని టీడీపీ మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పోలీసులకు స్పష్టం చేశారు. దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, పొదిలి పోలింగ్ కేంద్రంలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి శ్రీధర్ అనుచరులతో పోలింగ్ కేంద్రంలోకి రావడంతో టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరగడంతో ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీసింది. పొదిలి పోలింగ్ కేంద్రంలోకి మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి అనుచరులతో రావడంతో అక్కడున్న టీడీపీ నాయకులు ఒక్కసారిగా అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. చీరాల పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు ఆందోళనకు దిగారు. పోలింగ్ పక్రియను మందకొడిగా సాగుతుండటంతో ఓటర్లు ఒక్కసారిగా ఆందోళనకు దిగడంతో పోలీసులు సర్దిచెప్పారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసి పోలింగ్ సరళి గురించి నాయకులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం మీద ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గంతో పాటు టీచర్స్ నియోజకవర్గానికి జరిగిన ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపించాయి. ఉదయం 8గంటలకే ఓటర్లు భారీ ఎత్తున పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. సాయంత్రం 4గంటలకే భారీ స్థాయిలో పోలింగ్ నమోదైంది. మార్కాపురం డివిజన్‌లో పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 70.28శాతం, కనిగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో 67.91శాతం, ఒంగోలు డివిజన్‌లో 69.37శాతం పోలింగ్ నమోదైంది. 98పోలింగ్ కేంద్రాల్లో 56,928మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 69.27శాతంగా నమోదైంది. టీచర్స్ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో మార్కాపురం డివిజన్‌లో 93.71శాతం, కనిగిరి డివిజన్‌లో 93.72శాతం, ఒంగోలు డివిజన్‌లో 88.70శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం మీద ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 5,291 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 91.40శాతం నమోదైంది. గతం ఎన్నడు లేని విధంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు గరిష్ట



స్థాయిలో పోలింగ్ నమోదైంది. జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్పీ మలికాగర్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికలు చెదురుముదురు సంఘటనలు మినహా జిల్లా మొత్తంలో ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రంలో వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కట్టుదిట్టమైన భద్రతల మధ్య జరిగిన ఈ ఎన్నికలు జిల్లా కేంద్రంలో తప్పా మిగతా ప్రాంతాల్లో స్వల్ప సంఘటనలు చోటు చేసుకున్నాయి. మొత్తం మీద ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. సాయంత్రం పోలింగ్ బాక్సులను ఆయా డివిజన్ కేంద్రానికి తరలించే పక్రియకు అధికారులు సన్నాహకం చేస్తున్నారు.

# 17 నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలపై వేటు

## లైసెన్సులు రద్దు చేసిన రిజర్వ్ బ్యాంక్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** దేశంలోని 17 నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బిఎఫ్‌సి)కు చెందిన సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ రిజర్వ్ బ్యాంక్ నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్లు రద్దు చేసిన 17 నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల్లో ధన్‌బాద్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్, సూర్య వాణిజ్య అండ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్, జైనెక్స్ ఇండియా లిమిటెడ్, జయమ్ వ్యాపార ప్రైవేట్ లిమిటెడ్, జేఎమ్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రధాన కంపెనీలు సైతం ఉన్నాయి. ఆర్‌బిఐ చట్టం 1934లోని సెక్షన్ 45 ఐఏ (6) ద్వారా సంక్రమించిన అధికారాల మేరకు ఈ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల రిజిస్ట్రేషన్లను రద్దు చేసినట్లు స్పష్టం చేసింది. ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పలు కోపరేటివ్ బ్యాంకులపై ఆంక్షలు, అపరాధరుసుం విధించింది. ఇప్పుడు నాన్ బ్యాంకింగ్ సంస్థల అక్రమాలపై కొరడా ఝుళిపిస్తోంది. గత ఏడాది డిసెంబరు 13న మూడు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు తమ సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్లను రిజర్వ్ బ్యాంక్‌కు సరెండర్ చేశాయి. ఇప్పుడు మరో 17 కంపెనీల లైసెన్సులు రద్దు చేయడంతో అవి కూడా తమ రిజిస్ట్రేషన్లను సరెండర్ చేయాల్సి ఉంటుంది.

# బిఆర్ఎస్ కార్యక్రమాల సమన్వయంపై మంత్రి కెటిఆర్ దృష్టి

## జిల్లాల వారీగా ప్రత్యేకంగా పార్టీ ఇన్‌చార్జీల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 13:** భారత రాష్ట్ర సమితి విస్తృతంగా చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. పార్టీ శ్రేణులు అందరినీ ఏకం చేసేలా విస్తృతంగా చేపట్టనున్న ఆత్మీయ సమ్మేళనాలు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు, నియోజకవర్గ ప్రతినిధుల సభ, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం కార్యక్రమాలను రానున్న మూడు, నాలుగు నెలల పాటు పార్టీ విస్తృతంగా చేపట్టేందుకు నిర్ణయించింది. ఈ మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ ఒకరోజు ముందు పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేకంగా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలను అమలు చేసేందుకు ప్రత్యేకంగా పార్టీ తరఫున ఏర్పాటు చేసిన ఈ బృందం, జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యేలతో ఆయా కార్యక్రమాల అమలును సమన్వయం చేస్తుందని తెలిపారు. ఈ మేరకు పార్టీ నియమించిన నాయకులు తమకు బాధ్యతలు తప్పజెప్పిన జిల్లాల మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో వెంటనే సమావేశమై పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన కలిసి సమన్వయం చేసుకోవాలని సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యక్రమాల సమన్వయం కోసం జిల్లాల ఇన్‌చార్జీల నియామక వివరాలు ఇలా ఉన్నాయి: వనపర్తి, జోగులాంబ గద్వాల-తక్కళ్ళపల్లి రవీందర్‌రావు(ఎమ్మెల్సీ), మేడ్చల్-పల్లా రాజేశ్వర్‌రెడ్డి(ఎమ్మెల్సీ), కరీంనగర్, రాజన్న సిరిసిల్ల-బస్వరాజు సారయ్య(ఎమ్మెల్సీ), నల్లగొండ-కడియం శ్రీహరి (ఎమ్మెల్సీ), వికారాబాద్-పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి(ఎమ్మెల్సీ), రంగారెడ్డి- ఎల్.రమణ(ఎమ్మెల్సీ), భద్రాద్రి కొత్తగూడెం- భానుప్రసాద్(ఎమ్మెల్సీ), సంగారెడ్డి-వెంకట్‌రామ్‌రెడ్డి(ఎమ్మెల్సీ), మెదక్-ఎగ్గె మల్లేశం(ఎమ్మెల్సీ), మహ బూబ్‌నగర్, నారాయణపేట-కసిరెడ్డి నారాయణరెడ్డి(ఎమ్మెల్సీ), యాదాద్రి భువనగిరి-డాక్టర్ యాదవరెడ్డి(ఎమ్మెల్సీ), నాగర్‌కర్నూల్-పట్నం మహేం దర్‌రెడ్డి(ఎమ్మెల్సీ), భూపాలపల్లి, ములుగు-అరికెల నర్సారెడ్డి(మాజీ ఎమ్మెల్సీ), సిద్దిపేట-బోడకుంట్ల వెంకటేశ్వర్లు (జనరల్ సెక్రటరీ), హనుమ కొండ, వరంగల్-ఎంఎస్ ప్రభాకర్(ఎమ్మెల్సీ ,ప్రభుత్వ విప్), నిర్మల్, ఆదిలా బాద్-వి.గంగాధర్‌గౌడ్(ఎమ్మెల్సీ), మంచిర్యాల, కొమురంభీం ఆసిఫా బాద్-నారదాసు లక్ష్మణ్(మాజీ ఎమ్మెల్సీ), జనగామ- కోటిరెడ్డి(ఎమ్మెల్సీ), మహ బూబాబాద్-పురాణం సతీష్(మాజీ ఎమ్మెల్సీ), కామా రెడ్డి-దండే విఠల్ (ఎమ్మెల్సీ), నిజామాబాద్-బండ ప్రకాశ్(ఎమ్మెల్సీ), జగిత్యాల-కోలేటి దామోదర్(పార్టీ సెక్రటరీ), పెద్దపల్లి -ఎర్రోళ్ల శ్రీనివాస్(కార్పొరేషన్ ఛైర్మన్), హైదరాబాద్-డా.దాసోజు శ్రావణ్(సీనియర్ నాయకులు), ఖమ్మం-శేరి సుభాష్‌రెడ్డి(ఎమ్మెల్సీ), సూర్యపేట-మెట్టు శ్రీనివాస్(కార్పొరేషన్ ఛైర్మన్) నియమితులయ్యారు.

# గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

## కార్మికుల ఆత్మహత్యలను నివారించాలి

## ప్రభుత్వానికి రాష్ట్ర గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బకాయిలు చెల్లించి కార్మికుల ఆత్మహత్యలను నివారించేలా చర్యలు తీసుకోవాలని యూనియన్ గౌరవాధ్యక్షులు పాలడగు భాస్కర్, రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత 4 నుంచి 7 నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా బకాయిలు పెట్టారని అన్నారు. బకాయి వేతనాల కోసం అనేక ఆందోళనలు చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో కార్మికులు భిక్షాటన చేసి జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నెల 12న కామారెడ్డి జిల్లా బీబీపేట పంచాయతీ కార్యాలయంలో కార్మికుడు కొంగరి బాబు ఫ్యాన్‌కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. బకాయి వేతనాల చెల్లింపు కోసం సీఐటీయూ అధ్వర్యంలో 17 రోజులపాటు 350 కిలోమీటర్ల పాదయాత్ర కూడా నిర్వహించినట్టు తెలిపారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా బకాయిగా ఉన్నా వేతనాలను చెల్లించాలని, ఆత్మహత్యలను నివారించాలన్నారు.

అలాగే ఆత్మహత్య చేసుకున్న కొంగరి బాబు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ చదరంగంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సమిధలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థకు విడుదల చేయాల్సిన కేంద్ర ఫైనాన్స్ నిధులను విడుదల చేయకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలతోపాటు.. ఈజీఎస్ స్కీంలో పనిచేసే కూలీలకు సైతం బిల్లులు చెల్లించలేకపోతు న్నారని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి నెల గ్రామపంచాయతీలకు చెల్లించాల్సిన స్టేట్ ఫైనాన్స్ నిధులను సైతం చెల్లించకపోగా.. ట్రెజరీలు చెల్లింపులపై ఫ్రీజింగ్ విధించడంతో వేతన బకాయిల సమస్య తీవ్రతరం అయిందన్నారు. రాజకీయ పార్టీల క్రీడలో గ్రామపంచాయతీ కార్మికులను బలి చేయొద్దని భాస్కర్ డిమాండ్ చేశారు.

# ఉత్సాహాన్ని నింపిన క్యారమ్స్ టోర్నమెంట్

**పొన్నూరు, మార్చి 13,ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ ఆధ్వర్యంలో క్యారమ్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. డాక్టర్ అంబేద్కర్ పరివర్తన భవన్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి ఎ.రాజా, ద్వితీయబహుమతి జంగం శ్రీను, తృతీయ బహుమతి షబ్బీర్ అలీలు గెలుపొందారు. విజేతలకు వరుసగా రూ.10,116/-, రూ.7,116/-, రూ.3,116/-లు నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల సతీష్, పిల్లి రమేష్, వీర్నపు రవి తదితరులు పోటీలను నిర్వహించారు.




# అమెరికాలో ఇంటర్న్‌షిప్‌కు విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థులు

**పొన్నూరు, మార్చి 13,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అమెరికాలోని ప్రముఖ అడ్వాన్స్డ్ ఫార్మసీ హాస్పిటల్స్‌లలో ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో ఫార్మా-డీకు చెందిన 6వ సంవత్సరం విద్యార్థులు ప్రశాంత్‌బాబు, నాగేంద్ర, హారిక అనే ముగ్గురు విద్యార్థులు అమెరికాలోని ప్రముఖ హాస్పిటల్స్‌లలో ఈ నెల 20నుంచి వచ్చే నెల ఏప్రిల్ 21వ తేదీ వరకు జరిగే నాలుగు వారాల అడ్వాన్స్డ్ ఫార్మసీ ప్రాక్టీస్ ఎక్సిపెరిమెంటల్ ట్రైనింగ్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారని తెలిపారు. అంతేకాకుండా ఈ ముగ్గురు విద్యార్థులు వచ్చే ఏప్రిల్ 13,14తేదీలలో ఓహియోలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లేలో జరగనున్న 5వ సంవత్సరం ఫార్మా-డీ సింపోసిజమ్ ఫర్ స్కాలర్‌షిప్ అండ్ క్రియేటివిటి కాన్ఫరెన్స్‌లో తమ రీసెర్చ్ ప్రాజెక్టులను ప్రజెంట్ చేయడానికి కూడా ఎంపికయ్యారని వెల్లడించారు. వీటితోపాటు విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలకు చెందిన 5సంవత్సరం విద్యార్థులు యూఎస్‌ఏలోని అరిజోనాలో మార్చి 24నుంచి 27 వరకు నిర్వహించే అమెరికన్ ఫార్మాసిస్ట్స్ అసోసియేషన్ ఆన్యువల్ కన్వెన్స్‌న్‌లో రెండు పేపర్లు ప్రచురించడానికి అనుమతి లభించిందని తెలియజేశారు. ఆమెరికాలో ఇంటర్న్‌షిప్‌తో పాటు రీసెర్చ్ పేపర్లు ప్రజెంట్ చేయడానికి ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు విద్యార్థులను అభినందించారు.



# సచివాలయ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**పొన్నూరు, మార్చి 13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వడ్డిముక్కల గ్రామంలో సుమారు ఒక సంవత్సరం నుంచి నిలిచిపోయిన సచివాలయ నిర్మాణ పనులను పునఃప్రారంభించి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతూ సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. దాతలు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థలం ఇచ్చినప్పటికీ సంబంధిత అధికారులు భవన నిర్మాణాలు పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. గ్రామ సచివాలయము, రైతు భరోసా కేంద్రం, ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. రూ.40లక్షల పైచిలుకు నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు పూర్తి కాకపోవడం ఎవరి తప్పిదమని నిలదీస్తున్నారు. దాతలు ఏ ఉద్దేశంతో స్థలాన్ని ఇచ్చారో ఆ ఉద్దేశం నెరవేరే విధంగా ప్రభుత్వాలు ఆలోచన చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు, నాయకులు వడ్రాణం ఉదయ్‌కుమార్, గోవాడ వెంకటకృష్ణారావు, తోట జనార్ధనరావు, తన్నీరు శివరామకృష్ణ, భట్టిప్రోలు రామకృష్ణ తదితరులు, మొగిలిపువ్వు సాంబశివరావు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్‌ల్లో రూ.5 భోజనం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణలోని వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో 5 రూపాయల భోజన సౌకర్యం కల్పించాలని సర్కార్ నిర్ణయించింది. దీనికి సంబంధించిన విధి విధానాలను త్వరలో ఖరారు చేయనుంది. తెలంగాణలో 192 ప్రధానమైన వ్యవసాయ మార్కెట్ యార్డులు, 87 ఉపయార్డులు ఉన్నాయి. వీటిలో వ్యవసాయ పంటల మార్కెటింగ్ సీజన్ సమయంలో ప్రతీ రోజూ దాదాపు 10 వేల మంది వస్తుంటారు. తమ పంటలు అమ్ముకునేందుకు రైతులు, వాటిని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు వ్యవసాయ మార్కెట్ యార్డులకు వస్తుంటారు. అయితే ఈ యార్డుల్లో ఎక్కడా భోజన సౌకర్యాలు లేవు. ఈ నేపథ్యంలో రాయితీపై 5 రూపాయలకే భోజన సౌకర్యం కల్పించాలని మార్కెటింగ్ శాఖ ప్రతిపాదించింది.

# బిసి గురుకులాల్లో 6, 7,8 తరగతులు ఇంటర్, డిగ్రీల్లో సీట్లు ఖాళీ

## ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల అహ్వానం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణలోని వెనుకబడిన తరగతుల గురుకులాల్లో 6, 7, 8, ఇంటర్, డిగ్రీలో సీట్లు ఖాళీగా ఉన్నా యి. వీటి భర్తీకి ప్రవేశ పరీక్ష నిమిత్తం దరఖాస్తులను అహ్వానిస్తోంది. 6, 7, 8 తరగతుల్లో ప్రవేశానికి గాను దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 20 చివరి తేదీ కాగా, దీనికి సంబంధించిన ప్రవేశ పరీక్ష మే 10వ తేదీన నిర్వహించనున్నారు. అలాగే ఇంటర్, డిగ్రీలకు ఏప్రిల్ 16 గడువు తేదీ కాగా, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29న నిర్వహించాలని నిర్ణయించింది. అగస్టు 31 నాటికి అన్ని తరగతుల్లోనూ ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేయనుంది.

# నేడు టిఎస్ సెట్ పరీక్ష

## సభ్య కార్యదర్శి మురళీ కృష్ణ

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** నేడు(మంగళవారం) రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ స్టేట్- స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్-సెట్)-2023 పరీక్ష జరగనుంది. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నట్టు సెట్-2023 సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ మురళీ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

ఉదయం 29 కేంద్రాల్లో 8185 మందికి.. మధ్యాహ్నం 30 కేంద్రాల్లో 8548 మందికి పరీక్షను నిర్వహించనున్నారు. రేపు(బుధవారం) ఉదయం 29 కేంద్రాల్లో 8458 మందికి.. మధ్యాహ్నం 29 కేంద్రాల్లో 8030 మందికి పరీక్షను నిర్వహించనున్నారు.

తరువాత ఈ నెల 17న ఉదయం 26 కేంద్రాల్లో 8449 మందికి.. మధ్యాహ్నం 27 కేంద్రాల్లో 8588 మందికి పరీక్షను నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌ను 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు.

# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ భారత్ కైవసం




## చివరిటెస్ట్ మ్యాచ్ డ్రా
## 2:1 తేడాతో భారత్ విజయం

**అహ్మదాబాద్:** బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో చివరి మ్యాచ్ డ్రాగా ముగియడంతో అప్పటికే అగ్రగామిగా ఉన్న టీమిండియా ట్రోఫీని గెలుచుకుంది. చివరి టెస్టు డ్రాగా ముగిసింది. 3/0తో ఐదోరోజు ఆట ప్రారంభించిన ఆస్ట్రేలియా చివరిరోజుఆటను 175/2 వద్ద ముగించింది. చివరి టెస్టు డ్రాగా ముగిసినప్పటికీ టీమిండియా 2:1 తేడాతో బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీని గెలుపొందింది. స్పిన్ ద్వయం అశ్విన్ జడేజా ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలవగా విరాట్ కోహ్లీ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. 2017 నుంచి ఇప్పటివరకూ నాలుగు బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలను టీమిండియా వరుసగా 2:1 తేడాతో గెలుచుకోవడం గమనార్హం. భారత్‌కు సొంత గడ్డపై వరుసగా 16వ టెస్టు సిరీస్ విజయం కావడం గమనార్హం. శ్రీలంకతోజరిగిన టెస్టులో న్యూజిలాండ్ విజయం సాధించడంతో రోహిత్‌సేన వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరింది. జూన్ ఏడో తేదీ జరిగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో భారత్ తలపడనుంది. అహ్మదాబాద్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఉస్మాన్ ఖవాజా 180, కామెరాన్‌గ్రీన్ 114 సెంచరీలు చేయడంతో ఆస్ట్రేలియా 480 పరుగులుచేసింది.

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 571 పరుగులకు ఆలౌట్ అయింది. శుభ్‌మన్‌గిల్ 128 సెంచరీచేయగా కోహ్లీ 186పరుగులుచేసి కొద్దిలో డబుల్ సెంచరీచేసే ఛాన్స్ కోల్పోయాడు. అక్షర్ పటేల్ 113 బంతుల్లో 79 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగోరోజు మరికాసేపట్లో ముగుస్తుందనగా భారత్ ఆలౌట్ కావడంతో బ్యాటింగ్‌ప్రారంభించిన ఆసీస్ వికెట్ నష్టపోకుండా ఆరోజు ఆటను ముగించింది.

నైట్‌వాచ్‌మెన్‌గా క్రీజ్‌లోకి వచ్చిన కునేమాన్ ఆరుపరుగులుచేసి చివరిరోజు ఉదయాన్నే అశ్విన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ట్రావిస్ హెడ్ 90, మార్నస్ లబుషేన్ 213 బంతుల్లో 63 పరుగులుచేసి నాటౌట్‌గా కొనసాగాడు. రెండో వికెట్‌కు వీరు 139 పరుగులు జోడించారు. లబుషేన్ భారత బౌలర్లను తీవ్రంగా విసిగించాడు. చివరకు ఆస్ట్రేలియా స్కోరు 173/2 వద్ద మ్యాచ్ డ్రాగా ముగిసినట్లుప్రకటించారు. నాగ్‌పూర్‌వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధిం చింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 177 పరుగులకు ఆలౌట్‌కాగా 400 పరుగులుచేసిన టీమిండియాకు 223 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 91పరుగులకే ఆలౌట్ అయింది. ఢిల్లీ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో భారత్ ఆరువికెట్ల తేడాతో గెలిచింది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్‌కాగా ఓదశలో 125 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన అక్షర్‌పటేల్ 74 పోరాటంతో 262 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్‌లో జడేజా ఏడు వికెట్లతో చెలరేగడంతో ఆసీస్ 113 పరుగులకే ఆలౌట్ అయి భారత్ ఆరువికెట్ల తేడాతో గెలిచింది. ఇక ఇండోర్ వేదికగా జరిగిన మూడో టెస్టులో ఆసీస్ తొమ్మిది వికెట్ల తేడాతో విజయంసాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 109 పరుగులకే ఆలౌట్ అయింది. బదులుగా ఆస్ట్రేలియా 197 పరుగులుచేసింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో టీమిండియా 163 పరుగులే చేయగా 78/1తో ఆసీస్ తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో లియాన్ ఏకంగా ఎనిమిది వికెట్లు తీసాడు.




## రెండోసారి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు భారత్

**న్యూఢిల్లీ:** రెండోసారి వరుసగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌చేరిన తొలి జట్టుగా భారత్ చరిత్రసృష్టించింది. క్రైస్ట్‌చర్చ్ వేదికగా శ్రీలంకతో జరిగిన టెస్టులోన్యూజిలాండ్ థ్రిల్లింగ్‌విక్టరీ అందుకోగానే టీమిండియా అనుకోకుండా డబ్ల్యుటిసి ఫైనల్‌కు అర్హత సాధించింది. గత సైకిల్‌లోనూ డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరిన భారత్ తుదిసమరంలో న్యూజిలాండ్‌చేతిలో ఓడింది. ఇపుడు అదే న్యూజిలాండ్ సాయంతో వరుసగా రెండోసారి టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో అదృష్టం పరీక్షించుకోనుంది. రెండోసారి భారత్ డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరడానికి అనేక సమీకరణాలుకలిసి వచ్చాయి. గత ఏడాదిచివరిలో పాకిస్థాన్ గడ్డపై ఇంగ్లండ్ టెస్టుసిరీస్‌ను క్వీన్‌స్వీప్ చేయడంతోపాటు భారత పర్యటనకు రావడానికిముందు ఆస్ట్రేలియా తమ సొంత గడ్డపై దక్షిణాఫ్రికాను కూడా ఓటమి పాలుచేయడం టీమిండియాకు కలిసి వచ్చింది. బంగ్లాదేశ్‌తోజరిగిన ఏకైక టెస్టులో గెలిచిన భారత్ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాలపై కచ్చితంగా గెలిస్తేనే డబ్ల్యుటిసికి అర్హత సాధించే విధంగా ఉంది. తొలిరెండు టెస్టుల్లో ఆస్ట్రేలియాను ఓడించిన రోహిత్‌సేన డబ్ల్యుటిసి ఫైనల్‌దిశగాముందడుగు వేసింది కానీ ఇండోర్‌టెస్టులో ఆస్ట్రేలియా గెలిచింది. అప్పటికే దక్షిణాఫ్రికా రేసునుంచి దాదాపు విరమించగా శ్రీలంకమాత్రమే ఫైనల్‌రేసులో ఉంది. శ్రీలంక డబ్ల్యుటిసి ఫైనల్‌చేరాలంటేన్యూజిలాండ్‌ను ఓడించాలి. కానీ తొలిటెస్టులో న్యూజిలాండ్ గెలవడంతో భారత్‌కు అడ్డంకులు తొలగిపోయాయి. జూన్ ఏడో తేదీ లండన్‌లోని ఓవల్ వేదికగా భారత్ ఆస్ట్రేలియా మధ్య డబ్ల్యుటిసి జరుగుతుంది. 2021లో తొలిసారి జరిగిన ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతుల్లో ఓడిన భారత్‌ముందు ఇపుడు మరోసారి ఐసిసిట్రోఫీని గెలుచుకునే అవకాశం ఉంది. 2003 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ తర్వాత భారత్ ఆస్ట్రేలియా ఐసిసి ఫైనల్‌లో తలపడనుండటం ఇదే తొలిసారి.

## చివరి బంతికి కివీస్‌ను గెలిపించిన కేన్‌విలియమ్సన్!

**క్రైస్ట్‌చర్చ్:** శ్రీలంకతోజరిగిన తొలిటెస్టులో న్యూజిలాండ్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించడంతో అహ్మదాబాద్‌టెస్టు విక్టరీతో సంబంధం లేకుండానే భారత్‌ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరింది. ఐదోరోజు న్యూజిలాండ్ విజయానికి 257 పరుగులు అవసరం కాగా శ్రీలంక విజయానికి తొమ్మిది వికెట్లదూరంలో నిలిచింది. కేన్ విలియమ్సన్ అజేయ సెంచరీకి డారెల్‌మిచెల్ 81 పరుగులతో తోడు కావడంతో కివీస్ విజయం సాధించింది. ముందు బ్యాటింగ్‌చేసిన ఎలంక 355 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ కుణరత్నే 50, కుశాల్‌మెండిస్ 87, అర్థసెంచరీలుచేసారు. మాథ్యూస్ 47, ధనుంజయ డిసిల్వా 46 పరుగులతో రాణించారు. బదులుగా న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 373 పరుగులుచేసింది. కివీస్ ఓదశలో 260 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. కానీ డారెల్‌మిచెల్ 102, మ్యాట్‌హెన్రీ 72పరుగులతోరాణించడంతో శ్రీలంకపై తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించారు. మాథ్యూస్ సెంచరీతో శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 302 పరుగులకు ఆలౌట్ అయింది. నాలుగోరోజు ఆటముగిసేసమయానికి డెవాన్ కాన్వే వికెట్ కోల్పోయి 28/1వద్ద ఆటముగించింది. ఐదోరోజు ఉదయం లాథమ్ 24, నికొలస్ 20 వికెట్లనుకోల్పోయిన కివీస్ 90 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఈదశలో కేన్ విలియమ్సన్ 194 బంతుల్లో 121పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు. డారెల్‌మిచెల్ 86బంతుల్లో 81 పరుగులుచేసి న్యూజిలాండ్‌నుఆదుకున్నారు. వర్షం కారణంగా మ్యాచ్‌కు కాసేపు అంతరాయం కలిగింది. మ్యాచ్ తిరిగిప్రారంభం అయ్యాక కేన్, మిచెల్ శ్రీలంక బౌలర్లతో ఆడుకున్నారు. జట్టుస్కోరు 266 పరుగులవద్ద ఆరోవికెట్‌గా మిచెల్ ఔట్ అయ్యాడు. ఓ ఎండ్‌లో వికెట్లుపడుతున్నా మరోఎండ్‌లోనిలిచిన విలియమ్సన్ కివీస్‌ను రెండువికెట్ల తేడాతో గెలిపించాడు.

## డబ్ల్యుటిసి ఫైనల్‌కు రోహిత్‌ప్లాన్!



**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాను ఓడించిన టీమిండియా సిరీస్ గెలవడంతోపాటు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు అర్హతసాధించింది. జూన్‌ఏడో తేదీ లండన్‌వేదికగా భారత్ ఆస్ట్రేలియాలమధ్య ప్రపంచ టెస్ట్‌ఫైనల్స్ జరుగుతుంది. ఈలోపే ఇరుజట్లమధ్య వన్డేసిరీస్‌తోపాటు ఐపిఎల్‌జరుగుతుంది. ఐపిఎల్ ఫైనల్‌ముగిసిన తొమ్మిదిరోజులకే భారత ఆటగాళ్లు డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆసీస్‌తో తలపడాల్సి ఉంది. వేర్వేరు ఫ్రాంచైజీల తరపున ఆడుతున్న ఆటగాళ్లు అంతాకలిసి ఓచోట చేరి లండన్ వెళ్లడం, బలమైన ఆస్ట్రేలియా జట్టును ఓడించడం అంత తేలికేమీ కాదు. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్‌సైతం ఇదే అన్నాడు. కానీ డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం ఆటగాళ్ల సన్నద్ధతను పెంచడంకోసం కెప్టెన్‌రోహిత్ ఓప్లాన్ వేసాడు. ఐపిఎల్‌లో పది ఫ్రాంచైజీలు ఆడుతున్నాయని,మే 21నాటికి ఆరుజట్లు ప్లే ఆఫ్‌రేసునుంచి విరమిస్తాయని,ప్లేఆఫ్స్ చేరలేని జట్లకు ఆటగాళ్లను త్వరగా లండన్ విమానం ఎక్కించి అక్కడిపరిస్థితులను అలవాటుపడేలాచూస్తామని అక్కడ వాళ్లు వీలనంతగా ఎక్కువ ప్రాక్టీస్‌చేసేలాచూస్తామని అహ్మదబాద్ టెస్టుముగిసిన అనంతరం రోహిత్‌శర్మ అన్నాడు. అయితేప్రాక్టికల్‌గా అమలుచేయలేమని చెపుతున్నారు. ముంబయి జట్టులో రోహిత్, బుమ్రా, ఆర్సీబీలో కోహ్లీసిరాజ్, చెన్నైలో జడేజా,రాజస్థాన్‌రాయల్స్‌లో అశ్విన్ గుజరాత్ టైటాన్స్‌లో శుభ్‌మన్‌గిల్, లక్నోలో కెఎల్‌రాహుల్ ఇలా వేరువేరు ఫ్రాంచైజీలకు ఆడుతున్నారు. ఐపిఎల్‌తోపాటు ఐసిసిట్రోఫీ గెలవడంకూడా ప్రతిష్టాత్మకమే టీమిండియాకు తొలిప్రాధాన్యంయిచ్చి డబ్ల్యుటిసికి ఎంపికయని ఆటగాళ్లంతా ఐపిఎల్‌ను పక్కనపెట్టి ముందుగానే లండన్ విమానం ఎక్కడం మంచిదనిక్రికెట్ పండితులు చెపుతున్నారు. అటు ఐపిఎల్, ఇటు డబ్ల్యుటిసి ఫైనల్ బిసిసిఐ ముందు పెద్ద సవాలే. ఎలా డీల్‌చేస్తారో చూడాలి. మొదటిసారి ఫైనల్‌లో ఓడినా లక్కీగా రెండోసారి ఫైనల్‌లో తలపడే అవకాశాన్ని బిసిసిఐ రెండు చేతులా ఒడిసిపట్టుకోవాల్సిందే.

## అఫ్ఘాన్‌తో టి20 సిరీస్‌కు పాక్ కెప్టెన్ షాదాబ్!




**కరాచి:** పాకిస్థాన్ జట్టుకు కొత్త కెప్టెన్ వచ్చాడు. ఆఫ్ఘనిస్తాన్‌తోజరిగే టి20 సిరీస్‌కోసం పాక్‌జట్టు కీలక ఆటగాళ్లకు విశ్రాంతికల్పించడంతో కొత్త కెప్టెన్‌ను ఎంపికచేసింది. గత రెండేల్లుగా పరిమిత ఓవర్లలో క్రికెట్‌లోవైస్‌కెప్టెన్‌గా కొనసాగుతున్న ఆల్‌రౌండర్ షాదాబ్‌ఖాన్‌కు పిసిబి కెప్టెన్సీ పగ్గాలు అప్పగించింది. ఈనెల 24న ప్రారంభం కానున్న మూడు టి20 సిరీస్‌లో ఆతడి నాయకత్వంలోనే పాక్‌జట్టు బరిలోకి దిగనుంది. రెగ్యులర్‌కెప్టెన్ బాబర్ ఆజమ్ ఓపెనర్ ఫకార్ జమాన్‌పేసర్లు హరీస్ రవూఫ్ షాహీన్ ఆఫ్రదిఈలతోపాటు వికెట్‌కీపర్ బ్యాటర్ మహ్మద్‌రిజ్వాన్‌కు పాకిస్థాన్‌మేనేజ్‌మెంట్‌విశ్రాంతి కల్పించింది. 2024 టి20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని ఆటగాళ్లపై పనిభారం తగ్గించడానికి కొత్త ఆటగాళ్లనుపరీక్షించడానికి పిసిబి ఈ నిర్ణయం తీసుకుంది. ఆసిఫ్ ఆలీ, హైదర్ ఆలీ, మహ్మద్ హస్నైన్, ఖుష్దిల్‌షా లాంటి ఆటగాళ్ల పాక్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయారు. గత ఏడాది చిరవిలో ఆసీస్ గడ్డపై జరిగిన టి20 ప్రపంచకప్‌లో పేలవమైన ఫామ్ రావడంతో పిసిబి వీరిపై వేటువేసింది. ఈ నలుగురి స్థానంలో అన్‌క్యాప్డ్ ఆటగాళ్లు ఇహ్సనుల్లా సయిమ్ ఆయుబ్ తయ్యాబ్ తాహిర్ జమాన్‌ఖాన్‌లను 15 మంద ఇసభ్యులున్న జట్టులోకి తీసుకుంది. అబ్దుల్లా షఫీక్, ఆజమ్‌ఖాన్,ఫహీమ్ అష్రాఫ్, ఇమాద్ వసీమ్‌లకు సైతం పిలుపునిచ్చింది. ఆప్ఘనిస్తాన్‌తో టి20 సిరీస్‌కె షాహీన్‌అఫ్రిదిని కెప్టెన్‌గా ఎంపికచేయాలని పిసిబి భావించింది. అయితేచివరకు షాదాబ్‌ఖాన్‌పేరును కెప్టెన్‌గా తెరపైకి తెచ్చారు. పూర్తిఫిట్‌గా ఉన్న బాబర్‌కు విశ్రాంతికల్పించి వేలిగాయంతో ఇబ్బందిపడుతున్న షాదాబ్‌ఖాన్‌ఖు కెప్టెన్ చేయడం ఏంటని పాకిస్థానీ నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇక పాక్‌జట్టులోకెప్టెన్ షాదాబ్‌ఖాన్‌తోపాటు అబ్దుల్లా షఫీక్, ఆజమ్‌ఖాన్,ఫహీమ్ అష్రాప్, ఇఫ్తికార్ అహ్మద్, ఇహ్సనుల్లాహ్, ఇమాద్ వసీమ్, మహ్మద్ హ్యారిస్, మహ్మద్‌నవాజ్ మహ్మద్ వసీం జూనియర్, నసీమ్‌షా, జమాన్‌ఖాన్, తయ్యాబ్ తాహిర్, షాన్ మసూద్, నయిమ్ ఆయూబ్‌లు ఉంటారు.

## బంగారం ధరలు పైపైకి

**ముంబై, మార్చి 13:** బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. వరుసగా నాలుగు రోజులుగా బంగారం ధరలు పెరిగాయి. నాలుగు రోజుల్లో దాదాపు రూ.1500కుపైనే పెరిగింది. సోమవారం హైదరాబాద్‌లో బంగారం ధరలు చూస్తే ఆభరణాల తయారీకి ఉపయోగించే బంగారం 10 గ్రాముల ధర రూ.290 పెరిగి రూ.52,160 నుంచి రూ.51,450 ధరలకు చేరుకుంది. ఇక గతవారం స్వచ్ఛమైన బంగారం ధర రూ.56వేలలోపు ఉండగా, ఇప్పుడు రూ.57 వేల మార్క్ దాటేసింది. హైదరాబాద్‌లో స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాముల ధర రూ.330 పెరిగి రూ.56,890 నుంచి రూ.57,220 ధరకు చేరుకుంది. మరోవైపు వెండి ధర కూడా రూ.800 పెరిగి రూ.69,500లుగా ఉంది. గత మూడు రోజుల్లో కిలో వెండిపై రూ.2,200 ధర పెరిగింది. మార్చి 10 నుంచి మార్చి 13 వరకు 22



క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,550 పెరగ్గా, 24 క్యారెట్ల ధర రూ.1,690 పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్చేంజ్‌లో కూడా బంగారం, వెండి ధరలు భారీగాపెరిగాయి. గోల్డ్ 2023 ఏప్రిల్‌ఫ్యూచర్స్ 0.79శాతం అంటే రూ.445 పెరిగి రూ.56,595 వద్ద ట్రేడవుతోంది. ఎంసిఎక్స్‌లో సిల్వర్ 2023మే ఫ్యూచర్స్ 1.03శాతం అంటే రూ.645 పెరిగి రూ.63,535 వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో కూడా బంగారం ధర భారీగా పెరిగింది. ప్రస్తుతం ఔన్స్ బంగారం ధర 1,880.20 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర స్వల్పంగా పెరిగింది. ఔన్స్ సిల్వర్ ధర 21.00 డాలర్ల దిగువలోనేఉంది. ప్రస్తుతం 20.82 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## యుఎస్ సిగ్నేచర్ బ్యాంకు క్లోజ్

**వాషింగ్టన్, మార్చి 13:** సిలికాన్ వ్యాలీ బ్యాంకు ఉదంతం ఇంకాప్రకంపనలు సృష్టిస్తుండగానే, అమెరికాలో మరో బ్యాంకు మూతపడింది. క్రిప్టో పరిశ్రమతో ఎక్కువగా సంబంధాలున్న సిగ్నేచర్ బ్యాంకును మూసివేస్తున్నట్లు అక్కడి నియం




త్రణ సంస్థలు ఆదివారం సాయంత్రం ప్రకటించాయి. కేవలం రెండురోజుల వ్యవధిలోనే అమెరికాలో ఇలా కీలక బ్యాంకులు మూతపడడంతో బ్యాంకింగ్ రంగంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవు తోంది. సిగ్నేచర్ బ్యాంకును 'ది ఫెడరల్ డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎఫ్‌డిఐసి)' తన నియంత్రణలోకి తీసుకుంది. సిగ్నేచర్‌కు గత యేడాది ముగిసే నాటికి 110.36 బిలియన్‌డాలర్ల ఆస్తులు, 88.59 బిలియన్ డాలర్ల డిపాజిట్లున్నాయి. అయితే ప్రస్తుతం బ్యాంకు డిపాజిటర్లు తమ నిధులను ఉపసంహరించు కునేందుకు అనుమతి ఉంటుందని ఎఫ్‌డిఐసి పేర్కొంది. అందుకోసం తాత్కాలికంగా ఓ 'బ్రిడ్జ్ బ్యాంకు'ను ఏర్పాటు చేశామని తెలిపింది. దీని ద్వారా సిగ్నేచర్ కస్టమర్లు, డిపాజిటర్లు తమ నిధులకు యాక్సెస్ పొందవచ్చని పేర్కొంది. ఈ తాత్కాలిక బ్యాంకు గ్రెగ్ కార్మికేల్ అనే బ్యాంకింగ్ నిపుణుడిని సిఇఒగా నియమించింది. సిగ్నేచర్ బ్యాంకు న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న ఓ వాణిజ్య బ్యాంకు. స్థిరాస్తి, డిజిటల్ అసెట్స్ బ్యాంకింగ్ సహా మొత్తం తొమ్మిది విభాగాల్లో ఈ బ్యాంకు సేవలందిస్తోంది. గత యేడాది సెప్టెంబరు నాటికి ఈ బ్యాంకు డిపాజిట్లలో మూడో వంతు క్రిప్టో రంగం నుంచి వచ్చినవే. అయితే తమ క్రిప్టో ఆధారిత డిపాజిట్లను త్వరలోనే 8 బిలియన్ డాలర్లకు కుదించుకుంటామని డిసెంబరులో బ్యాంకు ప్రకటించింది. మరోవైపు తమ సిఇఒ జోసెఫ్ డీపావోలో సీనియర్ సలహాదారుగా మారనున్నారని ఫిబ్రవరిలోనే తెలిపింది. ఆయన స్థానంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎరిక్ హోవెల్ బాధ్యతలు స్వీకరిస్తారని పేర్కొంది. బ్యాంకు ప్రారంభమైన 2001 నుంచి డీపావోలో సిఇఒ, అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంకు పతనానికి కారణమైన వారిపై కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. అలాగే డిపాజిట్లు సురక్షితంగా ఉంటాయని హామీ ఇచ్చారు. ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులు సహా మొత్తం ఆర్థిక వ్యవస్థను రక్షించేలా నియంత్రణ సంస్థలు ఒక పరిష్కారాన్ని కనుగొన్నాయని, అందుకు తాను హర్షిస్తున్నానని తెలిపారు.


## ఎస్ బ్యాంకు షేర్లు పతనం




**ముంబై, మార్చి 13:** ఎస్ బ్యాంకు షేర్లు సోమవారం నష్టాల్లో కొనసాగాయి. ఉదయం దాదాపు 12శాతం క్షీణించి రూ.14.40 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. కొనుగోళ్ల మద్దతుతో తర్వాత కనిష్టాల నుంచి పుంజుకుంది. ఇంట్రాడేలో 3.94శాతం క్షీణించి రూ.15.85 వద్ద ట్రేడయింది. ఆర్‌బిఐవిధించిన మూడేళ్ల లాకిన్ గడువు సోమ వారం ముగియనుంది. దీంతో వ్యక్తిగత ఇన్వెస్టర్లతో పాటు ఎక్చేంజ్ ట్రేడెడ్ ఫండ్ల నుంచి ఎస్ బ్యాంకు షేర్లకు అమ్మకాలు వెల్లువెత్తొచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నేతృత్వంలోని 9 బ్యాంకుల కన్సార్టియం 2020 మార్చిలో ఎస్ బ్యాంకులో సుమారు 49శాతం వాటాను కొనుగోలు చేసింది. రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరును రూ.8 ప్రీమియంతో కలిపి రూ.10కి కొనుగోలు చేసింది. ఆర్‌బిఐ ఉద్దీపన ప్రణాళికలో భాగంగా, ఈ వాటా కొనుగోలుకు ఎస్‌బిఐ ముందుకొచ్చిన విషయం విదితమే. ఎక్చేంజ్ ట్రేడెడ్ ఫండ్లు కూడా ఈ షేర్లను విక్రయించే అవకాశం ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద రిటైల్, హెచ్‌ఎన్‌ఐలు, ఎన్ఆర్‌ఐలు వంటి వ్యక్తిగత ఇన్వెస్టర్ల వద్ద 135 కోట్ల ఎస్ బ్యాంకు షేర్లు లాకిన్ గడువులో ఉన్నాయి. మరో 6.7 కోట్ల షేర్లు ఈటిఎఫ్‌ల వద్ద ఉన్నాయి.

## జనరల్ మోటార్స్‌తో హ్యుండాయ్ డీల్

**న్యూఢిల్లీ, మార్చి 13:** మహారాష్ట్రలో ఉన్న తలెగావ్‌లోని జనరల్ మోటార్స్ తయారీ కేంద్రాన్ని కొనుగోలు చేసేందుకు 'టర్మ్ షీట్'పై సంతకం చేసినట్లు హ్యుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సోమవారం ప్రకటించింది. భూమి, భవనాలు, యంత్రాలు, ఇతర సామగ్రి కొనుగోలు ఒప్పందంలో ఉన్నట్లు వెల్లడించింది. ఈ ఒప్పందం విలువ ఎంత అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఈ ఒప్పందం ఇంకా ప్రాథమిక దశ మాత్రమేనని పేర్కొంది. నియంత్రణా సంస్థల అనుమతికి ముందే ఇంకా కొన్ని అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని తెలిపింది. అవన్నీ ఖరారైతేనే కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసింది. హ్యుండాయ్ మోటార్ ఇండియా గత 26యేళ్లుగా చెన్నై ప్లాంట్‌లోనే



వాహనాల తయారీ చేపడుతోంది. ఆ ప్లాంట్ వార్షిక సామర్థ్యం 7.50 లక్షల యూనిట్లు. గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో తయారీ సామర్థ్యాన్ని కూడా పెంచుకోవాలని కంపెనీ భావిస్తోంది. పైగా హ్యుండాయ్ మోటార్ కార్పొరేషన్‌కు హెచ్‌ఎంఐఎల్ ప్రధాన ఎగుమతి వనరుగా ఉంది. ప్రస్తుతం ఇక్కడి నుంచే ఆఫ్రికా, పశ్చిమాసియా, లాటిన్ అమెరికా, ఆస్ట్రేలియా, ఆసియా–పసిఫిక్ ప్రాంతాలకు వాహనాలు ఎగుమతి అవుతున్నాయి.

## టాప్‌గేర్‌లో బాలెనో సేల్స్

**ముంబై, మార్చి 13:** భారతదేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ 'మారుతి సుజుకి' గత నెలలో మంచి అమ్మకాలను సాధించింది. అమ్మకాలపరంగా కంపెనీ 2022 ఫిబ్రవరి కంటే 10శాతం పెరుగుదలను నమోదు చేసింది. మారుతి సుజుకీ అమ్మకాల్లో బాలెనో 18,592 యూనిట్లను విక్రయించి క్రితం యేడాది ఇదే నెలకంటే 47.91 శాతం వృద్ధిని నమోదుచేసింది. 2022 ఫిబ్రవరిలో దీని అమ్మకాలు 12,570 యూనిట్లు. తర్వాత వరుసలో 18,114 యూనిట్ల అమ్మకాలతో స్విఫ్ట్ నిలిచింది. అయితే స్విఫ్ట్ అమ్మకాలు మునుపటి సంవత్సరం కంటే 4.11శాతం తగ్గాయి. 56.82శాతం పెరుగుదలతో మారుతి ఆల్టో మూడవ స్థానంలో నిలిచింది. ఆల్టో అమ్మకాలు గత నెలలో 18,114 యూనిట్లు. వ్యాగన్–ఆర్ అమ్మకాలు 16,889 యూనిట్లు కాగా, డిజైర్ సేల్స్ 16,798 యూనిట్లతో ఐదవ స్థానంలో నిలిచింది. డిజైర్ అమ్మకాలు 2022లో 3.67శాతం తగ్గాయి. బ్రెజ్జా, ఈకో అమ్మకాలు వరుసగా 15,787, 11,352 యూనిట్లు. ఈ యేడాది దేశీయ మార్కెట్లో విడుదలైన గ్రాండ్ విటారా ఏకంగా 9,183 యూనిట్ల అమ్మకాలతో టాప్10లో ఒకటిగా నిలిచింది. ఎర్టిగా, ఇగ్నిస్ రెండూ 6,472 యూనిట్లు, 4,749యూనిట్లను విక్రయించి తొమ్మిది, పదవ స్థానాల్లో నిలిచాయి. ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంకు పతనానికి కారణమైన వారిపై కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. అలాగే డిపాజిట్లు సురక్షితంగా ఉంటాయని హామీ ఇచ్చారు. ఉద్యోగులు, చిన్నవ్యాపారాలు, పన్నుచెల్లింపుదారులు మొత్తం ఆర్థికవ్యవస్థను రక్షించేలానియంత్రణ సంస్థలు ఒక పరిష్కారాన్ని కనుగొన్నాయని, అందుకు తాను హర్షిస్తున్నానని తెలిపారు.



# వాణిజ్యం

## స్టాక్‌సూచీలపై ఎస్వీబి ఎఫెక్ట్
### బ్యాంకు సూచీలు భారీ పతనం

**ముంబై, మార్చి 13:** దేశీయ స్టాక్ మార్కెట్లలో సూచీలు సోమవారం భారీ నష్టాలు మూటగట్టుకున్నాయి. మూడోరోజు కూడా మార్కెట్లు నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాల్లో సూచీలు లాభాలతో ట్రేడింగ్ ప్రారంభించిన కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. మార్కెట్ల సమయం గడిచేకొద్దీ దిగజారుతూనే ఉన్నాయి. ఇంట్రాడే గరిష్టాల నుంచి సెన్సెక్స్ ఏకంగా 1200 పాయింట్లకుపైగా నష్టపోయింది. నిఫ్టీ ఫిబ్రవరి నెల కనిష్టం కంటే కిందకు దిగజారింది. సిలికాన్‌వ్యాలీ బ్యాంక్ పతనం, సిగ్నేచర్ బ్యాంక్ మూసివేతతో ప్రపంచ మార్కెట్ల సెంటిమెంట్ బలహీనపడింది. ఈ సంక్షోభం తీవ్రత ఇంకా ఏస్థాయిలో ఉంటుందోనన్న ఆందోళనలున్నాయి. సెన్సెక్స్ 59.033.77వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 58,094.55 వద్ద కనిష్టాన్ని నమోదుచేసింది. చివరకు 897.28 పాయింట్ల నష్టంతో 58,237.85 వద్దస్థిరపడితే నిఫ్టీ 17,421.90 వద్దప్రారంభం అయి 17,113.45 వద్ద కనిష్టానికి చేరింది. చివరకు 258.60 పాయింట్లు నష్టపోయి 17,154.30 వద్ద ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువలు 82.11 రూపాయల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో టెక్ మహీంద్రా మినహా అన్ని షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్‌బిఐ, టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, ఇన్ఫోసిస్ అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు ఎక్కువ నష్టపోయాయి. బ్యాంకు నిఫ్టీ సుమారుగా 850 పాయింట్లు నష్టపోయింది. ఇండస్ ఇండ్ బ్యాంకు 7.33శాతం, ఎస్‌బిఐ 3.15శాతం, యాక్సిస్ బ్యాంకు 2.11 శాతం నష్టపోయాయి. సిఎస్ ఇండస్ట్రియల్ సర్వీసెస్‌లో వాటాను కొనుగోలు చేసేందుకు ఎల్గీ ఎక్విప్‌మెంట్స్ అమెరికా యూనిట్ ఒప్పందం కుదుర్చుకుంది. దీనితో ఎల్గీ షేరు 1.81శాతం లాభపడి 477.50 వద్ద ముగిసింది. అదానీగ్రూప్‌లోని పది కంపెనీల్లో ఐదు షేర్లు ఎగువకు చేరాయి. మిగిలినవన్నీ నష్టపోయాయి. బలహీన మార్కెట్‌లోనూ అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పవర్, అదానీ టోటల్‌గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్ అప్పర్ సర్క్యూట్‌ని తాకడం గమనార్హం. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.49శాతం నష్టపోయింది. రిలయన్స్ షేర్లు ఇంట్రాడేలో 1.8శాతం నష్టపోయి 2281వద్ద 52 వారాల కనిష్టానికి చేరింది. చివరకు 1.65శాతం నష్టపోయింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14